77 చెరువులకు జలకళ..
లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం
డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని 77 చెరువులకు హంద్రీనీవా నీటిని మళ్లించి కరువు సీమ దాహార్తి తీర్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద రూ. 224.31 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని రేపు ప్రారంభించి అనంతరం నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

77 చెరువులకు జలకళ..
లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం
గత ప్రభుత్వంలో ఐదేళ్లలో కేవలం జీవో ఇచ్చి, టెంకాయ కొట్టి వదిలేస్తే...
...మన ప్రభుత్వం ఏకంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలకు అంకితం చేస్తోంది..
గత ప్రభుత్వానికి, మన జగనన్న ప్రభుత్వానికి ఇదీ తేడా..!!
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230, పేజీలు : 12 వెల : 6.50


రక్షిత మంచినీరు - సాగునీటి కల నిజం చేసి, చెరువులను పునరుద్ధరించి, జలకళను తీసుకు రావాలన్న లక్ష్యంతో..
వర్షం పడితేనే పంటలు పండే నేలలో కృష్ణా జలాలు పరుగులు పెట్టేలా..
కృష్ణమ్మ జల స్పర్శతో రాయలసీమ అన్నదాతల సాగు కష్టాలకు ఉపశమనం కలిగించేలా..

10, 394 ఎకరాలకు సాగునీరు, డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజక వర్గాల్లోని ప్రజలకు త్రాగునీరు అందిస్తూ..

# 77 చెరువులకు జలకళ..

## లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం


డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని 77 చెరువులకు హంద్రీ-నీవా నీటిని మళ్లించి కరువు సీమ దాహార్తి తీర్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్క సాగరం వద్ద రూ. 224.31 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని రేపు (19 సెప్టెంబర్, 2023న) ప్రారంభించి అనంతరం నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

**గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం జీవో ఇచ్చి, టెంకాయ కొట్టి వదిలేస్తే...**

**...మన ప్రభుత్వం ఏకంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలకు అంకితం చేస్తోంది..**
**గత ప్రభుత్వానికి, మన జగనన్న ప్రభుత్వానికి ఇదీ తేడా..!!**




హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుండి మొదటి దశలో కర్నూలు జిల్లాలోని మెరక ప్రాంతాల్లో ఉన్న 77 చెరువులకు త్రాగు, సాగునీరు సరఫరా..




## లక్కసాగరం వద్ద ఎత్తిపోతల పథకంతో రైతులకు కలిగే ప్రయోజనాలు..

- **డోన్** నియోజకవర్గంలో 36 చెరువుల క్రింద 4,260 ఎకరాలు..
- **పత్తికొండ** నియోజకవర్గంలో 36 చెరువుల క్రింద 5,784 ఎకరాలు..
- **ఆలూరు** నియోజకవర్గంలో 3 చెరువుల క్రింద 197 ఎకరాలు..
- **పాణ్యం** నియోజకవర్గంలోని 2 చెరువుల క్రింద 153 ఎకరాలు.. మొత్తం 77 చెరువుల క్రింద 10,394 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- పై 4 నియోజక వర్గాలలోని ప్రజలకు త్రాగు నీరు..
- భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు పుష్కలంగా పంటలు పండే అవకాశం..
- వర్షాధారం మీద ఆధారపడిన కర్నూలు జిల్లా పశ్చిమ కరవు ప్రాంతంలోని రైతులకు చెరువులు నింపే కార్యక్రమం ఓ వరం..



## గ్రావిటీ ద్వారా నీటి సరఫరా..

- హంద్రీ-నీవా ప్రధాన కాలువపై కృష్ణగిరి మండలం, లక్కసాగరం వద్ద పంప్ హౌస్ నిర్మాణం..
- 3X3,800 HP మోటార్ల ద్వారా 1.24 టి.ఎం.సి నీటిని 90 రోజులలో పంప్ చేసి 5.6 కి. మీ. ప్రెషర్ మెయిన్ ద్వారా కటారుకొండపై ఉన్న డెలివరి ఛాంబర్ కు నీటి మళ్లింపు..
- మూడు గ్రావిటీ పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా..
- గ్రావిటీ పైప్ లైన్-1 ద్వారా 22 చెరువుల క్రింద 4,217 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- గ్రావిటీ పైప్ లైన్-2 ద్వారా16 చెరువుల క్రింద 3,018 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- గ్రావిటీ పైప్‌లైన్-3 ద్వారా ప్యాపిలీ బ్రాంచ్ ద్వారా 23 చెరువుల క్రింద 2,065 ఎకరాల ఆయకట్టుకు, జొన్నగిరి బ్రాంచ్ ద్వారా 7 చెరువుల క్రింద 830 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- మొదట నిర్దేశించిన 68 చెరువులతో పాటు డోన్ నియోజకవర్గంలో 8, పత్తికొండ నియోజకవర్గంలో ఒకటి.. మొత్తం 9 చెరువులకు పైప్ లైన్ ద్వారా అదనంగా నీరు అందించే ఏర్పాటు..

**శ్రీ. అంబటి రాంబాబు,** జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద 'పంప్ హౌస్' ను రేపు (19 సెప్టెంబర్ 2023న) ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం న్యూఢిల్లీలో మెట్రో రైలు కొత్త మార్గాన్ని ప్రారంభించిన అనంతరం కొంతసేపు రైల్లో ప్రయాణించి ప్రయాణికులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# సంఘీభావ యాత్రలు

లోని విండ్మేల్ ప్రెసిడెంట్ పార్కులో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. సుమారు 400 మంది అభిమానులు, కార్యకర్తలు కొన్ని గంటలసేపు ధర్నా చేశారు. సుమారు 400 కార్లతో టిడిపి, జనసేన జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కార్యకర్తలు బాబు అక్రమ అరెస్టుకు బాధ్యులైనవారందరినీ తీవ్రంగా హెచ్చరిస్తూ సైకోను జగ నసాహిపేదే లేదన్నారు.. ధర్నాలోటిడిపి,జనసేన కార్యకర్తలు ఏకమై నినదించారు.. రాబోయే విజయానికి నాందిగా, ఈ రెండు పార్టీల కలయిక పునాది అన్నించిందని అన్నారు. ర్యాలీ అనంతరం జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో టిడిపి నాయకులు ఆలపాటిరాజా, జివి ఆంజనేయులు, నన్నపనేని రాజకుమారి, కార్యకర్తలకు అభినందనలు తెలి పారు. ఈ అసాంఘిక పరిస్థితులను ఎదుర్కొంటూ రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించటానికి దిశానిర్దేశం చేశారు.. కార్యక్రమాన్ని తన సహచర బృందంతో ఘనంగా నిర్వహించిన లగడపాటి సుబ్బారావు కార్యకర్తలను అభినందించారు. ఆదివిధనాయుఎస్‌లోని కనెక్టికట్, ఫిలడెల్ఫియా ప్రాంతాల్లో పెద్దఎత్తున జరిగిన ప్రదర్శనల్లో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

**మలేసియాలో..**

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మలేసియాలో ప్రవాసాంధ్రులు శనివారం సాయంత్రం లేక్ గార్డెన్, కౌలాలంపూర్‌లో బాబుకు సంఘీభావం తెలిపారు.. తుంగా బాలసుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్ కనపర్తి, రావి రాందాస్, తన్నీరు శ్రీనివాసు, హరికృష్ణ నాదెండ్ల, ప్రదీప్, ఫణీంద్ర, నెమలిపురి శ్రీకాంత్, జొన్నలగడ్డ శ్రీనాథ్, పోతూరి శ్రీనివాసరావు,దుగ్గినేని రాజేష్, సుధాకర్ తేళ్ల, రావి కృష్ణ, అంబటి శ్రీనివాస్, సోమేపల్లి శ్రీనివాస్, మగయ్య,మాకినేని ఉమ, అశోక్, ఆలపాటి సాయికృష్ణ, కొసరాజు సుధీర్‌బాబు, దుద్దుకూరి రమణ, వెంకట్, పగిడి సుబ్బారావు, పరిటాల హర్ష, గడిపూడి మధు తదితరులు పాల్గొన్నారు. లండన్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో చంద్రబాబుకు మద్దతుగా 500 మంది తెలుగు ప్రజలు పాల్గొన్నారు. భారత సాంకేతిక విప్లవానికి మూలస్తంభాల్లో చంద్రబాబు ఒకరని అన్నారు..

ఈస్ట్ ఆఫ్రికాలోని టాంజానియాలో తెలుగు ప్రజలు శనివారం ప్రదర్శన చేపట్టారు. దేశ ఆర్థిక నగరంలో దారుస్సలాంలో జింఖానా గ్రౌండ్స్ నుంచి ప్రారంభించి ఘన గ్రౌండ్స్ మీదుగా ఓవన్‌రోడ్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈయాత్రలో ఎపికి చెందిన ప్రవాసాంధ్రులతో పాటు తెలంగాణ, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రవాసులు సైతం యాత్రలో పాల్గొన్నారు. అమెరికాలోని బేవరియాలో తెలుగు ప్రజలు పెద్దఎత్తున ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబును జైలు నుంచి వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. సైకో పోవాలి..సైకిల్ రావాలంటూ నినాదాలతో బే ఏరియా వీధుల్లో హోరెత్తించారు..వియ్ వాంట్ జస్టిస్, వియ్ ఆర్ విత్ సిబిఎన్ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేశారు.చంద్రబాబును విడుదల చేసేదాకా ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నారై టిడిపి, జనసేన స్థానిక నాయకులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'నవరత్నాల'తో సమన్యాయం

త్యక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.ఐదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలివరీ చేస్తున్నామన్నారు. ఈ పథకం అమలుకు తాత్కాలిక ప్రతిబంధకం వచ్చినా, ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్నిరకాల పెన్షను కానుకలు ఇంటివద్దనే అందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల, సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాసరిజ్ఞాన వృద్ధికి..పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు. ఆంగ్లమాధ్యమంతో పాటు అంతరంగిక ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు. కచ్చితంగా తెలుగు పాఠ్యాంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు. మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు. వారికి పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యాంశం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు...పాఠశాలల్లో ఉన్నపరిస్థితులను "మనబడి,నాడు,నేడు"తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు. అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేల చొప్పున జమచేసామన్నారు. విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా, పింఛనుకానుక,సున్నావడ్డీ,లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చేదోడు, వేయూత, కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల ఇళ్ల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు,నేడు" వైఎస్ఆర్ చేదోడు, జగనన్నతోడు,వైఎస్ఆర్ ఆసరా,ఆదరువు వంటి పథకాలను జగనన్న కాలనీల నిర్మాణం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికంనుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.టీటీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు.

# అభయ 'హస్తం'

ప్రకటించారు. తెలంగాణ సోదరసోదరీ మణులకు నమస్కారాలు అంటూ సోనియాగాంధీ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్‌కు అండగా తెలంగాణ ప్రజలు ఉండాలని ఆమె కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణను దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలుపుతామని ఆమె తెలిపారు. రైతుభరోసా పథకం కింద రైతులకు,కౌలు రైతుకు 15వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందిస్తామని వివరించారు. భూమిలేని నిరుపేదలైన వ్యవసాయకూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలిపారు. వరిపంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేశానికి అన్నంపెట్టే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, వారి సంక్షేమం కోసం రైతుభరోసాను ప్రకటిస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ ఓట్ల కోసం తెలంగాణ ఇవ్వలేదని తెలంగాణ ప్రజల చిరకాలపు స్వప్నం నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు చివరి రోజులు వచ్చాయని మాహలక్ష్మి పథకం ద్వారా రాగానే గృహజ్యోతి పథకం ఇందిరమ్మ ఇళ్లు యువవికాసం చేయూత పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. గృహజ్యోతి పథకం కింద గృహావసరాలకు 200 యూనిట్ల ఉచితవిద్యుత్ సరఫరా చేస్తామని తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటిస్థలం ఇస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లపథకం కింద గృహనిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు సాయం అందిస్తామని రాహుల్ తెలిపారు. యువవికాసం కింద కళాశాల విద్య పూర్తి చేసినవారికి ఐదులక్షల రూపాయలు చెల్లిస్తామని తెలిపారు. కోచింగ్‌ఫీజులు కూడా చెల్లిస్తాం అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని రాహుల్ హామి ఇచ్చారు. వితంతువులకు మహిళలకు చేనేత కార్మికులకు వికలాంగులకు వృద్ధులకు ఆసరా పథకం కింద నెలకు నాలుగువేల రూపాయల ఫించను అందజేస్తామని తెలిపారు. దళితబంధు గిరిజన బంధుకింద 12లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వనున్నామమని తెలిపారు. ఆరోగ్యభీమా కింద రూ.10లక్షలు అందజేస్తామని తెలిపారు. తెలంగాణ ఫలాలు కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తున్నదని ఆవేదన చెందారు. తెలంగాణను రైతులు, మహిళలు,విద్యార్థుల కోసం సోనియా గాంధీ ఇచ్చారని తొమ్మిదేళపాలనలో పేదలకు ఏ మేలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని రాహుల్ నిందించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆరు హామిలను ఇస్తోంది అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తాం వందరోజుల్లో బిఆర్ఎస్ సర్కార్ గద్దెదిగడం ఖాయం అని రాహుల్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ విజయభేరి సభకు ఆటంకం కల్పించేందుకు బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం ప్రయత్నించాయి.

# తిరుమలకు సిఎం జగన్

వతి అతిధి గృహం చేరుకొంటారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. పద్మావతి విశ్రాంతి భవనం నుంచి రాత్రి 7.05 గంటలకు బయలుదేరి పెద్దజీయ్యంగారు మఠంకు చేరుకుని బేడి ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి శ్రీవారి ఆలయం చేరుకుని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. రంగనాయకుల మండపంలో 2024కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్న తరువాత రాత్రి 9గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహన సేవలో పాల్గొని అతిధిగృహం చేరుకుంటారు. నేటి రాత్రికి తిరుమలలోనే బసచేస్తున్న సిఎం జగన్ మంగళవారం ఉదయం తిరుమల పద్మావతి అతిధిగృహం వద్దనుంచి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి తిరుమల,తిరుపతి రాకసందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు,చేపట్టింది. తిరుమలలో స్వయంగా రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాధరెడ్డి, పోలీసు హెడ్‌క్వార్టర్స్ డిఐజిలు ఎస్‌వి రాజశేఖరబాబు, డిఐజి రవిప్రకాష్, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. తిరుమల పద్మావతి అతిధిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

# ఏం సంబంధం?

నానికి వివరిస్తామన్నారు. జనసేన పార్టీ ఎన్డీఏ కూటమిలో కొనసాగుతుందని పవన్ తెలిపిన మాటలను పురందేశ్వరి గుర్తు చేసారు. చంద్రబాబును ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడాన్ని తమ పార్టీ స్పష్టంగా ఖండించిందన్నారు. ఆధారాలు లేకుండా నేరాభియోగాలు చేయడం సరికాదన్నారు.ఆయన రిమాండ్ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తుందన్నారు.ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వంపై పోరాడుతుందన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:17/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 235271
2nd Prize Rs.7000/- 54142
3rd Prize Rs.3500/-
01437 16941 17014 19854 36090
52664 67702 71389 73076 85324
4th Prize Rs.200/-
0468 0908 3612 4065 4718 5554 6301
7778 8225 8774
5th Prize Rs.100/-
1468 1806 2786 3918 5791 6334 8279
8566 8691 9815
6th Prize Rs.50/-
0116 0878 2088 3672 4810 6998 8686
0143 0896 2155 3695 4964 7011 8826
0220 0983 2239 3782 5013 7184 8873
0225 1097 2408 3839 5094 7286 9011
0463 1108 2456 3909 5146 7414 9293
0557 1114 2565 4044 5300 7533 9592
0602 1125 2602 4125 5418 7686 9664
0634 1280 2695 4158 5666 7864 9799
0650 1331 2700 4311 5699 7910 9841
0687 1449 2847 4364 5902 7919 9986
0739 1477 2882 4396 5939 8127
0801 1635 3012 4439 6262 8196
0820 1724 3160 4625 6302 8302
0838 1893 3196 4630 6775 8313
0841 1929 3327 4659 6821 8407

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 528438
2nd Prize Rs.7000/- 17629
3rd Prize Rs.3500/-
01386 07834 33884 34750 36038
52902 56644 88343 90336 99168
4th Prize Rs.200/-
0962 1727 1883 2649 4637 5081 5672
5694 9611 9943
5th Prize Rs.100/-
3486 4025 4383 5045 6024 8567 8702
8792 8943 9256
6th Prize Rs.50/-
0131 1116 2352 3637 4994 6505 8516
0170 1121 2378 4231 5047 6726 8538
0219 1182 2406 4330 5151 7191 9026
0239 1302 2520 4354 5423 7280 9122
0287 1340 2539 4371 5503 7436 9187
0293 1498 2563 4444 5533 7506 9486
0435 1564 2652 4465 5652 7669 9562
0509 1591 2710 4511 5809 7757 9732
0511 1814 2944 4617 6042 7797 9736
0567 1817 2994 4666 6097 7855 9941
0598 1881 3253 4705 6209 7866
0603 1917 3268 4790 6273 8177
0701 1972 3282 4885 6306 8212
0874 2250 3326 4913 6352 8441
0920 2340 3606 4955 6395 8465

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:17/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 946619
2nd Prize Rs.7000/- 69958
3rd Prize Rs.3500/-
00199 04381 06411 19001 38473
57761 63601 78054 80297 98508
4th Prize Rs.200/-
1489 2134 2502 2846 3316 4504 6721
6839 8695 8710
5th Prize Rs.100/-
0883 1405 4090 4337 5041 6279 6556
8433 8563 8829
6th Prize Rs.50/-
0121 1842 3242 4570 6434 8230 9332
0124 1920 3340 4627 6537 8292 9446
0140 1994 3377 4788 6592 8351 9475
0148 2000 3391 4818 6604 8474 9639
0259 2159 3549 4824 6614 8479 9709
0306 2166 3554 4931 6651 8619 9787
0832 2312 3607 5444 6739 8712 9861
0979 2313 3779 5469 6815 8752 9868
1132 2476 3861 5704 6908 8790 9886
1179 2504 3957 5795 7127 8869 9918
1195 2556 3999 5863 7179 8986
1288 2654 4135 6117 7437 9073
1637 2702 4292 6188 7526 9113
1663 2985 4300 6263 7764 9121
1772 3170 4518 6346 8041 9253

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 792980
2nd Prize Rs.7000/- 28396
3rd Prize Rs.3500/-
02901 17741 20277 40443 47908
48596 54392 55155 63498 69772
4th Prize Rs.200/-
2366 2938 4198 4856 4875 4993 5896
7391 7432 8349
5th Prize Rs.100/-
1306 1321 3441 3940 4642 6495 7245
7843 7917 9049
6th Prize Rs.50/-
0209 2063 3521 4731 6468 7919 9144
0650 2076 3656 4771 6527 7925 9323
0967 2217 3673 4777 6631 7973 9324
1035 2225 3679 5080 6661 8128 9347
1345 2321 3834 5083 6945 8288 9455
1355 2391 3839 5312 7052 8436 9465
1372 2462 3840 5341 7315 8447 9752
1401 2508 3879 5422 7595 8658 9796
1448 2605 4075 5520 7633 8800 9840
1603 2684 4088 5587 7686 8894 9845
1619 2750 4121 5621 7762 8915
1628 2774 4224 5739 7809 8929
1766 3120 4274 5808 7829 8957
1981 3162 4497 6024 7833 8997
2045 3395 4507 6328 7871 9140

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:17/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 461407
2nd Prize Rs.7000/- 99632
3rd Prize Rs.3500/-
09007 27217 27238 38495 43453
56736 75348 78126 85024 96686
4th Prize Rs.200/-
1700 1736 3564 3570 4860 6130 6174
7733 9046 9678
5th Prize Rs.100/-
0062 0534 1246 1890 3412 4420 6965
8035 9085 9179
6th Prize Rs.50/-
0130 1880 3367 5048 5994 7455 8923
0152 2080 3373 5088 6107 7508 8932
0181 2198 3546 5118 6123 7540 9087
0191 2289 3588 5139 6164 7768 9119
0204 2336 3680 5161 6575 7816 9207
0408 2396 3811 5246 6607 7843 9269
0546 2548 3842 5251 6619 7884 9547
0825 2635 3933 5401 6628 7973 9594
0935 2803 4241 5424 6721 8309 9597
1058 2918 4351 5492 6790 8375 9857
1191 2943 4365 5524 6831 8567
1273 2993 4377 5793 6912 8783
1430 3054 4526 5825 7046 8811
1681 3283 4693 5891 7214 8817
1830 3332 4857 5955 7314 8916

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 153314
2nd Prize Rs.7000/- 79771
3rd Prize Rs.3500/-
02233 02462 04942 09780 40108
40571 52955 59058 65668 94710
4th Prize Rs.200/-
0081 0912 0981 1759 3611 4695 5225
6023 6664 7518
5th Prize Rs.100/-
1024 1292 1321 1919 2901 4554 6343
6986 7350 8089
6th Prize Rs.50/-
0307 1362 2794 4505 6164 7429 9346
0398 1381 2837 4623 6172 7450 9484
0403 1398 2964 4716 6190 7583 9485
0415 1657 3018 4896 6256 7586 9555
0464 1711 3078 4936 6403 7664 9623
0546 1834 3129 4976 6416 7689 9636
0679 2190 3152 5012 6635 7785 9677
0683 2250 3315 5061 6684 8007 9776
0762 2407 3358 5227 6806 8115 9810
0778 2417 3447 5248 6847 8638 9976
0780 2508 3563 5295 7000 8743
0842 2541 3789 5753 7109 8764
1075 2670 3803 5931 7171 8920
1200 2745 3980 6064 7229 9082
1342 2752 4171 6163 7239 9242

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:17/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 472441
2nd Prize Rs.7000/- 53342
3rd Prize Rs.3500/-
09260 34105 51875 52165 58861
64696 67894 72224 88536 98722
4th Prize Rs.200/-
0636 0688 0858 1043 1202 3404 3790
3992 5557 6061
5th Prize Rs.100/-
0925 1078 1862 2600 2627 2822 3649
4810 7723 8807
6th Prize Rs.50/-
0072 1726 3409 4935 6555 7430 8512
0403 1819 3475 4999 6564 7446 8586
0446 1932 3529 5070 6573 7473 8673
0462 1947 3568 5150 6751 7550 8922
0575 1986 3578 5538 6771 7572 8965
0584 2329 3689 5631 6909 7640 9048
0667 2581 3702 5672 6953 7684 9300
0728 2759 3912 5931 7056 7690 9303
0867 3051 4252 5974 7112 7838 9416
0935 3088 4347 6045 7155 7922 9898
1114 3089 4416 6101 7157 7927
1239 3162 4420 6121 7225 8211
1382 3201 4485 6231 7292 8316
1437 3316 4919 6348 7368 8365
1499 3373 4921 6387 7427 8402

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 386452
2nd Prize Rs.7000/- 11514
3rd Prize Rs.3500/-
03394 19762 47624 47676 49756
65190 79831 89828 93083 97234
4th Prize Rs.200/-
1769 1789 2078 2628 3120 4475 5088
6396 8962 8990
5th Prize Rs.100/-
1368 1673 2851 3769 5702 6563 7344
9140 9150 9681
6th Prize Rs.50/-
0007 1062 2391 4672 5754 7346 9143
0048 1322 2558 4780 5773 7714 9248
0109 1445 2619 4787 5823 7835 9350
0278 1489 2818 4946 5985 7851 9356
0373 1576 2885 4992 6131 7901 9409
0406 1618 2932 5056 6152 7965 9477
0476 1649 2984 5061 6205 8005 9528
0529 1705 3284 5076 6361 8162 9557
0591 1730 3561 5142 6483 8302 9822
0630 1980 3692 5334 6554 8339 9948
0707 2012 3763 5417 6568 8414
0766 2021 3818 5470 6995 8427
0771 2110 4022 5480 7118 8640
0774 2269 4362 5577 7281 8757
0964 2322 4548 5671 7335 8873

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:17/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 227111
2nd Prize Rs.7000/- 38912
3rd Prize Rs.3500/-
07821 27674 33815 37493 43519
58099 73622 77189 80198 99785
4th Prize Rs.200/-
0536 2739 3107 3277 5661 7098 7268
7712 8527 8614
5th Prize Rs.100/-
2709 3142 5136 5858 7240 8202 8211
8218 8232 8762
6th Prize Rs.50/-
0129 1712 3385 4421 5659 6919 8822
0572 1871 3463 4587 5710 6932 8825
0844 1993 3649 4603 5811 6998 8861
0894 2005 3726 4615 5857 7109 8933
0907 2043 3735 4702 6039 7172 9181
0979 2189 3751 4713 6101 7290 9244
1106 2309 3833 4769 6133 7345 9354
1160 2565 3953 4841 6488 7377 9654
1191 2592 4053 4896 6537 7478 9868
1223 2758 4072 5189 6652 8158 9876
1288 2759 4090 5254 6687 8179
1291 2790 4125 5322 6711 8369
1507 3093 4149 5512 6775 8416
1625 3208 4326 5516 6810 8573
1705 3254 4417 5636 6893 8751

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 837703
2nd Prize Rs.7000/- 57129
3rd Prize Rs.3500/-
13237 14402 23690 69301 70389
76042 78300 79006 83579 92668
4th Prize Rs.200/-
1152 3580 3657 5656 7278 7293 7968
8469 8529 9651
5th Prize Rs.100/-
0764 0951 2339 2750 3204 5050 6496
6737 6932 7767
6th Prize Rs.50/-
0037 1437 2440 4784 6185 7212 8874
0169 1444 2454 4937 6188 7440 8882
0193 1474 3262 4994 6377 7522 9197
0194 1501 3341 5028 6402 7610 9547
0470 1505 3432 5092 6468 7802 9720
0550 1616 3462 5393 6603 7836 9741
0555 1636 3532 5416 6656 7962 9749
0573 1873 3802 5733 6697 8003 9788
0649 1898 3846 5769 6821 8093 9811
0860 1913 4002 5780 6868 8124 9855
0997 1971 4120 5856 6884 8293
1074 1972 4240 5914 6896 8388
1187 2190 4542 5935 7056 8659
1277 2394 4608 5997 7079 8810
1380 2397 4610 6096 7193 8867

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:17/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 965925
2nd Prize Rs.7000/- 98481
3rd Prize Rs.3500/-
19535 21312 32280 32617 43227
54749 54997 65609 76431 87420
4th Prize Rs.200/-
4003 4952 6447 6618 7519 7710 8865
9037 9099 9465
5th Prize Rs.100/-
0674 2400 5202 5447 5662 5778 5983
7687 7734 7804
6th Prize Rs.50/-
0040 1270 2512 4055 5980 7212 8638
0069 1280 2569 4113 6035 7230 8640
0095 1297 2574 4174 6084 7345 8851
0134 1408 2675 4293 6144 7348 8892
0359 1541 2713 4407 6161 7450 8902
0414 1723 2729 4504 6243 7463 9125
0459 1755 3094 4969 6278 7498 9409
0564 1811 3387 5033 6328 7543 9429
0660 2037 3476 5420 6771 7575 9741
0759 2041 3540 5433 6827 7898 9974
0792 2089 3607 5505 6844 8105
0899 2099 3694 5536 6944 8253
1073 2296 3711 5865 6946 8279
1087 2334 3788 5939 6960 8585
1187 2339 4024 5947 6965 8618

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 564326
2nd Prize Rs.7000/- 64566
3rd Prize Rs.3500/-
18703 29633 31642 42312 42826
53472 75370 75670 86170 97228
4th Prize Rs.200/-
0840 1788 1989 2465 6635 7877 8734
8985 9193 9877
5th Prize Rs.100/-
1061 2008 2161 3675 5958 6016 6328
7551 7876 8684
6th Prize Rs.50/-
0040 1372 2747 4204 5832 7520 9156
0078 1376 2865 4227 5845 7544 9198
0092 1472 3095 4278 5917 7728 9285
0228 1543 3281 4348 6003 7758 9351
0359 1701 3284 4691 6399 7784 9446
0400 1758 3380 4775 6417 7821 9472
0487 1791 3445 4789 6700 7851 9615
0744 1947 3473 4839 6968 7863 9832
0771 1982 3492 5109 7018 8519 9883
0785 2006 3867 5201 7090 8595 9964
0800 2097 3883 5281 7098 8653
1123 2158 3935 5384 7244 8705
1126 2463 4010 5424 7247 8996
1266 2509 4075 5628 7319 9047
1277 2559 4090 5637 7360 9106



బ్రహ్మోత్సవాల సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శంఖచక్రనామాలతో కాంతులీనుతున్న విద్యుద్దీపాలంకరణలు

# 'ప్రత్యేక పార్లమెంటు'

కావడంతో ఆరోజునుంచే కొత్తపార్లమెంటు భవనంలోకి మారేందుకు ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది అందువల్లనే ఈ ఐదురోజుల సమావేశాలను కొత్తపార్లమెంటుభవనంలో నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బంది, అధికారులు వివిధ వివిధ కేడర్‌లలో ఉన్నవారికి డ్రెస్‌కోడ్‌ను కూడా తీసుకువచ్చారు. కేడర్ల వారీగా ఉన్న యూనిఫామ్‌ను ఇప్పటికే అందచేసారు. గడచిన 75 ఏళ్లలో ఎన్నో చట్టాలు, చర్చలు, కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచిన పార్లమెంటరీ చరిత్రను నెమరువేసుకునేందుకు ఈ అమృత్‌కాల్ సమావేశాలు వేదిక అవుతున్నాయి. లోక్‌సభ సభాపతితోపాటు ఉప బాపతి ఉండటం సాంప్రదాయం. కానీ చరిత్రలో తొలిసారి ఈసభలో ఆపదవి ఇప్పటివరకూ ఖాళీగానే ఉంది. డిప్యూటి స్పీకర్‌గా ఎవ్వరిని ఎన్నుకోలేదు. ఏటా వందరోజులకు తక్కువ కాకుండా సమావేశం అయ్యే పార్లమెంటు 1956లో అత్యధికంగా 151 రోజులునడిచేసింది. అదే ఇప్పటికీ రికార్డు. 2020లో అత్యల్పంగా 33 రోజులనడిచేసాయి. ప్రస్తుతం ఏటా సగటున 58 రోజులే సమావేశం అవుతోంది. తొలిలోక్‌సభ గడువు పూర్తయ్యేలోపు 677 సార్లుభేటీకాగా 16వ లోక్‌సభ అత్యల్పంగా 331సార్లే భేటీ అయింది.వచ్చే మేతో పూర్తవుతున్న 17వ లోక్‌సభ 331 మార్లును కూడా దాటలేదు. ప్రస్తుతం కొనసాగే అమృత్‌కాల్ సమావేశాల్లో ముఖ్యంగా పార్లమెంటరీప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టిపైనే చర్చిస్తారని తెలుస్తోంది.

# ప్రధాని మోడీ లక్ష్యం

కంగా ఎదుగుతుందన్నారు. భారతదేశాన్ని విశ్వగురు అవ్వకుండా ఎవరు ఆపలేరన్నారు. విశ్వకర్మ సమాజం చేసే వస్తువుల డిమాండ్ తగ్గిపోయి బలహీనం కావడంతో వారికి చేయూత నివ్వాలని మోడీ ఆలోచించారన్నారు. ఈ కార్యక్రమ ద్వారా వృత్తినిపుణులందరికలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ప్రజలకు మంచి చేయాలన్నదే ప్రధాని ఆలోచన అన్నారు.ఆ క్రమంలోనే ప్రతి అడుగు వేస్తున్నారన్నారు.వృత్తి నైపుణ్యాన్ని పెంచడం ద్వారా దేశీయ పారిశ్రామిక వృద్ధి చేయాలన్నది ఆలోచన విధానం అన్నారు.2047 విజన్ లక్ష్యం కూడా జాతీయ జనతా ప్రపంచం ఆర్థిక వ్యవస్థగాలో రీతిలో ఆర్థిక,సామాజిక,వృత్తి నిపుణతరంగంలో అభ్యున్నతిని సాధించేందుకు ప్రధాని ఒక స్థిరచిత్తంతో ముందడుగులు వేస్తున్నారన్నారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. తాను ముందే చెప్పినట్లు భారతదేశం ప్రపంచానికే తలమానికంగా కానన్నదన్నారు.అన్ని దిశలో దేశం సమాభివృద్ధిని సాధించి,శక్తివంతంగా ఎదుగుతుందన్నారు.దేశంలోని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ మల్లాది విష్ణు,విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర నరేంద్ర పాటిల్, ఎపి ప్రభుత్వకార్యదర్శి ఎన్,యువరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**19-9-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
చవితి మ.1.14; స్వాతి మ.1.48
వర్జ్యం: రా.7.40-9.21
దుర్ముహూర్తం: ఉ.8.22-9.11
మరల రా.10.50-11.37
శుభ సమయం: ఉ.7.30-8.15
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

## వారం - వర్జ్యం

**18-9-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
తదియ మ.12.39; చిత్త మ.12.07
వర్జ్యం: సా.6.07-7.49
దుర్ముహూర్తం: మ.12.26-1.14
మరల మ.2.51-3.40
శుభ సమయం: ఉ.6.30-7.10
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** మాటల నైపుణ్యంతో పలువురి ప్రశంసలు అందుకుంటారు. చెల్లింపులకు వత్తిడి అధికమవుతుంది.

**వృషభం:** చిన్నపాటి అవరోధాలను అవలీలగా అధిరోహిస్తారు. తనఖాలో వున్న వస్తువులను విడిపిస్తారు.

**మిథునం:** ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కష్టసాధ్యమవుతుంది. కొనుగోలు, అమ్మకాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** సహోద్యోగులతో సఖ్యత పెంచుకుంటారు. విహార యాత్రలు చేయాలని భావిస్తారు.

**సింహం:** సాధారణమైన విషయాల గురించి కూడా దీర్ఘంగా ఆలోచిస్తారు. రహస్య రుణాలు చేస్తారు.

**కన్య:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. నిష్ణాతుల సలహాలు తీసుకోండి. బంధువులకు సహాయం చేస్తారు.

**తుల:** డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పులు చేస్తారు. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం:** ఆంతరంగిక చర్చలు జరిగే చోట కొత్తవారికి ప్రవేశం కల్పించకండి. పార్ట్ టైం జాబ్ వర్కులు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇతరుల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటారు. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు.

**మకరం:** ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కుటుంబ అవసరాల పైన ఎక్కువగా దృష్టి సారిస్తారు.

**కుంభం:** వ్యక్తిగత సమస్యల గురించి శ్రేయోభిలాషులతో చర్చలు సాగిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం:** స్థిరాస్తులను పెంపొందించుకుంటారు. ప్రతి విషయాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. సంతానానికి సంగీత, సాహిత్యాలలో ప్రవేశం కల్పించాలని నిశ్చయం.

**వృషభం:** భవిష్యత్తు గురించి ఆలోచనలు చేస్తారు. సమిష్టి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. పాత రుణాలు వసూలవుతాయి.

**కర్కాటకం:** ధన వ్యయం అధికం. వ్యాపారులకు అనుకూలం. జీవితాన్ని కొత్త కోణంలో చూస్తారు.

**సింహం:** స్థిరాస్తులకు సంబంధించిన అంశాలు సానుకూలం. రాజకీయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు.కార్యక్రమాలు పూర్తి.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సాంకేతిక కారణాల వల్ల అపార్థాలు చోటు చేసుకుంటాయి.

**తుల:** సమాజంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కొనుగోలు-అమ్మకాల వల్ల లాభపడతారు.

**వృశ్చికం:** ఆర్థికంగా ఇబ్బందులేమీ ఉండవు. ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** పెరుగుతున్న నిత్యావసర ధరలు ఆలోచింపచేస్తాయి. సుదీర్ఘమైన ఫోన్ సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** గతంలో దూరమైన ఒక వర్గంతో తిరిగి సఖ్యత ఏర్పడుతుంది. ఆర్థిక క్రమశిక్షణ ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** దురభ్యాసాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి.

**మీనం:** మానసిక వత్తిడి నుండి బయటపడతారు. క్రీడా రంగంలోని వారికి అనుకూలం. ప్రణాళికలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230, పేజీలు : 12 వెల : 6.50




ఆటలో

శ్రీలంకపై భారత్ ఘన విజయం

## శుభాకాంక్షలు



వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

**- డా. గిరీష్ కుమార్ సంఘి**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 20వ తేదీ బుధవారం.

# 'నవరత్నాల'తో సమన్యాయం

### ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి వ్యవస్థలు నడవాలి

### ప్రభుత్వానికి ఆదాయం తేవడంలో జిల్లా కలెక్టర్లు కీలకం: సిఎం జగన్



**విజయవాడ.సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవరత్నాల కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో అందరికి న్యాయం జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.జగన్నకు చెబుదాం,గడప గడపకు, జగనన్న సురక్ష కార్యక్రమాలతో అర్హత ఉండి పథకాలను అందని వారిని గుర్తించి, లబ్దిచేకూర్చామన్నారు.ప్రత్యేక క్యాంపులద్వారా పలు ధృవీకరణ పథకాలను జగనన్న సురక్షలో ఒక ప్రణాళిక ప్రకారం అందజేసామన్నారు. ఇంకా లబ్ది లబించని వారుంటే వారు నిరంతర ప్రక్రియ ద్వారా పథకాలకు అర్జీపెట్టుకోవచ్చునన్నారు.నిర్దిష్ట వ్యవధిలో అవి పరిష్కారమవుతాయన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతంగా అమలు చేయాలన్నారు.సంక్షేమ పథకాలన్ని విజయవంతంగా లబ్దిదారులకు అందాలన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి నవరత్నాలు,సంక్షేమ పథకాలు అమలుపై సీఎం జగన్ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులకు పలు కీలకాదేశాలును జారీ చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులందరికి అందించాలన్నారు.

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్ట ప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది.ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్నలక్ష్యంతో తమపార్టీ అధికారంలోకి వచ్చిందన్న విషయం గుర్తుంచుకోవాలి.ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మనం అంకిత భావంతో నిర్వహిస్తున్నాం,అవినీతిలేని పారదర్శక విధానాలు అవలంభిస్తున్నామన్నారు.పేదరికంలేని వ్యవస్థ రావాలన్నారు.రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు.ఇందులో చైర్మన్లు.డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు.

మ్యానిపెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం, నవరత్నాలు,సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి ప్రతి హామీని నేరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆ దిశలో స్పందించి ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు,అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి. బాధితులు నేరుగా ఫిర్యాదు చేసేఅవకాశం కల్పించామన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్య రంగం లోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్య రంగంలో విప్లవా ≫2



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరీలో సోనియాగాంధీ, రాహుల్, ఠాక్రే తదితరులు

## ఆరు గ్యారెంటీల అభయ 'హస్తం'

- మహిళలకు మహాలక్ష్మీపథకం కింద రూ.2500లబ్ధి
- రూ. 500కే గ్యాస్ సిలిండర్
- విజయభేరి బహిరంగసభలో 6 గ్యారెంటీలు ప్రకటించిన సోనియాగాంధీ
- దేశంలో మోడీని ప్రశ్నించేవారిపై కేసులు, కెసిఆర్ ఒవైసిపై ఎలాంటి కేసులు లేవు : రాహుల్

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమంటూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను 'అభయహస్తం' పేరుతో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించారు. ఆదివారం తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి బహిరంగసభలో సోనియాగాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితేనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేశామని అభివృద్ధి పరచడం మా భాధ్యత అని సోనియా గాంధీ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు 'మహాలక్ష్మిపథకం'తో ప్రతినెల 2500 రూపాయలు ఆర్థిక సహాయం అదిస్తామని ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలు కలిపిస్తామని తెలిపారు. రూ.500కు గ్యాస్ సిలెండర్ ఇస్తామని ≫2



కొత్త పార్లమెంటువద్ద పతాకావిష్కరణ చేస్తున్న సిఆర్‌పిఎఫ్ సిబ్బంది

## నేటి నుంచి 'ప్రత్యేక పార్లమెంటు'

### ఐదు రోజులు జరుగనున్న సమావేశాలు

### మహిళాబిల్లు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంట్ అమృత్‌కాల్ సమావేశాలుగా చెపుతున్న ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు సోమవారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే ఉభయసభల అధినేతలు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్నిపార్టీల నేతలను ఈ సమావేశాలను విజయవంతంచేయాలనికోరారు. ఇదిలా ఉంటే ఈ సమావేశాలు కేవలం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకోసమేనని కొంత, మహిళా బిల్లు రిజర్వేషన్, ఉమ్మడిపౌరస్మృతి బిల్లుకు ఆమోదింపచేసుకునేందుకేనని మరికొంత ప్రచారం జరిగింది.అయితే వన్‌ఎలక్షన్‌కోసం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం ఈనెల 23న జరుగుతుండటంతో వన్‌ఎలక్షన్ బిల్లు రాకపోవచ్చన్న భావన నెలకొంది. వీటితోపాటు ఇపుడు మణిపూర్ హింసతోపాటు రిజర్వేషన్ బిల్లులు, గతసమావేశాల్లో ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదింపచేసుకునేందుకే ఈ ప్రత్యేక సమావేశాలని తెలుస్తోంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రయాణానికి గుర్తుగానే ఈసమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే ఉభయసభల సెక్రటరీజనరల్స్ ఆధ్వర్యంలో బుక్‌లెట్లు అందరికీ పంపిణీచేసారు. పార్లమెంటు కొత్తభవనంలో జరిగే ఈ సమావేశాలకు ముందుగా ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ జాతీయ పతాకావిష్కరణచేస్తారు. అనంతరం సభలు ప్రారంభం అవుతాయి అంతకుముందే పార్లమెంటు ఉభయసభల సభ్యులందరూ రావాలని గ్రూప్‌ఫోటో సెషన్‌కు హాజరుకావాలని కూడా ఎంపిలకు ఆహ్వానాలు వెళ్లాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం ఈలోపే రిఫరెండమ్‌గా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నందున ప్రత్యేకసమావేశాల అజెండాపై ఇపుడు అన్ని పార్టీల్లోను ఉత్కంఠ నెలకొంది.

ముందు మొత్తం గోప్యంగా ఉంచినా విపక్షాలు ధనుమాడటంతో పార్లమెంటరీ అమృత్‌కాల్ ప్రజాస్వామ్య వ్యవస్థను పునఃస్మరించుకోడానికే ఈ సమావేశం అన్నట్లు ఎన్డీయే ప్రకటించింది. బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలన్నీకూడా తమతమ ఎంపిలకు విప్ జారీచేసి ఐదురోజులపాటు క్రమం తప్పకుండా హాజరుకావాలని ఆదేశాలిచ్చాయి. వినాయక చతుర్థిరోజు అత్యంత పవిత్ర దినం ≫2

పట్టువస్త్రాల సమర్పణకోసం

## నేడు తిరుమలకు సిఎం జగన్

### శ్రీనివాససేతు వారధి ప్రారంభం

**తిరుమల, సెప్టెంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రారంభమయ్యే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు మలయప్పకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం (నేటి) సాయంత్రం తిరుమలకు చేరుకొంటున్నారు. ముఖ్యమంత్రి హోదాలో దేవదేవునికి ఐదవసారి జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని సందర్శించుకుని అమ్మవారిని దర్శించుకోనున్నారు. అలాగే నిర్మాణం పూర్తయిన శ్రీనివాససేతు వారధిని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి తిరుమల,తిరుపతి పర్యటనలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంది.

2019వ సంవత్సరంనుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తిపూర్వకంగా వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. తిరుపతి జిల్లాపర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్న సిఎం జగన్ రోడ్డుమార్గంలో తిరుపతి నగరంలో పూర్తయిన ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అక్కడ నుండి తాతయ్యగుంట గంగమ్మదర్శనానికి విచ్చేస్తారు. అనంతరం రోడ్డుమార్గంలో సాయంత్రం 5.30గంటలకు తిరుమల ఘాట్‌లో అత్యంత భద్రత నడుమ తిరుమల పద్మా ≫2



## చంద్రబాబు అరెస్టుతో బిజెపికి ఏం సంబంధం?

### పొత్తులపై నిర్ణయం అధిష్ఠానానిదే

### పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్ వెనుక భారతీయ జనతా పార్టీ అధిష్టానం,కేంద్రం ఉన్నాయనడం నిజం కాదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇవన్ని ఊహాజనిత ప్రచారాలన్నారు. టిడిపితో పొత్తు పెట్టుకుంటానని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకోమన్నారు.ఆయన ఈ విషయంలో తన వైఖరిని తెలిపారన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో టిడిపి,జనసేన పొత్తుపై తీర్మానం చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందన్నారు.రాష్ట్రంలో పార్టీల పొత్తుల అంశం అనేది తమ అధిష్టానం తీసుకుంటుందన్నారు. తమ పార్టీకి కొన్ని విధాన నిర్ణయాలున్నాయన్నారు. వాటిని అనుసరించి సార్వత్రిక ఎన్నికల్లో ఎవ్వరితో పొత్తులుపెట్టుకోవాలి,ఎన్నికలను ఎదుర్కొవాలనే విషయంలో అదిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. టిడిపితో పొత్తుఅంశంపై పవన్ కల్యాణ్ ప్రతిపాదనను తాము అధిష్టా ≫2

## పేదరికం లేని భారత్ ప్రధాని మోడీ లక్ష్యం

### - కేంద్ర మంత్రి భగవంత్ కుబా

### పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి భగవంత్ కుబా




ఆదివారం విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి భగవంత్‌కుబా

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని భారతదేశం ఏర్పాడాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యమని కేంద్రమంత్రి భగవంత్ కుబా అన్నారు.అన్ని వర్గాలు సమాంతరంగా అభివృద్ధి చేందేందుకు ఆయన నిరంతరం తపిస్తున్నారన్నారు. దారిద్ర్యరేఖకు ఎగువకు దేశంలోని పేద ప్రజలను తీసుకుని వచ్చిన ఘనత ప్రధానిదేనన్నారు. విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో కేంద్రమంత్రి భగవంత్ కుబా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రధాని మోడీ తీసుకుని వచ్చినపథకాలతోనే భారత ప్రజలందరు లబ్దిపొందుతున్నారన్నారు.గతంలో దేశంలో ప్రజల తలసరి ఆదాయం 1,5లక్షలకు పెంచేదిశలో ప్రధాని మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 10వ స్థానంలో ఉందన్నారు.గత తొమ్మిది సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను గమనిస్తే 5వ స్థానానికి వచ్చిందన్నారు. ప్రపంచంలో మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్టాత్మ ≫2



చంద్రబాబుకు న్యాయం జరగాలని కోరుతూ వాషింగ్టన్ డిసిలో ప్రదర్శన నిర్వహించిన ఎన్నారైలు

## చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావ యాత్రలు

### వెంటనే విడుదల చేయాలని నినదించిన ఎన్నారై టిడిపి, జనసేన శ్రేణులు

**అమరావతి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ఎన్నారై తెలుగుదేశం ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో నిరసన ప్రదర్శనలను శనివారంనిర్వహించారు.. సౌత్ ఆఫ్రికా మిడ్రాండ్‌ని హాఫ్‌వే హౌస్78 లారెన్స్ స్ట్రీట్‌లో జరిగిన కార్యక్రమలో ఎన్నారై తెలుగుదేశం సౌత్‌ఆఫ్రికా సభ్యులతోపాటు పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు. సైకో ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వం వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆకాంక్ష వ్యక్తంచేశారు. అదేవిధంగా దుబాయ్‌లోని జెబెల్ ఆలీ హిందూ టెంపుల్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఎన్నారై తెలుగుదేశం దుబాయ్ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు. అంతేకాకుండా మెల్‌బోర్న్‌లో కూడ చంద్రబాబుకు మద్దతుగా కార్ల ర్యాలీ జరిపారు. మలేసియాలో తెదేపా అభిమానులు పెద్దఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఎన్నారై టిడిపి బెల్గామ్ ఆధ్వర్యంలో 'మేము సైతం బాబుగారికి తోడుగా' కార్యక్రమం నిర్వహించారు.. శనివారం సాయంత్రం అక్కడ జరిగిన కార్యరకమంలో జనసేన నాయకులు కూడ పాల్గొని సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు కలిసి చేద్దామని అన్నారు. టాంజానియాలో శనివారం తెలుగు ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి చంద్రబాబు అరెస్టును ఖండించారు. అమెరికాలోని ఫిలడల్ఫియాలో తెలుగు అసోసియేషన్ సభ్యులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ ధ్వజమెత్తారు.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రపంచ దిగ్గజ ఐటికంపెనీలను ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చి హైదరాబాద్‌ను సాఫ్ట్‌వేర్ హబ్‌గా మార్చిన విజనరీ లీడర్ చంద్రబాబు అని అన్నారు.

**చంద్రబాబు అరెస్టును ఖండించిన ఎన్నారై బ్రిస్బేన్ టిడిపి**

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయటాన్ని తాము ఖండిస్తున్నామంటూ ఎన్నారై బ్రిస్బేన్ టిడిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.. ప్రజా సమస్యలన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజల్లోకి వెళ్తున్న చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయించి సిఎం జగన్ ప్రజాస్వామ్యాన్నిఖూనీ చేశారన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబును అరెస్టు చేస్తారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమంలో రవిచలసాని, రాజీవ్ పుచ్చకాయల, విశ్వ దాసరి, మాధవ్, నాగార్జున, యడ్ల హారిక కోనేరు, కార్తీక జనగామ, మణికంఠ, రామకృష్ణ గూడూరు, హరి వైట్ల, మురళి చావా, నరేష్, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. మెల్బోర్న్ ≫2

## బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

10లో

వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# వాణిజ్యబంధానికి 'వేర్పాటు' నిరసనలే అడ్డంకి!

ఉత్తర అమెరికా కూటమిలో ప్రధాన దేశంగా భాసిల్లుతున్న కెనడాకు భారత్ తో సంబంధాలు సన్నగిల్లుతున్నాయి. ప్రత్యేకించి సిక్కుజనాభా పరంగా భారత్ తర్వాతఅత్యంత ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ జనాభాలో ఖలిస్తానీవాదం బలపడుతుండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. పశ్చిమ, దక్షిణ దిక్కుల్లో అమెరికాకు చేరువగా ఉన్న ఈ దేశం ఉత్తరఅమెరికా కూటమిలో భాగంగానే ఉంటున్నది. అభివృద్ధిచెందిన దేశంగా కొనసాగుతున్న కెనడా ఎన్నికల వ్యవస్థలో కూడా బలంగా కొనసాగుతోంది. ఆదేశంలో పెరుగుతున్న వేర్పాటువాద కార్యకలాపాలకు తోడు నిషేధిత ఖలిస్తానీవాదులు అక్కడ బలమైన ప్రచారానికి పునాదులు వేయడం, ఇటీవలికాలంలో నిర్వహిస్తున్న దాడులు భారత్‌కు సుతరాము నచ్చడంలేదు. అంతేకాకుండా వాణిజ్య, దౌత్యబంధాలకు సైతం బ్రేకులు వేసేదిశగా ఈ సంబంధాలు సడలిపోతున్నాయి. జి20 కూటమి సమావేశాలకు వచ్చిన జస్టిన్‌ట్రుడావుకు అందిన సాంప్రదాయబద్ధ ఆతిథ్యంకూడా చెప్పుకోదగిన స్థాయిలో లేదన్నది కెనడా వాసుల వాదనగా తెరపైకి వచ్చింది. దీనికితోడు ట్రుడావు ప్రయాణించనున్న విమానం మరమ్మతుల పాలవడంతో రెండురోజులపాటు భారత్‌లోనే నిలిచిపోయారు. ఇక ఆ సంగతి పక్కనపెడితే ఈ ఏడాదిలోనే జరగాల్సిన ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంసైతం వాయిదాపడింది. కెనడా వాణిజ్యమిషన్ అనేది కెనడా వ్యవస్థీకృత విధానాల్లో ఇండోపసిఫిక్ వ్యూహంతో ముడిపడి ఉంది. టీమ్ కెనడా ట్రేడ్‌మిషన్‌కుభారత్ గమ్యస్థానం అని కూడా నిర్ణయించుకుంది. అందువల్లనే జి20 కూటమి సమావేశాల సందర్భంగానే ఈ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందానికి దారులు వేసారు. అగ్రరాజ్యాల కూటమి సమావేశాల రోజుల్లోనే కెనడాలో ఖలిస్తానీవాదుల నినాదలు నిరసనలు, కెనడా రాయబార కార్యాలయంపై దాడులువంటివి ఎంతమాత్రం భారత్ సహించలేనిపరిస్థితిని తెచ్చిపెట్టాయి. జి20లో కెనడా ప్రధానితో భేటీ తర్వాత కెనడాలో ఉధృతం అవుతున్న ఖలిస్తానీ ఆందోళనలు ఇపుడు భారత్‌కు మింగుడుపడటంలేదు. ఈ ఖలిస్తానీవాదంపట్ల మెతక వైఖరివల్లనే భారత దౌత్యవేత్తలపై తీవ్రవాద ఒత్తిళ్ల, దౌర్జన్యాలుపెరుగుతున్నాయని, ఈ వ్యవస్థలు దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు భారత్ వాదిస్తోంది. ఇక వ్యవస్థీకృత నేరాలు, మాదకద్రవ్యాల సిండికేట్ల నిర్మూలన, మానవ అక్రమరవాణా వంటి వాటితో ఈ సమాజవ్యతిరేక శక్తులు అనుబంధం కెనడాకు సైతం సుతరాము నచ్చడంలేదు. ఇలాంటి బెదిరింపులు ఎదుర్కొనడంలో కెనడా కొన్ని సమస్యలనే ఎదుర్కొంటున్నదని నిస్సందేహంగా చెప్పాలి. కెనడా చట్టసభల్లో కూడా సిక్కులప్రాతినిధ్యం ఎక్కువగా ఉంది. అయితేకెనడా ప్రధాని జస్టిన్‌ట్రుడావు ఇదే అంశంపై స్పందిస్తూ భావ వ్యక్తీకరణస్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే స్వేచ్ఛను కెనడా ఎప్పుడూ గౌరవిస్తుందని బదులిచ్చారు. అదేసమయంలో హింసను నిరోధించడానికి మతవిద్వేషానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కెనడా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని సమర్థించుకున్నారు. ఈ ఖలిస్తానీ నినాదాలకారణంగానే రెండుదేశాలమధ్య జరగాల్సిన వ్యూహాత్మక స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వాయిదాపడుతూ వస్తోంది. ఇప్పటివరకూ అరడజను సార్లకుపైగా చర్చలు జరిగినా ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు. వాణిజ్యంలో సత్వర ప్రగతిఒప్పందం 2022మార్చిలో జరగాల్సి ఉంది. రెండు దేశాలు తిరిగిచర్చలనుకూడా ప్రారంభించాయి. ఈ ఒప్పందం అంటూ జరిగితే రెండుదేశాలమధ్య వాణిజ్యరంగంలో అత్యంత ఎక్కువసంఖ్యలో ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి లేదా మినహాయింపులు లభిస్తాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు సేవల్లో వాణిజ్యం ప్రోత్సహించడానికి కూడా ఈ వాణిజ్య ఒప్పందం నిబంధనలు సడలింపులు దోహదంచేస్తాయి. రెండుదేశాలమధ్య ఇపుడు వాణిజ్య దౌత్యబంధం బలపడేందుకు ఈ ఖలిస్తానీ సానుకూల వైఖరే అడ్డంకిగా మారుతున్నదన్న భావనఉంది. ఖలిస్తానీ నినాదాలపై భారత్ ఇప్పటికే తన ఆందోళనను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కెనడాలోని భారత రాయబార కార్యాలయంపైనా దౌర్జన్యాలకు దిగినసంఘటనను భారత్ తీవ్రంగాపరిగణించింది. ఈపరిస్థితులు పునరావృతం కాకుండా చూడనిపక్షంలో రెండుదేశాలమధ్య వాణిజ్య,దౌత్య బంధాలకు సైతం విఘాతం కలిగిస్తుందని విదేశాంగశాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. ఈ ఏడాదిప్రారం భంనుంచికూడా కెనడాలో సిక్కుజనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఖలిస్తానీ వేర్పాటువాదుల ప్రాబల్యం పెరుగుతూ వస్తున్న దనడానికి ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి. ఖలిస్తాన్ జెండాలు ఎగరవేయడంతో పాటు, నినాదాలుచేయడం, ప్రత్యేకఖలిస్తాన్ ఆవిర్భావం వైపు కదిలిరండి అంటూ ఆసంస్థ చేస్తున్న కార్యకలాపాలు భారత్ ఓ కంటకనిపెడుతూనే ఉంది. గతంలో కూడా ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రుడావు భారత పర్యటనకువచ్చారు. ప్రత్యేకించి పంజాబ్‌లో పర్యటించారు. ఆసందర్భంగానే ఖలిస్తాన్ సిక్కునేతకు కెనడా రాయబారకార్యాలయంలో విందుకు ఆహ్వానించడంపై అప్పట్లో భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా వేర్పాటువాదానికి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తులు కూడాచేసింది. గడచిన రెండేళ్లుగా కెనడాలో ఈవాదం ప్రబలుతుండటంతోభారత్ తనదైన శైలిలో స్పందిస్తూనేఉంది. రెండుదేశాల మధ్యవ్యవస్థీకృత వాణిజ్య,దౌత్యబంధం మరింత బలపడాలంటే ఇపుడు ఖలిస్తానీ సానుకూల వాదానికి జస్టిన్‌ట్రుడావు ప్రభుత్వం స్వస్తిచెప్పాల్సిందే. అయితే భావప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు లను గౌరవిస్తుందనిచేసిన ట్రుడావు వ్యాఖ్యలను పరిశీలిస్తే చట్టవ్యతిరేకశక్తులను అణిచివేస్తామని, 'స్వేచ్ఛ'ను మాత్రం గౌరవిస్తామనిచెప్పడం సందిగ్ధధోరణలను స్పష్టంచేస్తున్నదని నిస్సందేహంగా చెప్పగలం.

"రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.



శామ్యూల్ జాన్సన్

"అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### వైద్య విద్యలో కొత్త చరిత్ర

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యవిద్యకు పెద్దపీట వేస్తున్నాయి. ఒకే రోజున తెలంగాణలో తొమ్మిది, ఏపిలో ఐదు ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రారంభమయ్యాయి. కొత్త కాలేజీలు అందుబాటులోకి రావడంతో తెలంగాణలో మెడికల్ సీట్లు 8,515కు చేరుకున్నాయి. ఏపిలో మెడికల్ సీట్లు 4,735 పెరుగుతాయి. నేటి యువతలో డాక్టర్ చదవాలని కోరిక ఎక్కువగా కనిపిస్తుంది. తగినన్ని కళాశాలలు లేకపోవడంతో తెలుగు విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించడానికి బెంగళూరు, చెన్నై, కోల్‌కోతా వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఖరీదైన వైద్యవిద్యను చదవాలనే కోరిక కలిగిన పిల్లల ఆకాంక్షను చేర్చడానికి తల్లిదండ్రులు తమ ఆస్తులను అమ్ముకొని కూడా విదేశాలకు పంపేవారు. ప్రభుత్వాలు వైద్యవిద్యకు ప్రాధాన్యత కల్పించడంతో నేడు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు కూడా వైద్యవిద్యను చదివేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సహ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

సమాచర హక్కుచట్టాన్ని రాష్ట్రంలోపక్కాగా అమలు చేయాలి. అందుకు అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర కార్యాలయాల్లో పిఐఒలు దరఖాస్తుదారునకు సకాలంలో సమాచారం ఇవ్వనందున సెక్షన్ 19(1) సెక్షన్ 19(') ప్రకారం ప్రథమ, ద్వితీయ అప్పీలు చేసుకోవలసి వస్తోంది. ఫలితంగా దరఖాస్తుదారునకు అవస్థలు తప్పడంలేదు. సమాచార హక్కు చట్టం 2005, అమలు తీరు తెన్నులపై ప్రతినెలలో ఒక రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష, సమావేశాలు నిర్వహించి సమాచారహక్కు చట్టాన్ని అమలు పరచని వారిపై తగు చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలవుతున్నది లేనిది అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లోఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్దమొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### డ్రగ్స్ కలకలం!

ఇటీవల తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులకు గత నెల 31న అక్కడి సర్వీస్ ప్లాట్‌లో డ్రగ్స్‌ను వినియోగిస్తూ చిక్కిన వారిలో ఫిల్మ్ ఫైనాన్షియర్ కె. వెంకటరమణారెడ్డి చిత్ర దర్శకుడు అనుగు సుశాంత్‌రెడ్డి ఉండటం యావత్ టాలీవుడ్ ఇండస్ట్రీనే ఒక కుదుపు కుదిపింది. అంతకాదు ఈ డ్రగ్స్‌వాడిన వారిలో హీరో నవదీప్ 'షాడో' చిత్ర నిర్మాతరవి ఉప్పలపాటి తదితరులు ఉండటం. అయితే వీరిరువురు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ చెప్పడాన్నిబట్టి వీరు డ్రగ్స్‌కు అలవాటుపడి ఎంతగా తమ జీవితాలను అధోగతిపాలు, సర్వనాశనం చేసుకున్నారో మనకు స్పష్టంగా బోధపడుతున్నది. ఏదిఏమైన మానవాళి జీవితాలతో ఆటలాడుకునే, వారి అమూల్యమైన జీవి తాలను అటు ఆర్థికంగా, ఇటు ఆరోగ్యకరంగాఅధోగతిపాలు చేసే ఈడ్రగ్స్‌దందా వ్యవహారాన్ని ఏమాత్రం ఉపేక్షించకుండా, ఎంతటిపెద్దవారున్నా వారి భరతం పట్టాలి. వారిపై చట్టరీత్యా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటేనే మరోమారు ఇలాంటి చట్టవిరుద్ధమైన వ్యవహారాలు జరగకుండా పూర్తిస్థాయిలో నియంత్రించగలరు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకుఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్, జ్వరం, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికి నీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశంఇచ్చినా అవిదోమలకు ఆనవాలుగా మారడంతో పాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బిసిలు మేల్కొనాలి

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడు లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి.

-రంగు శవిగౌడ్, సిద్ధిపేటజిల్లా

# ఖైదీలకు 'ఉచిత న్యాయ' సేవలు అందాలి

**ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది ఖైదీలు జైలునుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయసేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లోఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటేకింది స్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు, నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది.**

కూరపాటి శ్రవణ్

వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక నిర్దోషికి మాత్రం శిక్షపడకూడదు అని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన మాట. కానీ ప్రభుత్వం మనదేశంలో నేరం చేసినవాళ్లు, వారికున్న ధనబలం, రాజకీయ అండదండలతో సాక్ష్యాలను తారుమారు చేసి తప్పించుకుని సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అసలు నేరం చేశారో లేదో తేలకుండానే విచారణ పేరుతో కొన్ని దశాబ్దాల నుంచి కారాగారాల్లో జైలు జీవితం అనుభవిస్తూ కృంగిపోతున్నవారు కొన్నివేల మంది ఉన్నారు. అలాగే సామర్థ్యానికి మించి ఖైదీలతో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. అనవసర అరెస్టులు, సకాలంలో జరగని దర్యాప్తులు, విచారణలు వంటి వాటితో అవాంఛనీయ పరిస్థితులు నెలకొంటున్నాయని ఇటీవలే జస్టిస్ అమితవరాయ్ సంఘం తాజాగా తమ పరిశీలనలో ఈ విషయాలను వెల్లడించింది. ప్రస్తుతం మన భారత దేశంలో ధనవంతుల దగ్గరి నుంచి మొదలు రాజకీయనాయకుల దాకా ఎంతో మంది నేరాలు, అక్రమాలు చేసి అవినీతికి పాల్పడినా, వారి మీద కేసులున్నా వాటికి సంబంధించి బలమైన ఆధారాలు లేక బయట తిరుగుతూ రాజ్యాలను ఏలుతున్నారు. అసలు తప్పు చేశారో లేదో రుజువు కాకుండానే విచారణ ఖైదీలుగా జైలు గోడల మధ్య నిత్యనరకం అనుభవిస్తున్నారు. దేశంలోని కొన్ని కారాగారాల్లో నలుగురు మాత్రమే ఉండడానికి సౌకర్యమున్న జైళ్లలో పదిమందిని అందులోనే పెడితే వారందరీ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పదమూడు వందలకు పైబడిన స్థానిక జైళ్లలో 4,25,609 మంది ఉండాల్సిన దగ్గర 2021వ సంవత్సరానికి 5,54,034 మందిని నిర్బంధించినట్లు జాతీయ నేర గణాంక సంస్థ నివేదికలో తేలిన విషయాలివి. దీన్ని బట్టి సమాజంలో నేరాలు చేసేవారి సంఖ్య పెరుగుతున్న కొద్దీ అదనపు జైళ్లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై ఉంది. అలాగే విచారణ పేరుతో ఖైదీలు కొన్నేళ్లపాటు కారాగారాల్లో మగ్గిపోయాక ఎప్పటికో ఆ వ్యక్తులు నిర్దోషులుగా తేలి వారు విడుదలై బయటికి వస్తే ఇన్ని రోజులు వారు కోల్పోయిన జీవితక్షణాలు ఎవరు తిరిగివస్తారు? అసలు ఇది జరిగే పనికాదు. కొన్ని ఏళ్లపాటు జైలులో ఉండి మళ్లీ సమాజంలోకి వచ్చాక వారిని చూసి ప్రస్తుతం సొసైటీలో జీవిస్తున్న మనుషులందరూ వారిని నేరం చేసిన వాడిలాగే చూస్తారు. కానీ మంచి వ్యక్తిగా మాత్రం అంగీకరించరు. అలాగే వారికి ఏదైనా అవసరం వచ్చినాలేదా ఎక్కడైనా పనికోసం వెళ్లినా వారికి అవకాశం ఇవ్వరు. ఒక దొంగలాగా, నేరస్థుడిగా వారిపై చెరగని ముద్ర పడిపోతుంది. కావున నేర విచారణలో జాప్యం చేయకుండా విచారణ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను' ఏర్పాటు చేయాలి. అలాగే ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది వారు జైలు నుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయ సేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటే కిందిస్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు,



నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. జైళ్లలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీల్లో చాలా మంది శారీరక సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నవారున్నారు. వీరికి కూడా అందరిలాగే మానవ హక్కులు ఉంటాయి. ఈ విషయాన్నీ పాలకులు, అధికారులు గుర్తుంచుకోవాలి. ఖైదీలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారికి సరైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించాలి. వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంతో మమేకమై ఉత్తమ పౌరులుగా వారిలో మార్పును తీసుకురావాలి. దీనితో పాటు వారుసామాజికంగా పునరావాసం పొందగలిగేలా చేయూతనందించాలి. ఇవే అంతిమ లక్ష్యాలుగా కారాగారాల నిర్వహణఅనేది ఉండాలని 1920లో 'భారతీయ జైళ్లసంఘం' స్పష్టంగా చెప్పిన మాట. కానీ ప్రస్తుతం మనదేశంలో ఉన్న జైళ్లలో ఇటువంటి నియమ నిబంధనలు ఎక్కడా సరిగా అమలుకు నోచుకోవడం లేదు. కారాగారాల్లో ఉంటున్న ఖైదీల హక్కులను కాలరాజేసివిగా ఉన్నాయి. ప్రభుత్వం మనదేశం మొత్తం మీద సుమారు నాలుగు లక్షల మందికిపైగా కొన్నిదశాబ్దాలనుంచి విచారణ ఖైదీలుగానేజైలు జీవితాన్ని అనుభవిస్తున్నారని పలుసర్వేలు చెబుతున్న మాట. ప్రపంచంలో ఉన్నదేశాలతో పోలిస్తే మన భారతదేశంలో ప్రస్తుతం 5,54,034 మంది ఖైదీలు ఉన్నారు. అమెరికాలో 15,80,00, చైనాలో 16,90,000, బ్రెజిల్‌లో 8,35,643 మంది నేరాలు చేసిన ఖైదీలు ఉన్నారు. దీని ప్రకారం మనదేశం 4వస్థానంలో నిలిచింది. అతి తక్కువ ఖైదీలుగా ఉన్న దేశం పోలాండ్ 78,102 మంది ఉన్నారు. కాబట్టి నేరాలు తగ్గే దిశగా మనం దగ్గర కూడా తగిన చర్యలు చేపట్టాలి. అనవసర అరెస్టులు, విచారణ పేరుతో ఖైదీలను జైళ్లల్లో ఏళ్ల తరబడి బంధించకుండా సత్వరమే న్యాయ విచారణ చేసి నేరం చేసిన వారికి తగిన శిక్షపడేలా చర్యలు చేపట్టాలి. నేరం చేసిన వారు వారికున్న ధనబలం రాజకీయ అండదండలతో తప్పించుకోకుండా చూడాలి. జైళ్లలో ఉంటున్న ఖైదీలతో కొన్ని పనులు చేయిస్తారు. అలా చేసిన వారికి కొంత డబ్బులను చెల్లిస్తారు. ఇతర రాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారులు వంద రూపాయలకుపైగా ఇస్తుంటే మన రాష్ట్రంలో కారాగారాల్లో పనిచేస్తున్న ఖైదీలకు మాత్రం 30నుంచి 50 రూపాయలే ఇస్తున్నారని ఇటీవలే పలు సర్వేలు వెల్లడించాయి. ఇలా వీరు చెల్లించే డబ్బులకు బయట అల్పాహారం చేయడానికే సరిపోతుంది. జైళ్లలోని పరిసరాలను శుభ్రం చేయడం, ఇతర పనులకు 50 నుంచి 70 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంటే ఇవే పనులు చేసే ఖైదీలకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 300 రూపాయలు ఇస్తున్నారు. ఢిల్లీలో 194 రూపాయలు, కర్ణాటకలో 175 రూపాయలు, తమిళనాడు రాష్ట్రంలో 160 రూపాయలు చెల్లిస్తున్నారు. కానీ కేవలం మన రాష్ట్రంలోనే చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఖైదీలకు కూడా ఉంటుంది అనే విషయాన్ని జైళ్లశాఖ అధికారులు మరిచిపోతున్నారు. మనదేశంలో ఖైదీలు తయారు చేసిన వస్తువుల నుంచి పొందే ఆదాయంలో మనదేశం రెండవస్థానంలో ఉంది. కానీ ఇలా అధిక ఆదాయాలు వచ్చేలా పనులు చేస్తున్న ఖైదీలా పరిస్థితి మాత్రం చాలా దుర్భరంగా మారింది. 'కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' కాగ్ వారు పేర్కొన్న నిబంధనల ప్రకారం ఖైదీలు చేసే పనులకి సరైన వేతనాన్ని ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలలోని జైళ్లలో పనులు చేస్తున్న వారికి చెల్లించే విధంగానే తెలంగాణలో కూడా ఖైదీలు చేసే పనులకు అంతేమొత్తంలో డబ్బులివ్వాలని చెప్పినా ఆ నియమాలు మాత్రం మన దగ్గర అమలు కావడంలేదు. కాగ్ సూచించిన నియమాలను అన్ని పూర్తిగా కనుమరుగైపోయాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాగ్‌సూచించిన విషయాలను విస్మరించకుండా దేశంలోని అన్ని జైళ్లశాఖ అధికారులు పాటించేలా సరైన చర్యలు చేపట్టాలి. లేకపోతే కారాగారాల్లో ఉంటున్న ఖైదీలు వారికి విధించినశిక్ష కంటే ముందే మానసిక బాధలతోనే చనిపోయే అవకాశం ఉంది. ●

# ధరల దరువు బతుకు బరువు!



మేకిరి దామోదర్

మనదేశంలో మొన్నటివరకు టమాటాల ధరలు కిలో రూ. 200లకుపైగా నింగినెక్కి కూర్చున్నాయి. ఆ ధరల మంటకు సామాన్య, మధ్యతరగతి వారినోట మాటరాలేదు. వంట గదిలో టమాటా లేకుండా వంటకాలు చేసిన రోజులు చాలా ఉన్నాయి. కానీ నేడు ఆ టమాట ధరలు తగ్గిపోయి కిలో రూ.3 పడిపోయింది. రోడ్లపై టమాట పంటను పారబోసే పరిస్థితులు చూస్తున్నాం. మరోవైపు ఉల్లి తన ఘాటుకు తోడు ధరలు పెరుగుదలతో వినియోగదారులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వీటికి తోడు కొన్ని నిత్యావసరాల ధరలు 50 శాతంపైగా పెరిగిపోయాయి. వీటి ధరల నియంత్రణకై ప్రభుత్వాల వద్ద ఉత్పత్తి, సప్లయి డిమాండ్లను నియంత్రణా ప్రణాళికలు, విధానాలు లేకపోవడంతో రైతులు, వినియోగదారులు నష్టపోతున్నది నిజం కాదా! ప్రజలు కూరగాయలు పప్పులు, బియ్యం, జీలకర్ర, పాలు వంటి నిత్యావసరాల ధరలు చూసి హడలెత్తిపోతున్నారు. ఇలాంటివేళ బుక్కెడు బువ్వ నోట్లోకి వెళ్లడం ఎలా? బతుకు బండి సాగేదెలా అని ప్రజలు దిగులు చెందుతున్నారు. వేసవికాలంలో అకాల వర్షాలు, ఆ తర్వాత వర్షాభావం మరికొన్ని రోజులకు భారీ వర్షాలు ఇలా విభిన్న వాతావరణ పరిస్థితులతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. ప్రోటీన్లు అధికంగా లభించే కందిపప్పును తెలుగు ప్రజలు నిత్యంభోజనంలో వినియోగిస్తుంటారు. కందిపప్పు కిలో ధర ఆరు నెలల్లోనే దాదాపు యాభై శాతం పెరిగిపోయింది. ప్రస్తుతం దీని ధర 170కి చేరింది. మన రాష్ట్రానికి కందిపప్పు మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తుంది. అక్కడ కూడా వర్షాలు లేక దిగుబడి తగ్గిందని తెలుస్తుంది. దీనితో సామాన్య, మధ్య తరగతి వారు కందిపప్పు ప్రత్యామ్నాయంగా పెసరు(ఎర్ర) పప్పు వాడుతున్నారు. అలాగే బియ్యం ధరలు కూడా భారీగా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సన్నబియ్యం ఎగుమతులపై నిషేధం విధించకపోతే మరింత పెరిగేవని వ్యాపారులు అంటున్నారు. జీలకర్ర లేకుండానే పోపుచేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. ఐదారు నెలల క్రితం జీలకర్ర ధర కిలోకి రూ.300లోపేఉండేది. నేడు జీలకర్ర ధర రూ.700పైగా పలుకుతుంది. అంతేకాదు రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికమంత్రి తన నెలవారి రిపోర్టులో తెలిపారు. దీంతో సామాన్య, మధ్యతరగతి వర్గాల్లో మరింత ఆందోళన పెరిగింది. ద్రవ్యోల్బణ ఒత్తిడి కొనసాగే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు తాత్కాలికమేనని ప్రభుత్వం అంటున్నప్పటికీ ధరల నియంత్రణ చర్యల్లో చిత్తశుద్ధి లోపించింది. గత కొన్నేళ్లుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప తగ్గింది లేదు. చేరువలో ఎన్నికలున్న దృష్ట్యా ప్రజల్లో ఆందోళనలు తగ్గించేందుకు ధైర్యంకల్పించే మాటలు చెబుతున్నారు. కానీ ఆకాశాన్ని తాకుతున్న నిత్యవసరాల ధరలతో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారు. ధరలు నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలతో అదుపు చేస్తామని ప్రత్యామ్నయ ప్రయత్నాలకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తుంది. మనదేశంలో సుమారు 22శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరిరోజువారి ఆదాయం చాలా తక్కువగా ఉన్నట్లు అధికార గణాంకాలు చెప్తున్నారు. దీన్ని బట్టి 40కోట్ల మంది ప్రజలు నిత్యవసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రజల ఆదాయానికి అనుగుణంగా ధరలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ ద్రవ్యోల్బణాన్నిఅరికట్టాలి. మనదేశంలో గత దశాబ్ద కాలంలో పెరిగినంతగా నిత్యావసరాల ధరలు అంతకుముందు ఎన్నడూ పెరగలేదు. ఉప్పు, పప్పులతో పాటు పెట్రోల్,డీజిల్ ధరలు పెరుగుదల కొనసాగుతూనే ఉంది. పోనీ ప్రభుత్వాలు ప్రజల ఆదాయాన్ని, ఉపాధి,ఉద్యోగ కల్పనలో ఏమైనా పెరిగినాయంటే పెరగడం కాదు కదా ఉన్న ఆదాయం తెగ్గోసుకపోయాయి. నేడు ఒకవైపు ఆదాయం తగ్గడంతోపాటు మరోవైపు ధరల దరువును (భారాన్ని) భరించలేక సామాన్య, మధ్యతరగతి వారు దయనీయంగా జీవనాన్ని గడుపుతున్నారు. ఉద్యోగ వర్గాల వారికి ఐదు శాతం జీతాలు పెంచితే, 20 శాతం ధరలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరు నెలలకోసారి మార్కెట్ ధరలను అనుసరించి డిఎలు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ మన పాలకులు అవి కూడా ఇవ్వడం లేదు. కానీ ధనవంతులు, కార్పొరేట్ల సంస్థలకు 25 శాతం మాత్రమే సంపద పన్ను వేస్తున్నారు. అదే అమెరికా,జర్మనీ,జపాన్ లాంటి తదితర దేశాల్లో సంపదపై పన్ను 35శాతం వేస్తున్నారు. పేదలపై పన్నులు, సెస్సుల రూపంలో నిర్దాక్షిణ్యంగా రక్తాన్ని పీల్చే జలగల్లా వసూలుచేస్తూ ప్రభుత్వ ఖజానాను నింపుకుంటున్నారు. మన ప్రభుత్వాలు పేదల కడుపు కాల్చి బడా వ్యాపార కార్పొరేట్ వర్గాలకు రాయితీలిస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నది వాస్తవం కాదా! ఇన్నాళ్లు ధరల పెరుగుదల మీద నిర్లక్ష్యంగా ఉండి ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ధరల పెరుగుదల ప్రభావంతో ప్రజలు గతంలో పాలక పార్టీలను అధికార పీఠం నుంచి దించిన దాఖలాలు ఉన్నాయని తాత్కాలిక చర్యలకు పూనుకుంటున్నారు. ఎన్నికలు వస్తుంటాయి. ప్రభుత్వాలు ఏర్పడుతుంటాయి. కానీ నికరంగా ప్రజలకు మేలు జరిగే విధానపరమైన ప్రణాళికబద్ధమైన ధరల నియంత్రణ నిర్ణయాలను తీసుకోవాలి. మనదేశంలోని కేరళ రాష్ట్రంలో మాదిరిగా అన్ని రాష్ట్రాల్లో చౌక డిపోల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అందించేలా స్థిరమైన విధానాలు చేపట్టాలి. పండించే రైతుకు, వినియోగదారులకు నష్టం జరగకుండా చూడాలి. మధ్యదళారీ వ్యవస్థను నియంత్రించాలి. ప్రజల తలసరిఆదాయం పెంచాలి. ఉద్యోగ, ఉపాధికల్పనతోపాటు అసంఘటిత కార్మికుల ఆదాయం పెంచేస్తూ మెరుగైన జీవనాన్ని అందించే విధానాలు రూపొందించాలి. ●

# బిసి విద్యార్థులపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

డాక్టర్ తిరునహరి శేషు

ఒక జాతి చీకటి నుండి వెలుగువైపునకు పయనించాలంటే ఆజాతి విద్యాపరంగా ముందడుగు వేయాలి. మనిషిని మహోన్నతుడుగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే. అంతేకాదు అన్ని అనర్థాలకు మూలం అవిద్యే అనిమహాత్మా జ్యోతిబాపూలే చెప్పింది అక్షరసత్యం. దశాబ్దాలుగా భారతదేశంలో వెనుకబడిన తరగతులు ముఖ్యంగా బలహీనవర్గాలు సంచార జాతులు కులవృత్తులను సంప్రదాయక వృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారు. ఏ నివేదిక ఏ సర్వే చేసినా వీరి వెనుకబాటుతనానికి ప్రధాన కారణం విద్యలో వెనుకబడి ఉండటమే అని చెప్తున్నాయి. 77 సంవత్సరాల స్వతంత్ర దేశంలో సామాజికంగా ఆర్థికంగా బలహీనవర్గాలు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వాల సహకారం లేకపోవడం వలన మరింత వెనుకపడుతున్నాయి. సాధారణ అభివృద్ధిలో భాగంగానే బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలి. కానీ బలహీనవర్గాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు నిధులు, పథకాలు అవసరం లేదని ప్రభుత్వాలు భావించడం వలన బలహీనవర్గాల స్థితిగతులలో ఏ మార్పురాలేదు. మెజార్టీ ప్రజల జీవన ప్రమాణాలు మారకుండా దేశ గమనాన్ని మార్చలేమనే సత్యాన్ని పాలకులు గ్రహించి ఉంటే బలహీనవర్గాల నేటి స్థితి మరొక విధంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో విద్యావిధానాలు రూపొందించినా విద్యాహక్కు చట్టాలు వచ్చినా లక్షిత వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీలకు నాణ్యమైన విద్య అందకపోగా విద్య ఖరీదైన విక్రయ వస్తువుగా మారిపోయిందనేది వాస్తవం. ఈ పరిణామాల క్రమంలోనే ఉత్పత్తి సేవా కులాలైన బలహీనవర్గాల విద్యార్థులు ఇంజినీరింగ్ మెడిసిన్ ఫార్మసీ కంప్యూటర్ బిజినెస్ సైన్స్ లాంటి కోర్సులను అభ్యసించలేక సంప్రదాయక కోర్సులు చదవడం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందటంలో వెనుకబడిపోతున్నారు. అత్యంత ఖరీదైన ఇంజినీరింగ్ మెడిసిన్ కంప్యూటర్ సైన్స్ లాంటి విద్యను ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు కూడా అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులతోపాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలలోని పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ప్రభుత్వ ఫీజులు చెల్లించేది కానీ తెలంగాణరాష్ట్రంఏర్పాటు అయిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం స్థానంలో ఫాస్ట్ (ఫైనాన్షియల్ అసిస్టెన్నీ స్టూడెంట్స్ ఆఫ్ తెలంగాణ) అనేపథకాన్ని



తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాన్ని విరమించుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం మొగ్గుచూపింది. కానీ పథకం అమలులో నిబంధనలు ఆంక్షలు పరిమితులను తీసుకొచ్చింది ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లిస్తూ బిసి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజులపై మాత్రం ఆంక్షలు పెట్టింది. ఈ ఆంక్షలు ఫలితంగా బిసి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఫీజులు పొందలేకపోతున్నారు. ఎంసెట్‌లో 10వేల కంటే తక్కువ ర్యాంకు వచ్చిన బిసివిద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిగా ఫీజులు చెల్లిస్తుంది. కానీ 10వేల కంటే ఎక్కువ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మాత్రం కేవలం 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు కేవలం 27వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించటం వలన బిసి విద్యార్థులకు ఫీజు చెల్లింపు ఆర్థిక భారంగా మారటమే కాదు. ఫీజు చెల్లించలేక మధ్యలోనే చదువులను మానేస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజులపై పరిమితిపెడుతున్న ప్రభుత్వం మరొకవైపు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇతర ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడం వలన ఫీజు చెల్లింపు బిసి విద్యార్థులకు తీవ్ర ఆర్థికభారంగా మారి చదువులు కొనసాగించలేకపోవడం ఒక సమస్య అయితే ఫీజులు చెల్లించలేని బిసి విద్యార్థులు సంప్రదాయ కోర్సులవైపుకి మళ్లటంతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందలేకపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలో వసూలు చేస్తున్న గరిష్ట ఫీజు 1,60,000గా ఉంటే కనిష్ట ఫీజు40వేల రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం బిసి విద్యార్థులకు 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని 66ఇంజినీరింగ్ కళాశాలలో 45వేల నుండి 75వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తుంటే 38 కళా శాలలు 75 వేలకుపైగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే 40 కళాశాలలు లక్షకుపైగానే ఫీజులు వసూలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే ఫీజులపై ఆంక్షలు పెట్టడం వలన ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్‌లో 30వేలకుపైగా బిసి విద్యార్థులు అడ్మిషన్ పొందుతుంటే వారిలో 25వేలకుపైగా బిసి విద్యార్థులు పూర్తి ఫీజులు పొందలేకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది నుండి 25 ఎకరాలకుపైగా ఉన్న భూమి, రైతులు లక్షా 30వేల మంది ఉన్నారు. వారందరూ ఎలాంటి ఆంక్షలు లేకుండా పంటలు పండించినా పండించకపోయినా ప్రభుత్వం నుంచి రైతుబంధు పొందుతున్నారు. అలాగే ప్రభుత్వం ఉద్యోగాలు చేస్తున్న దళితులు కూడా 10 లక్షల రూపాయల దళిత బంధు ద్వారా ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం పొందుతున్నారు. కానీ బిసి విద్యార్థుల చదువులకు ఇచ్చే ఫీజులపై మాత్రం ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం అంటే బిసి విద్యార్థులపట్ల వివక్ష చూపుతున్నట్లుగానే భావించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త

## మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా పంపిణీ



గుంటూరు విద్య, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం శ్రీనగర్, కొరిటెపాడులో జరిగింది. మట్టి గణపతిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుకుందాం అని ఫౌండేషన్ ద్వారా పవన్ తెలిపారు. కార్యక్రమంలో సీదా పవన్, భవ్య, మెటికాల సురేష్, తాళ్ళం ఈశ్వరరావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. పవన్ జోవిత ఫౌండేషన్ ద్వారా ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## జిఎంసి ఆధ్వర్యంలో మెగా రికార్డ్ సెల్ఫీ క్యాంప్



గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో ఆదివారం నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 3978మంది యువతతో మెగా సెల్ఫీ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నాయని, నగరాన్ని కూడా స్వచ్ఛ ఆరోగ్య నగరంగా మార్చుకోవడంలో నగర ప్రజల భాగస్వామ్యంతో అధికారులు, పాలకవర్గం విశేష కృషి చేస్తుందన్నారు. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో 3వ ర్యాంక్‌తో గుర్తింపు లభించిందన్నారు. స్వచ్ఛ గుంటూరులో రానున్న కాలంలో నగరంలోని విద్యార్థులు, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గతంలో చత్తీస్‌ఘడ్ నిట్‌లో 2200 మంది విద్యార్థులదే ఇప్పటివరకు రికార్డు అని అన్నారు. గత రెండు రోజులు గా నగరంలోని విద్యాసంస్థల్లో ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో 13వేల మందికి పైగా రిజిష్టర్ చేయడంతో దేశంలో తొలి స్థానంలో గుంటూరు నగరం నిలిచిందని, స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో 3వ ర్యాంక్ తర్వాత మరోసారి గుంటూరు నగరం జాతీయస్థాయి గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. స్వచ్ఛ గుంటూరు కో సం ప్రజలు కూడా తమ పరిసరాల పరిశుభ్రతతో పాటుగా, వ్యర్థాలను రోడ్లమీద, కాల్వల్లో వేయకుండా పారిశుద్య కార్మికులకే ఇవ్వాలని, నగరపాలక సంస్థ తరుపున కూడా మెరుగైన పారిశుద్యం కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ సిద్దం చేస్తామన్నారు. ఎమ్మెల్యే గిరిధర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రధాని మోడీ ప్రారంభించిన స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా నగరాలు స్వచ్ఛ, ఆరోగ్య నగరాలుగా మారుతున్నాయన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి జాతీయస్థాయి గుర్తింపు రావడంలో ప్రజల భాగస్వామ్యం, అధికారులు, పాలకవర్గం కార్మికుల కృషి విలువైందన్నారు. రానున్న తరాలకు క్లీన్, హెల్తీ గుంటూరుని అందించడం లో ప్రతిఒక్కరూ భాధ్యత వహించాలన్నారు. వైసీపీ నాయకురాలు నూరిఫాతిమా మాట్లాడుతూ నగర పరిశు భ్రత ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చుపుతుందని ప్రజలు ముందుగా వారి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ సెల్ఫీలో పెద్దఎత్తున పాల్గొన్న యువత రానున్న కాలంలో స్వచ్ఛ గుంటూరులో భాగస్వాములు కావాలని కోరారు. అధికారులు, పాలకవర్గం, కార్మికులు నగర సుందరీకరణ, అభివృద్ధికి చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మేయర్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజిల, అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, నగరపాలక సంస్థఅధికారులు, సచివాలయ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుంటూరు వెస్ట్ ప్యారీష్ చర్చిలో ప్రత్యేకారాధనలు : డేగల



గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : చంద్రబాబు అక్రమ కేసుల నుంచి త్వరగా బయటకు రావాలని ఆదివారం టిడిపి అర్బన్ పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ స్థానిక వెస్ట్ ప్యారీస్ చర్చిలో ప్రత్యేక ఆరాధనలు చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనకు ప్రతీకాష్టనే చంద్రబాబు అక్రమ అరెస్టు అంటూ డేగల ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేయని నేరాన్ని చంద్రబాబుకు అంటకట్టి జగన్ పై శాచిక ఆనందాన్ని పొందుతున్నాడు. సీఎం జగన్మోహనరెడ్డి చంద్రబాబుని ఎంత కష్టపెడుతున్నారో ప్రతి ఒక్కక్షణం ప్రజలుగమనిస్తూనే ఉన్నారని, వైసీపీ అధినేత, వారి అనుచరగణం తగుమూల్యం చెల్లించుకునే సమయం త్వరలోనే ఉందని హెచ్చరించారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు వచ్చిన రోజున ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎక్కడ ఉంటాడో కూడా తెలియని పరిస్థితి నెలకొంటుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎస్‌సి సెల్ అధ్యక్షుడు అనిల్, సౌపాటి రత్నం, బండ్లమూడి మధు, ఆదాం, రవి, కొత్తూరి వెంకట్, పెరవలి కుమార్, కొండెపు శేఖర్, బాజీ మాస్టర్, బేళ్ళ వెంకటేశ్వర్లు, అబ్దుల్ గఫార్, రాంబాబు, సోములు, తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టతలేని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చర్చించే అంశాలపై ఇప్పటికే పూర్తి స్పష్టత రాలేదని తొలిరోజు ఏజెండాను మాత్రం ముక్తసరిగా ప్రకటించి ఊరుకున్నార, గతంలో ఎప్పుడూ ఇలా లేదని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు. సమావేశంలో విశ్లేషకులు, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ కొత్త పార్లమెంట్ భవనంలో ప్రారంభం కానున్న ఈ సమావేశాలకు విశిష్టత ఉందని అందరూ భావిస్తున్నారని ముఖ్యంగా పాత సాంప్రదాయాలకు, విధానాలకు స్వస్తి చెప్పి కొంగొత్త విధానాలకు స్వాగతం పలకాలని భావిస్తున్న కేంద్రం సమావేశాలకు జెండాను ప్రకటించడం సరికాదన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ ఒకేదేశం ఒకే ఎన్నిక, ఆ క్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునే విషయమై కూడా చర్చ జరగవచ్చని అయితే ప్రభుత్వం చేసే ప్రతిపాదనలపై ఈ సమావేశంలో చర్చించేందుకు తగు వ్యవధజ ఉంటుందా అనే సందేహం అందరిలో ఉందన్నారు. సమావేశంలో అధ్యాపకులు జయకుమార్, వెంకటరత్నం, కొండా శివరామిరెడ్డి ప్రసంగించారు.

## పూజకు సిద్ధమైన గణనాథులు

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : గుంటూరులో అమ్మకానికి భారీగా విగ్రహాలు కొలువుతీరి ఉన్నాయి. వినాయక చవితి పండుగ కేవలం



రెండు రోజులు ఉండడంతో చుట్టుపక్కల పల్లెటూరు నుంచి భక్తులు వినాయకుని తయారు చేసే షెడ్ల దగ్గరకు భారీగా తరలివస్తున్నారు. ఇప్పటికే సిద్ధమైన విగ్రహాలు వివిధ రూపాల్లో కనువిందు చేస్తున్నాయి. రెండు అడుగుల ఎత్తు వినాయకుడి నుంచి మొదలుకొని తొమ్మిది అడుగుల ఎత్తువరకు విగ్రహాలను తయారు చేస్తున్నారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి. మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు, యువత నిమగ్నమయ్యారు. విగ్రహాల తయారీ ప్రాంగణాల నుంచి గణనాదులను మండ పాలకు తరలిస్తున్నారు. డిసీఎం, లారీలు , ట్రాలీల్లో గణనాధులను గ్రామాలు, పట్టణాల్లోని వీధులకు తరలిస్తున్నారు.

8లో



వినాయకచవితి శుభాకాంక్షలతో



















## చంద్రబాబు పై అక్రమ కేసులు దారుణం

బాపట్ల సెప్టెంబర్ 17,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడపై అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపించటం దారుణమైన చర్య అని కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలె సర్పంచ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుమాడా సుబ్రమణ్యం అన్నారు.



మండల పరిదిలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో అదివారం చంద్రబాబు కడిగిన ముత్యం వలే నిర్ధోషిగా బయటకు రావాలని గ్రామంలోని చర్చి.రామాలయం,దర్గాలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి 508 కొబ్బరికాయలు కోట్టారు. బాబుపై అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపించటం దురా ్మర్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా జనసేన అధినేత పవన్ కళ్యాన్ మంచి నిర్ణయం తీసుకుని తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం శుభపరిణామమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు వైసిపికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షులు మనిపల్లి చిన్న,నాయకులు మాడా శ్రీనివాసరావు,శేషగిరిరావు, గుర్రాల బ్రహ్మయ్య,మాడా అంజయ య్య,సుజాత,కారుమూరి శివయ్య,దొంతిన శ్రీనివాసరావు, దొంతిన రామారావు,మర్రి ఆశోక్,సుగాని వెంకటేశ్వర్లు, నాయకులు సాయినా రాంబాబు,గుర్రాల వెంకట్రామారావు,తాండ్ర రాదాకృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహిళా నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష

బాపట్ల, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త : నవ్యాంధ్ర నిర్మాత,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను కక్షపూరితంగా ,అక్రమంగా అరెస్టు చేశారని టిడిపి మహిళా నాయుకులు ద్వజమెత్తారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన అధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసగా టిడిపి మహిళా నాయకుల అద్వర్యంలో అదివారం రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న అధరణ చూసి ఓర్వలేకనేఅక్రమంగా కేసుల్లో ఇరికించి అరెస్టు చేశారన్నారు. బాబు కడిగిన ముత్యం వలే బయటకు వస్తారన్నారు.సాయింత్రం వేగేశన నరేంద్రవర్మ రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తున్న మహిళా నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు,కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు విడుదలకై ధర్మపోరాటం

రేపల్లె, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :తనకు అంటిన అవినీతి మరకలను అందరికి అందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరాటపడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదరి ్శ గూడపాటి శ్రీనివాసరావు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమగా అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ శ్రేణులు చేపట్టిన సామూహిక నిరాహారదీక్షలు ఐదవ రోజుకు చేరాయి. స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు చెరుకుపల్లి రూరల్‌మండలి, రేపల్లె మండల నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర ్భంగా టిడిపి రాష్ట్ర కార్యదరి ్శ గూడపాటి శ్రీనివాసరావుమాట్లాడూత స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి అక్రమాలు జరగనప్పటికీ చంద్రబాబు పాత్రపై ఎలాంటి ఆధారాలు లేకున్నా రాజకీయ కుట్రతో కేసుల్లో ఇరుకించారని ఆయన ధ్వజమెత్తారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వంగవీటి మోహన్‌రంగా గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రంగా కుటుంబ సభ్యులు ఏ పార్టీలో ఉన్నారో రంగాను చంపినవారు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు.అనగాని శివ ప్రసాద్, మల్లాది రామకృష్ణ, రేపల్లె రామాంజనేయులు, వడ్డి లక్ష్మమోజి, సురేష్, శివరామకృష్ణ, పార్ధసారధి, రాంబాబు, కుమార్‌స్వామి, ధర్మతేజ, వెనిగండ్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



### చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి: రూరల్ సిఐ



మాచర్ల, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసే మండపాలకు అనుమతులు తప్పనిసరి అని మాచర్ల రూరల్ సీఐ సమీవుల్లా అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయకుని మండపం ఏర్పాటు ప్రదేశానికి సంబంధించిన వివరాలను ముందుగానే తెలపాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటి సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజలంతా పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### వైభవంగా విశ్వకర్మ జయంతి



మాచర్ల, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో ఆదివారం విశ్వకర్మ జయంతి, యజు మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతిని పండుగరోజుగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. దీనిపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, శ్రీనివాసశర్మ, తాలూరి వెంకయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

### మట్టి ప్రతిమలు పంపిణీ



మాచర్ల, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః వినాయకుని మట్టి ప్రతిమలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మట్టి వినాయకుని ప్రతిమలను అందజేశారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా వీటిని ప్రజలకు అందించారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినాయకుని మట్టి ప్రతిమలను పూజించాలని కోరారు.

### చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

కారంపూడి, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేశారని నిరసిస్తూ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపుమేరకు ఆదివారం రాత్రి మండలంలోని చింతపల్లిలో ఆ పార్టీ నేతలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ టీడీపీ నేతలు పంగులూరి అంజయ్య, గమిడి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

కారంపూడి, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః మండల కేంద్రమైన కారంపూడిలో ఆదివారం బీజేపీ నేతలు దేశ ప్రదాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను జరిపారు. ముందుగా పట్టణంలోని అంకాళమ్మ, చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. బీజేపీ జిల్లా కార్యదర్శి శెట్టి హనుమంతురావు, పువ్వాడ శ్రీనివాస్, కజ్జం పెద ఆంజనేయులు, గౌరీశంకర్, గుమ్మడి నాగేశ్వరరావు, పాపయ్య, సుందరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

### గురజాలలో తెదేపా రిలే నిరాహార దీక్ష

గురజాల, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు ఖండిస్తూ టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యాన ఆదివారం పట్టణంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి హనుమంతురావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల, యాగంటి రామారావు, రామకృష్ణ, నెల్లూరి శివనాగేంద్రం, ఐనాల నాగయ్య, మేడికొండ రామకృష్ణ, కుక్కమూడి కల్యాణ్, బత్తుల మల్లారెడ్డి, జంపని లింగారావు పాల్గొన్నారు.

### వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ

గురజాల, సెప్టెంబరు 17 ప్రభాతవార్తః వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం స్మైల్ ఫౌండేషన్ ఆద్వర్యాన గురజాల పట్టణంలో వినాయకుని మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఉచితంగా ఈ ప్రతిమలను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా మహిళా సభ్యురాలు జొన్నలగడ్డ రాజేశ్వరి, త్రిపురమల్లు విజయలక్ష్మి, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, చింతపల్లి ఏడుకొండలు, కనకం హనుమంతురావు, వందనపు మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మట్టి గణేషుని ప్రతిమలనే పూజిద్దాం : నరేంద్ర



పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజిద్దామని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. మండల కేంద్రమైన చేబ్రోలు నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద ఆదివారం మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించడం ఉత్తమమని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పక్కా ప్లాన్ ప్రకారమే చంద్రబాబు అక్రమ అరెస్ట్: కన్నా ధ్వజం

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: జగన్మోహనరెడ్డి 16నెలలు జైలులో ఉండి ప్రతిపక్ష నాయకులను ఏ విధంగా అక్రమంగా అరెస్ట్ చేయాలన్న విధానాన్ని పక్కా ప్లాన్ ప్రకారమే అమలు చేస్తున్నారని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ఆచార్య ఎన్జీ రంగా విగ్రహం వద్ద జరుగుతున్న రిలే దీక్షలో ఆదివారం కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని సంఘీభావం తెలిపారు.చంద్రబాబునాయుడిది ముమ్మాటికి అక్రమ అరెస్టేనన్నారు. జైలు జీవితం గడిపిన జగన్ జైల్లో ఉంది ప్రజలను ఎలా మోసం చేయాలి, ఏవిధంగా అయినా సరే ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలి...టిడిపి నాయకులను ఏ విధంగా ఇబ్బంది పెట్టాలని...తనలాగే టిడిపి నాయకులను కూడా జైలు పాలు చేయాలని పక్కా ప్లాన్ రూపొందించుకొని ప్రస్తుతం అమలు చేస్తున్నారన్నారు. 2024లో చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తారు అని మద్దతు పలికిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కన్నా ధన్యవాదాలు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, బండారు వంశీకృష్ణ, నన్నపనేని ప్రభాకరరావు ఎద్దు సోంబాబు, తోట ప్రసాద్, యరసాని శ్రీరామమూర్తి, జాగర్లమూడి సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: గ్రామీణులు ఉచిత కంటి వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సర్వేంద్రియానా నయనం ప్రధానం అన్న ఆర్యోక్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ నేత్రాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. శిబిరంలో 322మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 115మందికి మందులు ఇచ్చారు. 207మందికి శుక్లాల ఆపరేషన్‌కు సిఫారసు చేశారు. డీవీసి మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి డాక్టర్ మన్మిత్‌సింగ్, డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ మేఘన, ఎగ్జిక్యూటివ్ బివి నాగబాబు పాల్గొన్నారు.



## సెల్‌టవర్ తొలగించాలని ఆందోళన

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: పట్టణంలోని 27,28వార్డులకు సంబంధించిన ప్రజలు జెండా చెట్టు వద్ద నిర్మించిన ప్రైవేటు కంపెనీకి చెందిన సెల్ టవర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. సెల్ టవర్ నిర్మాణం వల్ల తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఎక్కువమంది అనారోగ్యానికి సంబంధించిన వారు. ముసలివారు. వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్నవారు ఉన్నారని, సెల్ టవర్ తొలగించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకొన్న అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రజలను శాంతింపచేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిఐ హామీతో ఆందోళన విరమించారు.



## చంద్రబాబు విడుదల కోరుతూ మహిళల ర్యాలీ



పెదకూరపాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మాజీ సిఎం అక్రమంగా అరెస్ట్ చేశారని వారికి వెంటనే బెయిల్ ఇవ్వాలని నియోజకవర్గ తెలుగు మహిళామణులు భారీ ఎత్తులో పాల్గొని పురవీధుల్లో ప్లకార్డు లు పట్టుకొని నినాదాలు చేశారు. బాబుకు బెయిల్ జగన్‌కి జైలు అంటూ కార్డులు పట్టుకొని ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ఈ భారా ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్, ముంతాజ్, మహిళలు పాల్గొన్నారు.

### నేడు మట్టి గణేషుని ప్రతిమలు పంపిణీ



పెదకూరపాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : వినాయక చవితిని పురస్కరించుకొని పెదకూరపాడులో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ హితంగా మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణ హితముగా మట్టి ణపతితో వినాయక చవితి పండుగను జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత తెలియజేసే పండుగే వినాయకచవితి అన్నారు. భగవంతుని స్వరూపాలైన నేల, నీరు, చెట్టు, ప్రేమ విశిష్టతలను చవితి తెలియజేస్తుందని చెప్పారు. గాలి, నీరు, నేల కలుషితం కాకుండా నేల నుంచి మట్టిని సేకరించి సహజమైన విఘ్నేశ్వరుని ప్రతిమను తయారు చేసి పసుపు, కుంకుమ, పూలు వివిధ రకాల ఆకులతో అలంకరణ చేసి పూజలు చేస్తే అటు పర్యావరణాన్ని ఇటు పండుగను ఆస్వాదించిన వాళ్ళమవుతామని ఆయన పేర్కొన్నారు. మట్టి ప్రతిమలు (బొమ్మలు) పెదకూరపాడులోని సుబ్రహ్మణ్యేశ్వర మెడికల్స్, ఫ్యాన్సీ స్టోర్ వద్ద నిర్వాహకులు వై.నరేంద్రబాబు సహకారంతో ఉచితంగా సోమవారం ఉదయం 7 గంటల నుంచి ఇవ్వబడునని ఆయన వివరించారు.



### పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి:ఎస్ఐ

పెదకూరపాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : వినాయకచవితి పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీస్ వారి అనుమతి పొందాలని,పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్.ఐ. వెంకట్రావు తెలిపారు. మండపం వద్ద ప్రతి రోజు ఇద్దరు వ్యక్తులు పగలు, రాత్రి కాపలా ఉండే విధంగా, మండపం దగ్గర ఫైర్ ఫైటింగ్, మండపం దగ్గర సి.సి.కెమేరాల ఏర్పాటు, అలాగే మండపం దగ్గర పూజ కార యృక్రమం జరిగేటప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు.

### 140 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్న ఎస్పీ పల్నాడు టీం

అమరావతి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని ధరణికోటకు చెందిన దాములూరు వెంకటశివరావు అనే వ్యక్తి తెలంగాణ మద్యంను అక్రమంగా రవాణా చేస్తూ పవర్‌ప్లాంట్ ముత్తాయపాలెం సమీపంలో ఎస్పీ పల్నాడు స్పెషల్ టీంకు పట్టుపడ్డారు. వారిని పెదకూరపాడు ఎస్ఈబి స్టేషన్‌కు ఎస్పీ టీమ్ అప్పజెప్పారని ఎస్.ఐ. ఫణికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 140 లిక్కర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు : అనగాని

రేపల్లె, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రాజకీయ కుట్రలో భాగమేనని అనగాని సత్యప్రసాద్ అన్నారు. దీక్షా శిబిరంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అంతా పారిశ్రామిక ప్రాంతమంతా హైదరాబాద్‌లో ఉండిపోవటంతో ఆంధ్ర ప్రదేశ్ యువతను తీర్చిదిద్దా లని నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణా తరగతులను సీమెన్స్, డిజైన్‌టెక్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని స్కిల్‌డె వలప్‌మెంట్ శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆర్థిక కార్యదర్శి అజయ్‌కలాం క్యాబినెట్ తీర్మానంతో యువత భవిష్యత్తుకు పునాదులు వేసి అభివృద్ధి చేయటమే చంద్రబాబు చేసిన అవినీతా అని ప్రశ్నించారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటలి కుట్రలు లేవని ఆ సంస్థ ఎండి సుమన్ బోస్ పత్రికా ముఖంగా వెల్లడించారన్నారు. సుమారు 2.13లక్షల మంది శిక్షణ పొందగా 72వేల మంది వివిధ స్థాయిలలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు పొందారన్నారు. జగన్‌రెడ్డి సిఐడి అధికారులను తన ఇంట్లో పని మనుషులుగా మార్చి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పంతానిమురళీధర్‌రావు, గోగినేని వసూద, జీవి నాగేశ్వరరావు, వెనిగండ్ల సుబ్రమణ్యం, ధర్మతేజ, జీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



తెనాలి, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపే భగీరధ ప్రయత్నం చేస్తున్న ప్రదాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీలో పని చేయడం కార్యకర్తలు, నాయకులు గా తమకెంతో గర్వంగా ఉందని భారతదేశానికి విశ్వగురు స్థానం ప్రధాని మోదీజీ కృషితోనే సాధ్యమని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ అన్నారు. ప్రదాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్దానిక గోవర్దనస్వామి ఆలయంలో వీరహనుమాన్‌కు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరహనుమాన్ సన్నిధానంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.అనంతాచార్యులు, అన్నవరపు వేణు, దుడ్డుకూరి హనుమంతరావు, కుశాల్‌చంద్, శిఖా రవీంద్ర, కె.శ్రీనివాసరావు, తమిరిశ రఘు, రామాంజనేయులు, కిరణ్‌శర్మ, కాలిశెట్టి రమేష్‌బాబు, ముత్తే వీరరాఘవయ్య, పాల్గొన్నారు.

## విఘ్నగణపతి పూజకు సర్వం సిద్ధం

తెనాలి, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : వాతాపి గణపతిం భజే అంటూ భారతీయ సంప్రదాయంలో వినాయక చవితి పర్వదినానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో ఆదివారం పట్టణంలో గణపతి పూజకు అవసరమైన పత్రి, పూజా సామాగ్రి, పూలు, పళ్ళు, వివిధ రకాల ఫలవృక్ష పత్రాల విక్రయం జోరందు కుంది. పత్రి కొనుగోలు చేసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో కూడళ్ళకు చేరుకోవడం తో ప్రతి కూడలి జన సందోహంతో పండుగ ప్రాధాన్యతను చాటే విధంగా దర్శనమిచ్చింది. ఈ క్రమంలో పలు చోట్ల వివిధ సామాజిక సేవా సంస్థలు, ఆధ్యాత్మిక సేవా సంస్థలు పర్యాయరణ పరిరక్షణ దిశగా మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో మైత్రి వాలంటీర్స్ వెల్ఫేర్ సొసైటీ తెనాలి వారు 7వ విడత మట్టి వినాయక ప్రతిమల పంపిణీని బుర్రిపాలెం రోడ్డులోని లక్ష్మీసాయినాథ్ మెటల్స్ స్టోర్స్ సెంటర్‌లో పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులకు వేలాది మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసే కార్యచరణలో వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గం తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో దూపుగుంట్ల మణికంత, కాటూరి రవిచంద్ర, కొత్తపల్లి నాగరాజు, కొడాలి శ్రీనివాసరావు, మిత్ర మండలి పాల్గొన్నారు. అదే విధంగా కమీషన్ కొట్ల బజారులో రెడ్‌క్రాస్ తరపున ఉచిత మట్టి వినాయక ప్రతిమలను 1500మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యకర్తలు కెకెసి వంశీ, రెడ్‌క్రాస్ ఛైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి, హ్యాపీ హాస్పటల్ వైద్య నిపుణురాలు సామాజిక సేవకురాలు డాక్టర్ పావని ప్రియాంక, కుర్రా శ్రీను, కొణిజేటి మురళి, సరిత, కొణిజేటి రామారావు, చిరంజీవి, గణేష్, నాళం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### 9శాఖలతో అభివృద్ది చెందిన కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ

తెనాలి, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని చూరగొంటూ 2001లో తెనాలిలో ప్రారంభ మైన కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ నేడు తొమ్మిది బ్రాంచిలుగా విస్తరించి ఖాతాదారు లకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ డిపాజిట్ దారులకు మెరుగైన వడ్డీ అందజేస్తూ అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుందని సొసైటీ ఛైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో సొసైటీ 23వ వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు సొసైటీ అభివృద్ధి ప్రాధాన్యతను కమిటీ సభ్యులు అందిస్తున్న సహకారాన్ని వివరించారు. 2001లో తన సోదరుడు దావులూరి సోమశేఖరరావుచే స్థాపించబడిన కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ తెనాలితో పాటుగా నేడు తొమ్మిది బ్రాంచిలుగా విస్తరించి ఖాతాదారులకు నమ్మకమైన సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తూ అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. సమావేశానికి ముందుగా వెంకట లక్ష్మీదుర్గ నాట్య మండలి తెనాలి వారిచే దేవనర్తకి పద్యనాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం, వివిద బ్రాంచిల సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



## కాళికా వేషంలో అపరకాళిగా ప్రభాకర్ చిరస్మరణీయం




తెనాలి, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : కాళికా వేషదారణలో పట్టణానికి చెందిన కళాకారుడు ప్రభాకర్ అపరకాళిగా అభినయిస్తూ ఎంతో మంది మన్ననలు పొందిన మహోన్నత నటుడని పలువురు కళాకారులు ప్రభాకర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఆదివారం శ్రీవిజయలక్ష్మీ శ్రీనివాస నాట్య మండలి కార్యాలయంలో ఇటీవల స్వర్గస్తులైన సుప్రసిద్ధ కాళికా వేషదారి గోనుగుంట్ల ప్రభాకర్ సంస్మరణ సభను నిర్వహించారు. సంస్థ ఆర్గనైజర్ దీపాల సుబ్రమణ్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి మనస్సున్న కళాకారుడు ప్రభాకర్ అని కాళికా వేషంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చే క్రమంలో ప్రతి అభిమానికి అపరకాళిగా తన నృత్య భంగిమల ద్వారా అలరించిన ప్రభాకర్ భౌతికంగా లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. పులువురు కళాకారులు ఈ సందర్భంగా ప్రభాకర్ చిత్రపటం పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండలరావు, సీతారామయ్య, ఆర్ అండ్ బిరాజా, పందిటి సుబ్బాఆరవు, కె.విజయసారధిబాబు, ఆర్.సి.శేఖర్, ప్రేమ్‌కుమార్, లక్ష్మీతులసి, నాగమణి, పాతూరి సుబ్రమణ్యం, ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామికి తొలిసారిగా తిరుప్పావడ సేవ



తెనాలి, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త : తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎంతో ప్రాదాన్యతను సంతరించుకున్న తిరుప్పావడ సేవా కార్యక్రమాన్ని ఆదివారం తొలిసారిగా తెనాలి షరాఫ్ బజారులో వేంచేసియున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామికి వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా తిరుప్పావడ సేవ నిర్వహించారు. అర్చకస్వాములు ఆర్.వి.కిరణ్, శ్రీనివాసాచార్యులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.


## తెదేపా రిలేదీక్షలో పాల్గొన్న కొమ్మాలపాటి




పెదకూరపాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : నియోజకవర్గ టిడిపి మహిళ నాయకురాళ్ళతో మండల కేంద్రంలో 5వ రోజు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. శ్రీధర్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టను ఖండిస్తున్నామన్నారు. సిఎం తన సిబిసిఐడిలతో మాజీ సిఎంను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నూర్జహాన్, ముంతాజ్, లీలావతి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి

నరసరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతి ఘనంగా జరిగింది. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వబ్రాహ్మణులను ఉద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. సృష్టికి ముందే విరాట్




విశ్వకర్మ జన్మించారని కొనియాడారు. సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు. కమ్మరి, స ్వర్ణకార, శిల్ప, కంచరి తదితర వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేశారని తెలిపారు. విశ్వబ్రాహ్మణులు తమ వృత్తికి నైపుణ్యాన్ని, నూతనంగా వస్తున్న సాంకేతికను జోడించాలన్నారు. వేగంగా మారుతున్న కాలం, ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. అదే విధంగా విద్యలోనూ విశ్వబ్రాహ్మణులు రాణించాలన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డైరెక్టర్ గురవాచారి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, పి.పి.బుచ్చిదంతాచారి, సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలు చంద్రబాబుకు తోడుగా పోరాటం

నరసరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలు, రాజకీయ పార్టీలు టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు తోడుగా పోరాటం చేస్తున్నాయని నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం 5వ రోజు డాక్టర్ సెల్, లీగల్ సెల్ ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా రిలే దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు మాట్లాడారు. చంద్రబాబు అరెస్ట్‌తో ఉవ్వెత్తున ఆగ్రహ జ్వాలలు



వ్యక్తమవుతున్నాయన్నారు. నియంత పాలనకు ప్రజలు స్వస్తిపలికే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నాయకుడిని కాపాడుకునేందుకు ప్రాణత్యాగానికైనా ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కక్ష్యసాధింపుతో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఇరికించారని తెలిపారు. న్యాయం గెలుస్తుందని, త్వరలోనే చంద్రబాబు ఈ కేసు నుండి బయటకు వస్తారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్, కొల్లి బ్రహ్మయ్య, డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, లీగల్ సెల్ నాయకులు సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం

నరసరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో రొంపిచర్ల, గార్లపాడు, సంతగుడిపాడు, పట్టణంలోని 22వ వార్డుకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జిలానీ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయన్నారు. వైకాపా నుండి రాష్ట్రాన్ని రక్షించేందుకు తెలుగుదేశంతో పార్టీ కలిసి




ముందుకుపోతుందన్నారు. ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో పొత్తుతో ముందుకు వెళ్తామని ఇందుకు పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ స్పష్టమైన ప్రకటన చేయడం జరిగిందన్నారు. ఆయన నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తుందన్నారు. రెండు పార్టీలు కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తాయని తెలిపారు. జనసేన, టిడిపి, బిజెపిలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, షేక్.అష్రూఫ్, బెల్లంకొండ అనీల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వైకాపా అధ్యక్షునిగా తన్నీరు శ్రీనివాసరావు



నరసరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నరసరావుపేట మండల అధ్యక్షునిగా తన్నీరు శ్రీనివాసరావు నియమితులయ్యారు. కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఆయనకు నియామకపత్రాలు అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాకాని గ్రామానికి చెందిన మాజీ ఎంపిపిగా సేవలందించిన తన్నీరు శ్రీనివాసరావును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ నాయకులందరిని కలుపుకొని పోయి పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి

రొంపిచర్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : విద్యుత్‌శాఖ కార్యాలయ ఆవరణలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యుత్ ఉద్యోగుల నాయకులు బంగారయ్య, అంకారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషమన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విశ్వకర్మ జయంతి జరుగుతుందన్నారు. సిఎం జగన్ ఆదేశాల మేరకు స్ధానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలోనూ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామని ఈ సందర్భంగా నాయకులు బంగారయ్య, అంకారావులు తెలియజేశారు.

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం కళ్యాణమండపం కమిటీ ఆధ్వర్యంలో తయారుచేయించిన మట్టి వినాయక ప్రతిమలను మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు చేతులమీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతిఒక్కరూ పూజలో మట్టి వినాయక ప్రతిమలకే పూజలు నిర్వహించాలని కోరారు. ప్ర కళ్యాణమండపం



కార్యదర్శి పొట్టి శ్రీరాములు, సభ్యులు కే కృష్ణుడు, కె సతీష్, కె శ్రీనివాసరావు, రాజు, రాచుమల్లు సూర్యారావు, ఆలపాటికాలేషా, పెరుమాళ్ల సత్యనారాయణ, రావికింది లక్ష్మిశ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు పోలిశెట్టి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


### జనసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

యడ్లపాడు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో అదివారం నియోజకవర్గ జనసేన పార్టీ మరియు గ్రామ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోటరాజ రమేష్ పాల్గొని వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఉచితంగా కళ్ళజోళ్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వినాయకచవితి సంతోషాలను నింపాలి: మంత్రి రజనీ



చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదివారం తెలియచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి పండుగ మీలో మరింత ఆనందాన్ని తీసుకురావాలని, దు:ఖాలన్నింటిని పోగొట్టి, సంతోషాన్ని పెంచి, మనందరికి ఆ గణనాధుడు అనుగ్రహాన్ని ప్రసాదించాలని ప్రార్దిస్తున్నట్లు తెలియచేశారు.

## ఎస్పీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి



నరసరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో విరాట్ విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని భారతీయ శ్రామిక దినోత్సవంగా భావిస్తారని తెలిపారు. వాస్తు శిల్పిగా ఆయన అద్భుతమైన వ్యక్తి అని తెలిపారు. కృష్ణుడు పాలించిన ద్వారక నగరాన్ని పాండవుల కోసం ఇంద్రప్రస్త రాజ భవనంతో పాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేసి ఇచ్చారని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీలు కె.వి.మహేష్, చిన్నికృష్ణ, సి.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ గణనాధుని దీవెనలు ఉండాలి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: వినాయకచవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలతోపాటు, నియోజకవర్గ ప్రజలకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటిపుల్లారావు శనివారం శుబాకాంక్షలు తెలియచేశారు. వినాయకచవితిని ప్రజలంతా భక్తిశ్రద్దలతో ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. గణపతి నవరాత్రులను ప్రజలంతా శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేల జరుపుకోవాలని ఆయన కోరారు.

## వావిలాల గొప్ప నాయకుడు : మంత్రి అంబటి

సత్తెనపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : వావిలాల గొప్ప నాయకుడని, నిరాడంబర జీవితం ఆయనకే సాధ్యమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆయన మన ప్రాంతానికి చెందినవారు కావడం గర్వకారణమన్నారు. ఆదివారం వావిలాల 118వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అంబటి రాంబాబుతో పాటు మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, మిర్చియార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, పి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అనేక ప్రజా ఉద్యమాలకు ఆయన ఊపిరి పోశారని తెలిపారు. ఆంధ్రా గాంధీగా ఆయన పేరు గడించారని తెలిపారు. ఆయనలా నిజాయితీగా పని చేసే పరిస్థితి లేదన్నారు. నేటి తరానికి ఆయన స్పూర్తి అని తెలిపారు. ఎమ్మెల్యేగా సేవలందించి జాతీయస్థాయిలో సత్తెనపల్లికి విశేష కీర్తిని తీసుకువచ్చారని తెలియజేశారు. కార్యక్రమంలో వావిలాల మనుమడు సోడేకర్, చల్లంచర్ల సాంబశివరావు, ఏఎంసి ఛైర్మన్ పెండెం బాబూరావు, సత్యం, లీలావతి, కమిషనర్ షమ్మీ, మౌలాలి, శ్రీనివాసరావు, కళ్ళం విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

### కార్యకర్త మృతికి కన్నా సంతాపం



సత్తెనపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పట్టణంలోని వడ్డవల్లికి చెందిన తెలుగుదేశంపార్టీకి చెందిన క్రియాశీలక కార్యకర్త తాళ్ళూరి రమణయ్య మృతిపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సంతాపం తెలియజేశారు. ఆదివారం రమణయ్య గృహానికి వెళ్ళి రమణయ్య భౌతికకాయానికి కన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎల్లినేడి శ్రీనివాస్, నాగరాజు, అబ్రహం, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**అనుబంధ కమిటీలతో సమావేశం:** నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను ఖండిస్తూ పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో ఆదివారం కన్నా లక్ష్మీనారాయణ సమావేశం నిర్వహించారు. రిలే నిరాహారదీక్షల్లో పాల్గొనేందుకు అనుబంధ కమిటీలు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిసిఐ ఏపి చార్టర్ జాయింట్ సెక్రటరీగా చెన్నకేశవ



సత్తెనపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా ఏపి చార్టర్ జాయింట్ సెక్రటరీగా సత్తెనపల్లికి చెందిన వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు నియమింపబడ్డారు. జాతీయ ఉపాధ్యక్షులుగా డాక్టర్ చదలవాడ హరిబాబు ఆయన నియామకాన్ని తెలియజేశారు. జైపూర్‌నగరంలో జరిగిన సదస్సులో నియామకం జరిగింది. నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను చెన్నకేశవకు అందజేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల సిసిఐ జె.అజయ్‌కుమార్, ఎ.మారుతీవరప్రసాద్, వేణుగోపాల్, శ్రీనివాస్, రామకృష్ణ, రామారావు, శ్రీనివాసరావు, నాగబ్రహ్మాచారి, అమర్నాధ్, కళాకారులు పాల్గొన్నారు.

### ఘనంగా విశ్వకర్మ జయంతి



సత్తెనపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్‌జిఓ సెంటర్‌లో ఆదివారం పెరియార్ 144వ జయంతి, విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ పెరియార్ రామస్వామి ఆత్మగౌరవం, మహిళల హక్కులు, కుల నిర్మూలనపై మాట్లాడారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో బ్రాహ్మణేతర ప్రజల దోపిడిని అరికట్టారని తెలిపారు. విశ్వకర్మ ప్రపంచానికి అసలైన సృష్టికర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ, విజయ్‌కుమార్, దస్తగిరి, షరీఫ్, అమర్నాధ్, శ్రీనివాస్, చిలకా శ్రీనివాస్, గుంటూరు గోవింద్, గొట్టం వెంకటేష్ పాల్గొన్నారు.

### చంద్రబాబునాయుడు క్షేమం కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు



క్రోసూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు క్షేమం కోరుతూ స్ధానిక చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో చల్లా ఆదెయ్య, దుద్దుల యోహాను, విజయపాల్, బి.బుల్లెయ్య, యర్రశ్రీను, రాంబాబు, విస్‌బాబు, మరియదాసు, కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను అందరూ ఖండిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## రాష్ట్రపతి పాలనే శరణ్యం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను దారికి తేవడానికి రాష్ట్రపతిపాలనే శరణ్యం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి చరిత్రలో చూడని అరాచకం చేస్తున్న జగన్‌కు వచ్చే ఎన్నికల తర్వాత జైలే గతిఅని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో తెలుగుజాతి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రపంచవ్యాప్తంగా స్వచ్ఛందంగా పెద్దఎత్తున ఉద్యమిస్తున్నారని ప్రత్తిపాటితెలిపారు. చంద్రబాబు అరెస్ట్ దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని మేలుకొలుపుతుందని, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తారాస్ధాయికి



చేరాయని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో చేస్తున్న రిలేనిరాహరదీక్షలు ఆదివారానికి 5వరోజుకు చేరాయి. ఈ నిరాహరదీక్షలో టిడిపి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంస్ధ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన నాయకులు తోట రామాంజనేయులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఏ తప్పుచేయని చంద్రబాబుపై కుట్రపూరితంగా దొంగకేసు పెట్టి జైలులో నిర్బంధించారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా మహిళాలోకం మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపైకి వస్తున్నా జగన్‌లో ఎక్కడా చలనం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం స్పందించకపోతే తెలుగుజాతి మొత్తం అనుమానించాల్సి ఉంటుందన్నారు. వైసిపి అరాచకాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రపతి పాలనలో, కేంద్ర బలగాలతో రాష్ట్రంలో ఎన్నికలుజరపాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేస్తున్నారని గోనుగుంట్ల కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగా అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్ట్‌తో రాష్ట్రంలో ప్రతిఒక్కరూ బాధపడుతున్నారని రానున్న రోజులలో వైసిపి నాయకులుభారీమూల్యం చెల్లించుకోవలసి వస్తుందని గోనుగుంట్ల హెచ్చరించారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ ప్రార్ధనలు

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధి, ప్రజల క్షేమాన్ని కోరే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు త్వరగా జైలునుంచి విడుదల కావాలని కోరుతూ ఆదివారంశాంతినిలయం చర్చిలో ప్రత్తిపాటి, ఫాదర్ క్రిష్టఫర్ ప్రత్యేక ప్రార్దనలు చేశారు. ఈ సందర్బంగా ఫాదర్ క్రిష్టఫర్ చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని ప్రార్దనలు చేశారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తప్పుతెలుసుకొని చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని ప్రత్తిపాటి



డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రార్దన చేశారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టిగణపతి ప్రతిమలు పంపిణీ

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిఆర్‌కాలనీలో ఉన్న పార్కునందు ఆదివారం పర్యావరణ పరిరక్షణకోసంమట్టిగణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ జిల్లా 315 చైర్మన్ కోలా విజయలక్ష్మి, ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మారెళ్ల ఇందిర, రాయని హరిత, క్లబ్ సభ్యులు నాగరాజకుమారి, అనంతలక్ష్మి, విజయలక్ష్మి, తులసి, రాధా, రోటరిసభ్యులు భాస్కర్‌రెడ్డి, మానం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్ పోటీలకు ఎయంజి విద్యార్ధుల ఎంపిక

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: పట్టణంలోని ఎయంజి పాఠశాలలో చదువుతున్న విద్యార్దులు ఈనెల 20వతేదీనుంచి 23వ తేదీవరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో జరగనున్న రాష్ట్ర అంతర్‌జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో 200మీటర్ల పరుగుపందెంలో శ్రీలత, డిస్కస్‌త్రోలో కళ్యాణి, 3వేల మీటర్ల నడకలోప్రణిత, 400మీటర్లు రన్నింగ్‌లో సత్యఅరవింద్, 800



మీటర్లు రన్నింగ్‌లో పాల్‌రాజ్, 3వేల మీటర్లు, 400మీటర్లు రన్నింగ్‌లో ప్రావీణ్, డిస్కస్‌త్రోలో పెడి పాల్, హ్యామర్‌త్రోలో వీరేంద్రలు ఎంపికఅయ్యారు. కాగా వీరందరిని ఆదివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంతో ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎయంజి సిఎఐ మాశిలామణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు, రాజేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్దులను అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో మోడీ పుట్టినరోజు వేడుకలు

చిలకలూరిపేటటౌన్,సెప్టెంబర్17,ప్రభాతవార్త: బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ 74వ పుట్టినరోజు వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా బిజెపి అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు పాల్గొన్నారు. దీనిని పురస్కరించుకొని పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. 6వ వార్డునందు సేవా వారోత్సవాలు, విశ్వ యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా 14రకాల చేతివృత్తులవారికి మొదటి విడతగా లక్షరూపాయిలు 5శాతం వడ్డీతో ఇస్తారని జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, జిల్లా సంయోజిక్ రవిశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని హనుమంతురావు, జిల్లా ఓబిసి అధ్యక్షులు న్నపురెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా ఓబిసి మోర్చా ప్రధానకార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, బిజెపి నాయకుడు నెల్లూరి ఈశ్వర రంజిత్ ప్రసంగించారు.



### పేకాట ఆడుతున్న 4గురు అరెస్ట్

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: మండలంలోని బొప్పూడి పొలాలలో పేకాట ఆడుతున్న యువకులపై ఆదివారం మద్యాహ్నం రూరల్ ఎస్ఐ ఎస్ రాజేష్ తన సిబ్బందితో కలసి ఆకస్మిక దాడీచేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 4గురు యువకులను ఆదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రూ3,500 నగదు స్వాధినం చేసుకున్నారు.వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కోడిపందాల నిర్వాహకుల అరెస్ట్ - 4పందెం కోళ్లు, రూ12,520 నగదు స్వాధీనం

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నం శివారు ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తున్న 8మందిని ఆదివారం పట్టణ ఎస్ఐ మోహన్ తనసిబ్బందితో కలసి ఆకస్మిక దాడిచేసి పట్టుకున్నారు. వారి వద్దనుంచి 4 పందెంకోళ్లు, రూ12,520 నగదును స్వాధినం చేసుకున్నారు. వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ మోహన్ తెలిపారు.

## వైసిపి పట్టణ క్లస్టర్2 అధ్యక్షుడిగా విడదల కమలేంద్ర నియామకం

చిలకలూరిపేట,సెప్టెంబర్17,ప్రభాతవార్త: వైసిపి పట్టణ క్లస్టర్2 అధ్యక్షుడిగా విడదల కమలేంద్రను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు నియమించారు. కాగా ఆదివారం విడదల కమలేంద్ర మంత్రి విడదల రజినిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా ఇప్పటివరకు పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తున్న పఠాన్ తలహాఖాన్‌ను క్లస్టర్1 అధ్యక్షుడిగా నియమించారు.



## గ్రామాల్లో గణపతి నవరాత్రుల సందడి

యడ్లపాడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : గణపతి నవరాత్రుల సందడి గ్రామాలలో ప్రారంభం అయింది. ఇప్పటికే ఏర్పాటు చేయదలచిన ప్రాంతాలను గుర్తించి ఎవరికివారు అధునాతన పద్ధతిలో వర్షం వచ్చినా గణనాధులు తడవకుండా పాలిధిన్ పేపర్లతో కట్టుదిట్టమైనవిధంగా ఏర్పాటుచేస్తున్నారు. సోమవారం గణపతి మహోత్సవాలకు సిద్దంగా ఇప్పటికే పలు గ్రామాలలో పందిర్లు పూర్తిచేసి వారికి



కావలసిన సైజు అడుగులలో విగ్రహాల కొనుగోలు కార్యక్రమం నిర్వహించుతున్నారు. వీరి సందడిని బట్టే అమ్మకందారులు విగ్రహాల ధరలు కూడా భారీగానే పలుకుతున్నారని అంటున్నారు కొనుగోలుదారులు. ఎంతున్నా తప్పనిసరిగా ఏర్పాటుకు సిద్దపడ్డారు కాబట్టి వారికితగిన విధంగా విగ్రహాలను ఎంచుకొని ఉదయం నుండి గ్రామాలకు తరలించుతున్నారు. అదివారం రాత్రికి పూర్తిస్ధాయిలో విగ్రహాల ఏర్పాటుచేశారు.







గుంటూరు సిటీలో చవితి కోలాహలం: గణేష్ విగ్రహాల స్టాల్స్ వద్ద నగర వాసులు, వ్యాపారులు (గుంటూరు క్రైమ్-ప్రభాతవార్త)

## వినాయకుని మట్టి ప్రతిమల పంపిణీ

మంగళగిరి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : బీసీ సంక్షేమ సంఘం,వస్త్రకళ షాపింగ్ మాల సంయుక్తాధ్వర్యంలో మంగళగిరి మెయిన్‌బజార్‌లో ఉచితంగా వినాయకుని మట్టి ప్రతిమలను పంపిణీచేశారు.కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాండ్రు కమల,జిల్లా అధ్యక్షులు పారేపలి మహేష్,ఈసీ మెంబర్ శివరామ్ బాబాజీ,జిల్లా మహిళా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతిగౌడ్,వస్త్ర కళా షాపింగ్‌మాల్ అధినేత తిరువీదుల కిరణ్,యువజన అధ్యక్షులు ఆలా శివాజీ,ఎనుముల నరసింహారావు,ఆలా సాంబయ్య,మాదు నాగదుర్గ,మాదు వెంకటేశ వ్వరరావు,గొడ్డెలగల జయలక్ష్మీ,దానబోయిన సునీత అవ్వారు,సుబ్బారావు,వస్త్ర కళా షాపింగ్‌మాల సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేశారు.



## పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లుని ప్రవేశపెట్టాలి

మంగళగిరి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లుని ప్రవేశపెట్టాలని ఏపి రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాంద్రు కమల డిమాండ్‌చేశారు.రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లుని ప్రవేశపెట్టనున్నారని ఈ మహిళా బిల్లులో తప్పనసరిగా ఓబిసి వాటా కింద 33శాతం మహిళలకు రిజర్వేషన్ కేటాయించాలని కాంద్రు కమల డిమాండ్ చేశారు.25 సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఇప్పటివరకు ఆమోదానికి నోచుకోలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతిగౌడ్ నియోజకవర్గజాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ నియోజకవర్గం యువజన అధ్యక్షుల ఆలా శివాజీ పట్టన ప్రధాన కార్యదర్శి ఎనుముల నరసింహారావు,దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ పట్టణ అధ్యక్షురాలు బిట్రా ఈశ్వరీ గొడ్డెలగల జయలక్ష్మీ దానబోయిన సునీత వెంకటేశ్వరమ్మ, వరలక్ష్మీ,శాంతకుమారి,జయలక్ష్మీ,సుబ్బారావు,చొప్పవరకు గోపి నల్లబోతుల సుబ్బారావు,తాడిబోయిన చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలు దోహదం

నరసరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలు దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వాసవి క్లబ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పాండురంగస్వామి దేవాలయంలో 1611 మట్టి వినాయకుని విగ్రహాలు, ప్రతిమలు, వ్రత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ వాసవిక్లబ్ ఫ్యామిలీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వారు కొనియాడారు. ముఖ్యంగా వినాయకచవితి సందర్భంగా అనేక రసాయనాలతో హాని కలిగించే వస్తువులతో వినాయక విగ్రహాల తయారీ ఎంతో ప్రమాదకరమన్నారు. భక్తులలో మట్టి వినాయక ప్రతిమల పట్ల అవగాహన, ప్రచారం నిర్వహించడం సంతోషమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో పాటు పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, చేగు వెంకటేశ్వరరావు, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: పట్టణంలోని షరాఫ్ బజారులో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు మాట్లాడుతూ మానవాళికి మంచి సందేశాన్నిచ్చి, మానవులు చేసే ప్రతి పనికి తానున్నానని ధైర్యాన్నిచ్చిన విశ్వ భగవానుడే విశ్వకర్మ అని చెప్పారు. స్వర్ణకారుల అసోసియేషన్ సభ్యుడు సాంతెన బ్రహ్మం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత దాన, ధర్మాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగించాలని విశ్వకర్మ సూచించారన్నారు. విశ్వభగవానుడి సూచనలను ఆచరిస్తూ, సమాజానికి మంచి జరిగే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. తొలుత విశ్వకర్మకు వివిధ రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబూసాహెబ్, వెదురుపర్తి లక్ష్మణమూర్తి, షేక్ బాబ్జి, గొల్తి మురళి, చల్లపల్లి ప్రకాశరావు, వెదురుపర్తి రాజారావు, షేక్ బాజిబాబు, చందు శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచం మెచ్చిన నేత నరేంద్రమోడీ

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: ప్రపంచం మెచ్చిన నేత మన ప్రధానమంత్రి నరే ంద్రమోడి అని బిజెపి జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. దేశాభివృద్ధి ఒక్క బిజెపి వల్లే సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని, మోడి పాలనలో దేశంలో స్వర్ణయుగ పాలన సాగాలని స్వామివారిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తన్నీరు శివరామకృష్ణ, భట్టిప్రోలు రామకృష్ణ, గోవాడ వెంకటకృష్ణారావు, వడ్రాణం ఉదయ్ రామ్, తోట జనార్ధనరావు, గందు శ్రీనివాసరావు పవన్ తదితరులు పాల్గొన్నారు.



## షాదీఖానా నిర్మాణానికి నిధులు కేటాయించాలి

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: పట్టణంలోని 25వ వార్డు ఎపిజె అబ్దుల్ కలాం రోడ్డులోని షాదీఖానా నిర్మాణానికి నిదులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి, మైనార్టీశాఖామంత్రి షేక్ అంజాద్ బాషాకు అంజుమన్ కమిటి సభ్యులు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇప్పుడున్న జనాభాకు ప్రస్తుతం ఉన్న ఖబరస్తాన్(స్మశానవాటిక) సరిపోవడం లేదని, మరొక ఖబరస్థాన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), షేక్ మొహ్మద్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శక పాలన అందిస్తున్న ఘనత జగన్‌దే

-రూ.60లక్షల నిధులతో నిర్మించిన షాదీఖానా ప్రారంభం

-ఉప ముఖ్యమంత్రి షేక్ బెపారి అంజాద్ బాషా

పొన్నూరు, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తోన్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిదేనని ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ వ్యవహారాల శాఖామాత్యులు షేక్ బెపారి అంజాద్ బాషా అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి గ్రామంలో రూ.60లక్షల అంచనా విలువతో నిర్మించిన వైఎస్సార్ షాదీఖానాను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ బెపారి అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని నేను విన్నాను, నేను చూశాను, నేను ఉన్నాను అని హామీ ఇచ్చిన విధంగా మ్యానిపెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా, ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మ్యానిపెస్టోను బైబిల్, భగవద్గీత, ఖురాన్‌గా భావించి



ఇప్పటికే 95శాతం హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. మైనార్టీల స్థితి గతులను మార్చి అభివృద్ధి చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక అడుగు ముందుకేసి నాలుగుశాతం రిజర్వేషన్ అమలు చేసి మైనార్టీలకు చెందిన విద్యార్థులు డాక్టర్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత చదువులు చదివే అవకాశం కల్పించి మేలు చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకేసి మైనార్టీలను రాజకీయంగా అభివృద్ధి చేయాలని అన్ని రకాల పదువుల్లో నియమిస్తున్నారన్నారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కిలారి రోశయ్య దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చేస్తారన్నారు. శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే అభివృద్ధి, పరిపాలన చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను, సంక్షేమానికి ప్రజల ముంగిటకే అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పేద కుటుంబాలకు విద్య, వైద్యం భారం కాకూడదని నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌళిక సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నారని, ప్రతి గ్రామంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన సేవలను అందిస్తున్నారన్నారు. వక్ఫ్‌బోర్డు మెంబర్ సయ్యద్ సుబాని, వడ్లమూడి సర్పంచి మోరంపూడి అనితారాణి, ఎంపిటీసి షేక్ నిరీషా బేగం, ఉప సర్పంచి అహ్మద్, చేబ్రోలు, పెదకాకాని మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లీం మత పెద్దలు, ముస్లీంలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మేము సైతం.. రిలే దీక్ష

తెనాలి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : చంద్రబాబుకు తోడుగా నేను సైతం అంటూ ఒక నియంతపై చేస్తున్న పోరాటానికి ప్రజల నుండి అనూహ్యమద్దతు లభిస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం బాబు కోసం నేను సైతం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న అనూహ్య పరిణామాలను వివరించారు. అధికార పార్టీ నాయకులు అనుసరించే దుర్మార్గపు పోడకను ప్రజలు గుర్తిస్తున్నారని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ క్రమంలో పట్టణంలోని పలువురు డాక్టర్లు, జనసేన పార్టీ నాయకులు తమ మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. అదే విధంగా సాయంత్రం సాయిబాబా గుడి నుండి టౌన్ చర్చి వరకు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకుల ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కడిగిన ముత్యంలా రావాలని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అనూహ్య రీతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కొల్లూరు లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

కొల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : మండల కేంద్రంలో కొల్లూరులో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండి త్వరగా విడుదల అవ్వాలని లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్‌ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు.



## 'చంద్రబాబు అరెస్టు అన్యాయం'

వినుకొండ,సెప్టెంబర్17,ప్రభాతవార్త: తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ జిల్లా తెదేపాఅధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి ఆధ్వర్యంలో మహిళలు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. కారంపూడి రోడ్డులోని కాల్వకట్ట వద్ద నుంచి ఆర్టిసి బస్టాండ్ సెంటర్, స్తూపం సెంటర్ మీదుగా నర్సరావుపేట రోడ్డులోని అరుణాధియేటర్ వద్ద దీక్షా శిబిరం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఎన్టీఆర్





విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లీలావతి మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం అన్యాయం అక్రమం అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పిటిసిలు పారా హైమావతి, మురుగుల ఆదెమ్మ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సమీరాఖాన్, మన్నెం ఆదిలక్ష్మి , చౌడమ్మ , బొట్లగుంట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా వృత్తి కార్మికులకు బిజెపి ఆధ్వర్యంలో సత్కారం

తెనాలి, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : సమాజంలో అనేక వృత్తులను అనుసరించి జీవనాన్ని సాగించే కార్మికులకు విశ్వకర్మ ఆదిగురువు అని ఆ మహనీయుని జయంతి వేళ వృత్తి కార్మికులను గౌరవించుకోవాల్సిన ప్రాధాన్యత ఎంతైనా ఉందని పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు అడుసుమల్లి సుధాకర్ అన్నారు. ఆదివారం స్థానిక శివాజీచౌక్‌లో బిజెపి మాజీ నాయకుల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవ వేడుకలను, విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు అడుసుమల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వడ్రంగి వృత్తిలో జీవితాన్ని సార్ధకం చేసుకున్న ఇద్దరు కార్మికులను సత్కరించారు. అదే విధంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ బిజెపి నాయకులు అడపా సంపత్‌రాయుడు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని దశదిశలా సాటే విధంగా జీ 20సమావేశాల్లో తమ ప్రతిభను చాటుకున్న ప్రధాని నరేంద్రమోదీ సుదీర్ఘకాలం పరిపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగిస్తూ భారతదేశానికి మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అడుసుమల్లి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు వృత్తి కార్మికులను విశ్వకర్మ జయంతి వేళ సత్కరించుకునే సాంప్రదాయానికి ప్రధాని మోదీ ఆలోచనలు తెరతీశాయన్నారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా ఎంతో మంది కార్మికులకు ప్రయోజనకరమైన పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డి.హనుమంతరావు, దారా సాయిగుప్తా, టి.వెంటేశ్వరరావు, చంటి, లింగాల రామారావు, యఙ్జంశెట్టి హనుమంతరావు, అంబటి మారుతీ, పలువురు బిజెపి సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొనగా మోదీ జన్మదినోత్సవం సందర్భంగా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.



## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం: పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి

తెనాలి, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త : మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే వారిలో మనకూ ఒక స్థానం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ వినాయక చవితి పర్వదినాన్ని మట్టి వినాయక ప్రతిమలతో జరుపుకోవాలని డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆద్వర్యంలో తెనాలి పట్టణంలో వివిధ కూడళ్ళల్లో ఆదివారం మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక శివాజీచౌక్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగువారి పండుగల్లో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న గణపతి నవరాత్రోత్సవాలను ప్రతి ఇంటా జరుపుకోవడం ప్రధమ గణపతిగా, విఘ్నగణపతిగా ప్రతి ఇంటా వినాయక చవితి జరుపుకునే భక్తులు మట్టి వినాయక ప్రతిమలను పూజలో ప్రతిష్టించి గణపతి పూజను జరుపుకోవాలని డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అన్నారు. కాగా పట్టణంలో గంగానమ్మపేటలోని ఎంఎం జ్యూయలర్స్ సెంటర్‌లో, చిట్టి ఆంజనేయస్వామి గుడి సెంటర్‌లో, ఐతానగర్‌లో ఎల్‌జి జ్యూయలర్స్ సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు పావులూరి రాంబాబు, సత్యనారాయణ, చేతన్‌రాజ్ కొఠారి, జగదీశ్వరాంబ, అర్జున్, జి.వి.నారాయణ, పాటిబండ్ల రామకృష్ణ, నల్లూరి వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, బి,మురళీకృష్ణ, కుర్రా శ్రీనివాసరావు, రవీంద్ర, అన్నం పిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ కౌశల్ యోజన్ పథకంతో బీసీ కులాలు, చేతివృత్తుల అభ్యున్నతి

వినుకొండ,సెప్టెంబర్17, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు, సృష్టికర్త విశ్వకర్మ జయంతి వేడుకలు పట్టణ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి పేదలకు అన్నదానం చేశారు. నియోజకవర్గ ఇంచార్జి యార్లగడ్డ లెనిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు



మాట్లాడుతూ బీసీ కులాలు, చేతివృత్తుల అభ్యున్నతి కోసం ప్రధాని విశ్వకర్మ కౌశల్ యోజన్ అనే పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంభన సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేసు లక్ష్మి నారాయణ, సుజాత, ప్రవీణ, తులసిబాబు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు కోసం ప్రత్యేక పూజలను ఆదివారం నిర్వహించారు. నరసరావుపేట రూరల్ మండలంలోని ఇస్సపాలెం



గ్రామంలో మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రత్యేక హోమంలో సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవ్వాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సులతో, అమ్మవారి దీవెనలతో ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవీన భారతావని రూపశిల్పి నరేంద్ర మోడీ

## 73వ యేట అడుగిడిన ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ 73వ వసంతం లోకి అడుగుపెట్టారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునుంచి కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు అందరూ ఈసందర్భంగా ప్రధానిమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతాపార్టీ సేవా పఖ్వారా కార్యక్రమాన్ని అక్టోబరు రెండవ తేదీవరకూ అమలుచేస్తోంది. సమాజంలోని విభిన్న వర్గాలను కలుసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమం జరుగుతుంది. అంతేకాకుండా పుట్టినరోజు సందర్భంగా ప్రధానిమోడీ చేతులమీదుగానే విశ్వకర్మయోజన పథకాన్ని 13 వేల కోట్లతోప్రారంభించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ ప్రధానిమోడీ భారత్‌కు కొత్తతరహా గుర్తింపు తెచ్చారని, ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు.నవీన భారతావని రూపశిల్పి ప్రధానిమోడీ అని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. దేశప్రాచీన సంస్కృతిని అనుసరించి ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు వేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. పార్టీపరంగా కానీ, ప్రభుత్వపరంగా అయినా కూడా మోడీని స్ఫూర్తిగా తీసుకునే ముందుకు వెళతామని ఆయనఅన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా కూడా ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత సంస్కృతిని ప్రపంచవేదికపై ఇనుమడింపచేసారన్నారు. అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ భావితరాలకు స్ఫూర్తినిస్తారన్నారు. బిజెపి అంత్యోదయ లక్ష్యం ఇపుడు ప్రతి గ్రామానికిచేరుకుందని,సమాజంలోని ప్రతి వర్గానికి చేరిందని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ నవీనభారత శిల్పి అని అన్నారు. అంకిత భావం, భవిష్యత్తుపై దూరదృష్టి కలిగిన వ్యక్తివల్లనే అభివృద్ధిచెందిన భారత్‌గా మారుతున్నదన్నారు. వన్ ఇండియా బెస్ట్‌ఇండియా అంటే ప్రధానిమోడీ అని తెలిపారు. భారత అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని మరింత ఆరోగ్యప్రదాతగా ఆయన జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

విశ్వకర్మ జయంతి కూడా ఆదివారం రోజురావడంతో ప్రధాన మోడీ జన్మదినం కూడా ఆది వారమే వచ్చింది. చేతివృత్తుల కళాకారులకోసం రూపొం దించిన ఈస్కీం తొలిదశలోనే 13వేల కోట్లతో ప్రారం భించారు.అలాగే ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ప్రపంచంలోనే అతిపెఒద్ద ఐఐసిసిని ప్రారంభించారు. ఈ సెంటర్‌కు యశోభూమి అని పేరుపెట్టారు. అలాగే ఢిల్లీ ఎయిర్ పోర్టుమెట్రో ఎక్స్‌ప్రెస్‌లైన్‌ను ద్వారకా సెక్టార్‌నుంచి కొత్తగా నిర్మించిన ద్వారకా సెక్టార్ 25 స్టేషన్ కారిడార్‌ను ఆయన ప్రారంభించారు.



## ఇటలీ టోరినోలో కూలిన యుద్ధవిమానం

**రోమ్, సెప్టెంబరు 17:** ఇటలీలో అనూహ్య ప్రమాదం జరిగింది. టోరినోలో మిలిటరీ శిక్షణ విన్యాసాల్లో పాల్గొన్న ఒక యుద్ధవిమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలింది. ఈక్రమంలో రోడ్డుపై దూసుకెళ్లిన ఆ జెట్ అక్కడున్న ఒకారుని ఢీకొనడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న ఐదేళ్ల బాలిక మృతిచెందింది. ప్రమాదానికి క్షణాలముందు యుద్ధవిమానంలోని పైలట్ పారాషూట్ సాయంతో బయటకు వచ్చాడు. ఈ ఘటనకుసంబంధించిన వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌అవుతోంది. గాల్లో ఒకపక్షుల గుంపు యుద్ధవిమానాన్ని ఢీకొట్టి దాని ఇంజిన్‌లోనికి ప్రవేశించడం, ఇంజిన్ వైఫల్యానికి దారితీసి ఉండవచ్చని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ఈ ఘటనలో కారులోని ఐదేళ్లబాలిక మృతిచెందగా ఆమె తొమ్మిదేళ్ల సోదరుడికి తీవ్ర గాయాలయ్యాయి. వారి తల్లి తండ్రులు పైలట్‌ప్రాణాపాయంనుంచి బయటపడ్డారు. ఇదొక భయంకర విషాద ఘటనని ఇటలీఉపప్రధానమంత్రి మాటియోసాల్విని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతురాలికుటుంబానికి రక్షణమంత్రి గైడోక్రో సెట్టో సంతాపం ప్రకటించారు.




## లంచం తీసుకుంటూ పట్టుబడిన బ్రిడ్జిరూఫ్ కంపెనీ అధికారి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఏడుగురు వ్యక్తులను అవినీతికి పాల్పడ్డారన్న అభియోగాలపై అరెస్టులుచేసింది. ప్రభుత్వరంగ సంస్థ బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ఇండియా సంసన తకార్యనిర్వాహక కార్యదర్శి కూడా వీరిలో ఉన్నారు. 20 లక్షలరూపాయల అవినీతికేసులో ఈ అరెస్టులుచేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు టెండరు కేటాయింపునకు సంబంధించి గుజరాత్ కేంద్రంగా ఉన్న సంస్థకు అప్పగించేందుకు 20 లక్షలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. కార్యనిర్వాహక కార్యదర్శి అశీష్ రజ్దాన్, ఒకప్రైవేటు కంపెనీ యజమాని హేతల్‌కుమార్; రవిచంద్ర రాజ్యగురులను కూడా అరెస్టులు చేసింది. అంతేకాకుండా వీరి ఇళ్లు ఆఫీసులపై కోల్‌కత్తా, ఢిల్లీ, నోయిడా, ముంబయి, నాగ్ పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లలో ఏకకాలంలో సోదాలునిర్వహించి 19.96 లక్షల అవినీతి సొమ్మును స్వాధీనంచేసుకుంది. అలాగే రో 26.60 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకుంది. ఈ సొమ్ము బ్రిడ్జిరూఫ్ కంపెనీ సీఎండి కోసం ఆయన కార్యదర్శి తీసుకున్నట్లు తేలింది. లంచం తీసుకుంటున్న సమయంలోనే కార్యదర్శితోపాటు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను కూడా స్పాట్‌లోనే పట్టుకున్నారు.

## నేను ఎన్నికైతే.. హెచ్1బివీసా వ్యవస్థ రద్దుచేస్తా: వివేక్ రామస్వామి




**న్యూయార్క్, సెప్టెంబరు 17:** అమెరికాలో పనిచేసే ఐటి ఉద్యోగులకు ఆదేశం ఇచ్చే ప్రత్యేకవీసాలు హెచ్‌వన్‌బీ వీసాలు. ఇప్పటివరకూ ప్రతి ఏటా ఇస్తున్న హెచ్‌వన్‌బి వీసాలు సరిపోవడంలేదని వాటిసంఖ్యను పెంచాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉన్నా వీలు కావడంలేదు. ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్‌రామస్వామి సంచలన వ్యాఖ్యలుచేసారు. తాను అధికారంలోకి వస్తే హెచ్‌వన్‌బి వీసాలకు స్వస్తిచెపుతానని ప్రకటించారు. దీనితో హెచ్‌వన్‌బీ వీసాలపై ఆధారపడే భారతీయుల్లో కొత్త ఆందోళన మొదలయింది. రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్నవారిలో భారత సంతతికి చెందిన ఇద్దరు వ్యక్తులున్నారు. ఒకరు వివేక్ రామస్వామి కాగా మరొకరు నిక్కీ హేలీ. అయితే వివేక్‌రామస్వామి తన డిబేట్లు, ఇంటర్వ్యూలలో సంచలన కామెంట్లు అధికారంలోకి వచ్చాచక చేసే పనులగురించి సంచలనాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పలుపర్యాయాలు పొగిడిన వివేక్‌రామస్వామి తాను అధ్యక్షుడయితే 2020లో అమెరికాక్యపిటల్‌హిల్ భవనంపై దాడులకు పాల్పడిన ట్రంప్ మద్దతుదారులందరికీ క్షమాబిక్ష పెడతానని ప్రకటించారు. దీనితోపాటు తాజాగా 16 లక్షలమందికిపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తానని, ఎఫ్‌బిఐ సహా వివిధ సంస్థలను రద్దుచేస్తానని ప్రకటించారు. ఇపుడు తాజాగా హెచ్1బి వీసాలను రద్దుచేస్తానని ప్రకటించి సంచలనం సృష్టించారు. భారతీయులకే హెచ్‌వన్‌బీ వీసాలు అత్యధిక ఉపయోగంగా ఉన్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే వీసా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తానన్నారు. హెచ్‌వన్‌బీ వీసాల వ్యవస్థను రద్దుచేయాలనిచ ఊస్తున్నట్లు తెలిపారు. హెచ్‌వన్‌బీ వీసామీద అమెరికాకువెళ్లిన వివేక్‌రామస్వామి ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఆశ్చర్యం కలిగించంది. వివేక్ 29 సార్లు హెచ్‌వన్‌బీ బీసాను ఉపయోగించారు. ఇక వీసా లాటరీ వ్యవస్థస్థానంలో మెకరిటోక్రాటిక్ ప్రవేశంగా మారుస్తానన్నారు. ఈ హెచ్‌వన్‌బీ వ్యవస్థ మంచిది కాదన్నారు. హెచ్‌వన్‌బీవీసాలవల్ల కేవలం ఆ ఉద్యోగిని స్పాన్సర్‌చేసిన కంపెనీకి మాత్రమే మేలు జరుగుతుందన్నారు. అలాగే అమెరికా సరిహద్దుల పరిరక్షణకు సైనికబలగాలు ఉపయోగిస్తామన్నారు. అమెరికాలో పుట్టినా పత్రాలులేని వలస దారుల పిల్లలను కూడా దేశం నుంచి బహిష్కరిస్తానని వివేక్ తెలిపారు.



## బార్సిలోన్‌లో కుప్పకూలిన ప్రయాణీకుల విమానం: 14 మంది మృతి

**బ్రాసిలియా, సెప్టెంబరు 17:** ప్రయాణీకులతో వెళుతున్న విమానం కూలిపోయి 14 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన బ్రెజిల్‌లో శనివారం చోటుచేసుకుంది. అమెజాన్ అడవులకు సమీపంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బార్సిలోన్‌లో ఈ దుర్ఘటన జరిగింది.ప్రమాదంలో 12 మందిప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది మృతిచెందినట్లు బార్సిలోన్ గవర్నర్ విల్సన్ లిమా ట్వీట్‌చేసారు. వబిమానప్రమాదంనుంచి ఎవ్వరూ ప్రాణాలతో బయటపడలేదని తేలింది. మరోవైపు దుర్ఘటనపై తక్షణమే స్పందించడానికి అధికారులు తిరస్కరించారు. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయిర్ తయారీ రెండు ఇంజన్ల టర్బోప్రాప్ 110 విమానం అమెజానోస్ రాష్ట్ర రాజధాని మనౌస్‌నుంచి ఉత్తర అమెజాన్‌ప్రావిన్సు బార్సిలోన్‌కు 18 మందితో బయలుదేరింది. రెండునగరాల మధ్య ప్రయాణానికి గంటన్నరపడుతుందని వెల్లడించింది. ఈ విమానం అమెజాన్ ఉపనది రియో నెగ్రో సమీపానికి చేరుకున్న సమయంలోప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఈ ప్రదేశానికి సమీపంలో పలు జాతీయ పార్కులు ఇతర రక్షణ ప్రాంతాలు ఉన్నాయని తెలిపింది. మనౌస్ ఏరోటాక్సీ విమానం ప్రమాదంలో మృతులంతా స్పోర్ట్స్ ఫిషింగ్‌కోసం ఈప్రాంతానికి వెళుతున్న బ్రెజిలియన్లు అని రాష్ట్ర భద్రతా కార్యదర్శి వినిసియస్ ఆల్మేడా పేర్కొన్నారు. బాధితుల్లో అమెరికా పౌరులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సాంకేతికలోపం వల్లే ప్రమాదం జరిగినట్లు భావన.

## కొత్తపార్లమెంటు భవనం వద్ద జాతీయపతాకం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా ఆదివారం ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌కర్ కొత్త పార్లమెంటుభవనం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఉపరాష్ట్రపతితోపాటు లోక్‌సభ స్పీకర్‌ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఈనెల 15వ తేదీ మాత్రమే తనకు ఈ ఆహ్వానం అందిందని, ముందుగా ఏర్పాటయిన కార్యక్రమాల దృష్ట్యా హాజరుకా లేకపోతున్నట్లు రాజ్యసభ ఛైర్మన్‌కులేఖ రాసారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ మాట్లాడుతూ ఈ సందర్భాన్ని ఒక కొత్త ప్రారంభం అని పేర్కొన్నారు. ఒక ప్రస్తుత వైభవం నుంచి భారత్ అమృత్‌కాల్ లోకి ప్రవేశిస్తున్నామని, 25ఏళ్లపార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయాణం 2047లో స్వాతంత్ర్యం సిద్ధించిన వందసంవత్సరాల చరిత్రకు చేరువవుతున్నదని అన్నారు. గజద్వార్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనితో కొత్త పార్లమెంటుభవనంకార్యకలాపాలుప్రారంభించినట్లయింది.



అభివృద్ధిలో ఇదొక మైలురాయిు వంటిదని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్రమంత్రులు, పార్లమెంటుసభ్యులు రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీ జనరల్స్ ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అక్టోబరు 4నుంచి యుకె వీసాల ఫీజులు పెంపు



**లండన్, సెప్టెంబరు 17:** విదేశీయులకు తమ దేశ వీసా ఫీజులనుబ్రిటన్‌ప్రభుత్వం పెంచింది. వచ్చేనెల నాల్గవ తేదీనుంచి అమలుకు వస్తుందని బ్రిటన్ ప్రకటించింది. ఆరునెలలు, అంతకంటే తక్కువ వ్యవధికల పర్యాటక వీసాలపై ఇకనుంచి 15 జిబిపి అంటే బ్రిటిష్ పౌండ్‌స్టెర్లింగ్‌లు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. విద్యార్థి వీసాలఫీజు అదనంగా 127 పౌండ్లు పెంచుతున్నట్లు వివరించింది.అయితే ఈ పెంపునకు పార్లమెంటు ఆమోదం లభించాల్సి ఉంది. అయితే ఈప్రక్రియ లాంఛనమే. భారత్‌సహా ప్రపంచదేశాల పౌరులకు ఇకపై బ్రిటన్‌కు వెళ్లడం భారం అవుతుందనే చెప్పాలి. ఈపెంపు తర్వాత ఆరునెలల పర్యాటక వీసా ఫీజు 115 జిబిపిలు, విద్యార్థి వీసా ఫీజు 490 జిబిపిలకు చేరుతుంది. విదేశీయుల వీసా ఫీజులతోపాటు జాతీయ ఆరోగ్యసేవకు వారు చెల్లించే సర్‌ఛార్జిని పెంచుతున్నట్లు బ్రిటన్‌ప్రధాని రిషి సునక్ జులైలోనే ప్రకటించారు. దేశంలోఎప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు వేతనాల పెంపుకారణంగా పడేభారాన్ని దీనిద్వారా భర్తీచేయాలనినిర్ణయించినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, పోలీసులు జూనియర్ డాక్టర్లు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు ఐదుశాతంనుంచి ఏడుశాతం వరకూ వేతనాలను పెంచాలని స్వతంత్ర రివ్యూకమిటీ సిఫారసులకు తలొగ్గిన సునక్ ఆభారాన్ని విదేశీయులపై వేయాలనినిర్ణయించడంపట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలనుంచి పన్నులరూపంలోవచ్చే సొమ్మును వేతనాలకు ఖర్చుచేయడం తనకు ఇష్టంలేదని అందుకే వీసా ఫీజులను ఇమిగ్రేషన్ హెల్త్ సర్‌ఛార్జిని పెంచాలని నిర్ణయించినట్లు సునక్ తెలిపారు ఈ పెంపుతో బ్రిటన్ ఖజానాకు వందకోట్ల జిబిపిల ఆదాయం సమకూరుతుందన్న అంచనాలున్నాయి.



## ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ యశోభూమి

### మోడీ చేతులమీదుగా ప్రారంభోత్సవం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ కేంద్రాన్ని న్యూఢిల్లీలో ప్రధానిమోడీ ప్రారంభించారు. సుమారు 5,400కోట్ల భారీ బడ్జెట్‌తోనిర్మించిన తొలిదశ ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధాని ఆదివారం లాంఛనంగాప్ర పారంభించారు. ఈ కేంద్రానికి యశోభూమి అని నామకరణంచేసారు. అంతకుముందు యశోభూమివరకూ చేరుకునేందుకు వీలుగా ఢిల్లీ ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ఎక్స్‌టెన్షన్‌ను ప్రధాని ప్రారంభించారు. అదే మెట్రోలో ద్వారక స్టేషన్‌కు చేరుకున్నారు. మెట్రోలోనే అందరితో ప్రయాణించి ముచ్చటించారు. 73వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ప్రధాన ఆడిటోరియం సహా 15 కన్వెన్షన్‌రూమ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఒకగ్రాండ్ బాల్‌రూమ్, 13 సమావేశ మందిరాలుకూడా ఉన్నాయి. దీనికంటే ముందురోజు యశోభూమిని ప్రధానిమెచ్చుకున్నారు. వ్యవర్థజలాల శుద్ధికి సంబంధించి గొప్ప ఆధునిక విధానం ఉందని వర్షపునీరుపొదుపుకోసం చర్యలు తీసుకున్న ఈక ఆంప్లెక్స్‌కు గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ సర్టిఫికేషన్ వచ్చిందని అన్నారు. అంతకుముందు విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తి పనివారి ఆరాధ్యదైవనం విశ్వకర్మ మహర్షికి ప్రధాని నివాళి అర్పించారు. పాదరక్షల కార్మికులతోముచ్చటించారు.

## చేతివృత్తులను ప్రోత్సహించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### విశ్వకర్మ పథకం ప్రారంభించిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** సాంప్రదాయ వృత్తులనుప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పిఎం విశ్వకర్మ పథకం ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం లాంఛనంగా ప్రనారంభించారు. కొత్తగాప్రారంభించిన కన్వెన్షన్ సెంటర్ యశోభూమిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈపథకానికి రూ.13వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. పిఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం కోసం 13 వేల కోట్లను ఖర్చుచేస్తామని, తద్వారా లక్షలమంది చేతివృత్తుల కళాకారులకు లబ్ధిచేకూరనుందని అన్నారు. జి20 అతిథులకు విశ్వకర్మ కళాకారులు తయారు చేసిన ఆకృతులను అందచేసామని, స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఐఐసిసి కీలక పాత్రపోషిస్తుందని మోడీ పేర్కొన్నారు. సమావేశాల పర్యాటక రంగం విలువ రూ.25 లక్షలకోట్లుగా ఉందని భారత్‌కు ఎన్నో అవకాశాలున్నాయని,అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, బహుళ ప్రదర్శనలు ఇలాంటి కన్వెన్షన్ సెంటర్లలోనే జరుగుతున్నాయని దేశ రాజధాని కేంద్రంగా ఏర్పాటయిన ఈ కేంద్రం వల్ల పర్యాటకరంగం మరింత వృద్ధిలోకి వస్తుందన్నారు. అలాగే మెట్రోరైళ్లు ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ లైన్‌నుంచి గంటకు 90 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో యశోభూమికి చేరతాయని, న్యూఢిల్లీ నుంచి యశోభూమి నిర్మించిన ద్వారక సెక్టార్25 స్టేషన్‌కు కేవలం 21 నిమిషాల్లోనే చేరతాయని మోడీ అన్నారు.యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌తో జరిగే సదస్సులు సమావేశాలవల్ల లక్షలాది యువతకు ఉపాధి లభిస్తుందని ప్రధానిపేర్కొన్నారు. కళాకారులు చేతివృత్తులవారు జీఎస్టీ నమోదిత దుకాణాలనుంచే టూల్ కిట్లను కొనుగోలు చేయాలన్నారు. వినాయక చవితి దీపావళి ధంతేరస్ వంటి పండుగలవేళ స్థానిక ఉత్పత్తులనే కొనాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. ముందు స్థానికతకే ప్రాధాన్యతనివ్వాలని, ఆతర్వా తనే గ్లోబల్‌స్థాయికి వెళ్లాలని మోడీ పిలుపు నిచ్చారు. విశ్వకరమ్మ పథకం ద్వారా ఒబిసి సామాజిక వర్గానికి సంబంధించిన 18 వర్గాలప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఐదేళ్లకాలంలో 13వేల కోట్లు అందుతాయని, వడ్డీరాయితీ తోరుణాలు మంజూరుచేస్తున్న ఈపథకం ద్వారా 30 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తొలిసంవత్సరం లక్ష వరకూ రుణ సదుపాయం ఉంటుంది. 18 నెలల్లో చెల్లించేవిధంగా ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రెండు లక్షలరూపాయలు 30 నెలల పాటు చెల్లించేవిధంగా ఐదు శాతం వడ్డీతో అమలు చేస్తారు. విశ్వకర్మ యోజన అమలుతో వృత్తినైపుణ్యం మెరుగుపరుచుకోవడం, టూల్‌కిట్ ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకంతోపాటు మార్కెటింగ్ మద్దతు కూడా లభిస్తుందని అన్నారు. మొత్తం 18 కులవృత్తుల కార్మికులకు ఈపథకం ప్రయోజనాలు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈసందర్భంగా కొందరు చేతివృత్తుల కళాకారులతో మోడీ ముచ్చటించారు.పాదరక్షల తయారీ కార్మికులు, పూలదండల తయారీ, కమ్మరి, కుమ్మరి స్వర్ణకారులతోకూడా ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ సంభాషించి వృత్తిలోని మెళుకువలను అడిగి తెలుసుకున్నారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు విజయంతంగా సాగాలి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతాయని ఆశిస్తున్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు , రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు సంబంధించిన ఎజెండా అంశాలకు చరి ్చంచేందుకు ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నూతన భవనం గజ్‌ద్వార్‌పై జాతీయ జెండానే ఎగురవేసే ప్రత్యేక కార్యక్రమం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ లోకసభస్పీకర్ ఓంబిర్లా సమక్షంలో జరిగిందని, ఇదీ ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు.

సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవడంతో అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి దయాకా శాంతికి ఉచితంగా 16 కోట్ల ఇంజక్షన్ ఇచ్చేందుకు ఢిల్లీ ఎయిమ్స్ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చిన్నారికి లక్ష రూపా యలు ఆర్థిక సహాయం, తల్లికి ఉద్యోగం, ఇతరత్రా సాయం అందజేస్తున్నారన్నారు. స్కిల్ స్కాం సూత్రధారి , పాత్రధారి చంద్రబాబేనని , ప్రజాధనం దోచేసిన వాళ్లను జైళ్లోకాక మరెక్కడ పెట్టాలని ఆయన ప్రశ్నించారు.

371 కోట్ల ప్రజా ధనం ఎక్కడికి పోయిందని సీఎం జగన్ ప్రశ్నించారని ఆయన తెలిపారు. లేని కంపెనీ ఉన్నట్లు ఫేక్ అగ్రిమెంట్లతో దోపిడికి పాల్పడ్డారని సీఎం జగన్ మండిపడ్డారన్నారు.

అడ్డంగా దొరికిపోయినా అడ్డంగా వాదిస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రశ్నిస్తా అన్నవడు ములాఖత్‌లో మిలాఖత్ పొత్తు పెట్టుకున్నారని సీఎం జగన్ అన్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇదీ ఇలా ఉండగా , రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి వినాయకుడి చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

## ఒడిశా సిఎం సోదరి గీతామెహతా కన్నుమూత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రముఖ రచయిత్రి ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నా యక్ పెద్దక్క గీతా మెహతా వయసు మళ్లిన ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని తన నివాసంలో ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 80 సంవ త్సరాలు. ఆమెకు కుమారుడు ఉన్నాడు. గీతామెహతా భర్త అమెకంటే ముందే కాలంచేసారు. గొప్పరచయిత్రిగా డాక్యుమెంటరీ ఫిలింమేకర్‌గా జర్నలిస్ట్‌గా గీతా సుపరిచితం. 1943లో బిజూపట్నాయక్ దంపతులకు ఆమె ఢిల్లీలో జన్మిం చారు. భారత్‌లోనూ అనంతరం ఉన్నత విద్యను యుకెలోని కేంబ్రిడ్జి యూని వర్సిటీలోనూ పూర్తిచేసారు. కర్మకోలా, స్నేక్ అండ్ లాడార్స్, ఏ రివర్‌సూత్ర, రాజ్‌ది ఎటర్నల్ గణేశ తదితరప్రముఖ రచనలు ఆమెకు మంచిపేరు తెచ్చిపె ట్టాయి. నవీన్ పట్నాయక్‌తో ఆమకు ఆత్మీయ అనుబంధమే ఉంది. ముఖ్య మంత్రిగా నవీన్ పట్నాయక్ ఉన్నందుకు ఒడిశా ప్రజలు అదృష్టవంతులని ఆమె లోగడ భువనేశ్వర్ పర్యటనలో వ్యాఖ్యానించారు. గీతామెహతా మృతి పట్ల ప్రధానిమోడీ సంతాపం వ్యక్తం చేసారు. ప్రముఖరచయిత్రి గీతా మెహతాజీ మరణించడం ఎంతోబాధ కలిగించిందని, ఆమె బహుముఖ వ్యక్తిత్వం, ఆమె మేధస్సు రచన చిత్రనిర్మాణం పట్ల ఆమెకు ఉన్న అందరికీ పరి చయం ప్రకృతి నీటిసంరక్షణ అంటే కూడా ఆమెకు ఇష్టం అని ఈదుఃఖ సమయంలో నా ఆలోచనలు అన్నీ నవీన్‌జీ కుటుంబం చుట్టూనే ఉన్నాయని ఓంశాంతి అని ప్రధాని ట్వీట్‌చేసారు.

## స్కిల్‌డెవలప్‌మెంట్‌పై నిరాధార ఆరోపణలు

### సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** స్కిల్‌డెవలప్‌మెంట్‌కేసు నిరాధారమైనదని సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్ వెల్లడించారు. ఈప్రాజెక్టు నూరుశాతం విజయవంతం అయిందని దీనితో ఎంతమాత్రం అవినీతి జరగలేదని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు కావడం అనంతర పరిణామాల తర్వాత ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. 2021లోనే ప్రాజెక్టుకు సంబంధించిన శిక్షణ కేంద్రాలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు ఐటి అభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కోసం ముందుకొచ్చిందని, 40ప్రాంతాల్లో 200 ల్యాబ్‌లను ఏర్పాటుచేసామన్నారు. 2021 నాటికి 2.32 లక్షలమంది నైపుణ్యతను సాధించారని, వారికి సర్టిఫికేషన్ ఇవ్వడంతో ఉద్యోగాలుచేస్తున్నారన్నారు. 2021 తర్వాత అనూహ్యపరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో మెచ్చుకున్న ఎపిఎస్ఎస్‌డిసి ఈ ప్రాజెక్టు బోగస్ అని ఆరోపించింది. ఒక్క కేంద్రాన్ని సందర్శించలేదని ఎక్కడా తనిఖీ చేయకుండా అక్రమాలు జరిగాయంటున్నారు. ఇలా ఎందుకు జరిగిందన్నది పెద్ద మిస్టరీ, ప్రాజెక్టులోఏమాత్రం అవినీతి మనీలాండరింగ్ జరగలేదన్నారు. సీమెన్స్ కంపెనీతో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌కి మధ్య ఒప్పందంఉందని, అన్నీ అధ్యయనం చేసిన తర్వాతనే ఈప్రాజెక్టు ప్రారంభించామన్నారు. అది విజయవంతం అయిందని, ఒక సాఫ్ట్‌వేర్‌పై యువతకి అవగాహన కల్పించినపుడు దానికి డిమాండ్ పెరుగుతుందని, మార్కె టింగ్‌లో భాగంగానే 90:10 నిష్పత్తికింద ఒప్పందంజరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా ఐటి కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయని, సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్ ఇప్పటివరకూ ఒక్క ఆధారం కూడా చూపించలేదన్నారు. ఇదే తరహా ప్రాజెక్టును చాలా రాష్ట్రాల్లో అమలు చేసామని, ఈ వ్యవహారం న్యాయ స్థానాల పరిధిలో ఉన్నందున అన్ని విషయాలు అక్కడే చెపుతామని సుమన్ బోస్ అన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-55, మరొకరి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,162కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,583మంది కోలుకోగా 549 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,276కి చేరగా, 80,22,447మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,263కి చేరింది. అందులో 68,35,197 మంది కోలుకున్నారు. 72,042మంది మరణించారు.

# వేంకటనాథుడి బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'



**పి.పద్మనాభమ్/తిరుమల:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన నాటినుంచి స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహించే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు అత్యంత వైభవంగా సిద్ధమయ్యాయి. సప్తగిరులపై అంగరంగవైభవంగా తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టంగా ఆదివారంరాత్రి "అంకురార్పణ" కార్యక్రమం ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత మలయప్పస్వామి సేనాధిపతి విశ్వక్సేనులవారు ఆలయం నుండి వెలుపలకు వచ్చి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి నైరుతివైపు ఉన్న వసంతోత్సవమండపంకు చేరుకున్నారు. ఇక్కడ సర్వసేనాధిపతి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుట్టమన్నుసేకరించి, దాంతో నవధాన్యాలు మొలకెత్తించే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలకు కంకణభట్టాచార్యులుగా రామకృష్ణదీక్షితులు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కారు శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## నేడు ధ్వజారోహణం

## ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు

**నేటి నుంచి స్వామివారి వాహనసేవలు:** ఏడుకొండలవాని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి సోమవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలు తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం 6.15గంటల నుంచి 6.30గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఈ గరుడపటం ధ్వజారోహణంతో వెంకన్న బ్రహ్మోత్సవ వాహనసేవలు మొదలవుతాయి. తొలివాహనంగా నేటి రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. 25వతేదీ సోమవారం రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం, రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజురాత్రి 22న శుక్రవారం జరిగే గరుడసేవకు అదనపు భద్రత కల్పిస్తున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సుప్రభాతం మినహా మిగిలిన అన్ని ప్రత్యేక ప్రవేశదర్శనాలు రద్దుచేశారు. పూర్తిగా సర్వదర్శనంలో మాత్రమే భక్తులకు దర్శనం కల్పిస్తారు. ముందస్తు గదుల బుకింగ్ రద్దు చేశారు. కాలినడక మార్గాల్లో ప్రస్తుతం అమలవుతున్న నిబంధనలు కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికరంగా వాహనసేవలతోబాటు మూలవిరాట్టు దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తుల సౌకర్యాలపై ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు.

## నేటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు



**కాణిపాకం, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో సోమవారం నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 18న వినాయకచవితి, 19న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 27న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి.

అలాగే 28న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు అక్టోబర్ 8న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 18న వినాయక చవితి, 19న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 20న బంగారు నెమలివాహన సేవ, 21న మూషికవాహన సేవ, 22న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేశవాహనసేవ, 23న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ రాత్రి, 24న గజవాహన (ఏనుగు)సేవ, 25న రథోత్సవం, 26న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 27న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది.

అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 28న అధికార నందివాహనసేవ, 29న రావణ బ్రహ్మ వాహనసేవ, 30న యాళివాహనసేవ, అక్టోబర్ 1న విమానోత్సవం, 2న సూర్యప్రభ వాహనసేవ, 3న చంద్రప్రభ వాహనసేవ, 4న కామధేను వాహనసేవ, 5న కల్పవృక్ష వాహనసేవ, 6న పూలంగిసేవ, 7న పుష్పపల్లకి సేవ, 8న తెప్పోత్సవం జరుగనుంది.

## రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ వినాయకచవితి శుభాకాంక్షలు



**విజయవాడ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వినాయకచవితిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎదురవుతున్న ఆటంకాలు, విఘ్నాలన్నీ తొలగిపోవాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రాభ్యున్నతికి ఆ దేవుని ఆశీస్సులు మెండుగా లభించాలని ప్రజలు ఆకాంక్షించాలన్నారు. రాష్ట్రంలో పండుగ నిర్వహణకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని స్పష్టం చేసారు.

## ప్రధాని మోడీకి సిఎం జగన్ జన్మదిన శుభాకాంక్షలు

**విజయవాడ.సెప్టెంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీకి సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ సామాజిక మాధ్యమం(ట్విటరు)వేదికగా ఆదివారం సిఎం జగన్ ప్రధాని మోడీకి శుభాభి నందనలను తెలుపుతూ ఆయన ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశ అభ్యున్నతికి అంకిత భావంతో మోడీ చేస్తున్న కృషిని అభినందించారు. భారత దేశానికి అంత ర్జాతీయ కీర్తిని ఆపాదించే అనేక శక్తివంతమైన కార్యక్రమాలను ఆయన సమర్థవంతంగా అమలుచేస్తున్నారన్నారు. దేశంలో ఇటీవల జీ20 సదస్సు ఆయన నిర్వహించిన తీరు ప్రశంసనీయమన్నారు. అంతరిక్షరంగంలో భారత్ అగ్రదేశాల నడుమ నిలి చేందుకు ప్రధాని ఇస్తున్న ప్రోత్సహం ప్రశంస నీయమన్నారు. దేశంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకుంటున్న చర్యలు అభినందనీయ మన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆశించారు.

## తెలుగు సాహిత్యంలో బోయి భీమన్నది ప్రత్యేక స్థానం



బోయిభీమన్న సతీమణి హైమావతిని సన్మానిస్తున్న మంత్రి రోజా

### ఘనంగా భీమన్న 112వ జయంతి ఉత్సవాలు

### భీమన్న సతీమణికి సత్కారం, ఇద్దరికి భీమన్న స్మారక రూ. 2 లక్షల పురస్కారం

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాహిత్యచరిత్రలో తమకంటూ ప్రత్యేక పుటను ఏర్పాటు చేసుకున్న మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న అని పలువురు వక్తలు ప్రశంసించారు. 112వ జయంతి ఉత్సవాలను విజయవాడ కృష్ణానది తీరంలోని ఉద్యానంలో ఏపీ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక. సంస్కృతి సమితి ఘనంగా నిర్వహించింది, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంత్రి ఆర్కేరోజా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ఆణిముత్యాల్లో బోయిభీమన్న మరవలేరన్నారు. ఆయన రచించిన మతసామరస్యను ప్రభోదించే మతసామరస్య గేయం ఎన్నిటికి మరువలేని జాగృత గీతమన్నారు.. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందిన గుడిసెలు కాలిపోతున్నాయి కవితా సంపుటి చారిత్రకమన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ మన తెలుగు సాహిత్యరత్నాలో భీమన్న గారు చిరస్థాయిలో నిలిచి ఉండి పోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సాహిత్య ప్రక్రియను గౌరవిస్తుందన్నారు. కవులు, కళాకారులకు ప్రోత్సహకంగా ఉగాది, భాషాసేవ పురస్కారాలను అందిస్తోందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక, సంస్కృతి సమితి సంచాలకులు ఆర్.మల్లిఖార్జునరావు మాట్లాడుతూ తమ సంస్థ అన్ని విధాలుగా కవులు, రచయితలకు, కళాకారులకు అండగా ఉంటుందన్నారు. ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు, భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక. సంస్కృతి సమితి ఛైర్మన్ వంగపండు ఉషా, అధికార భాషా సంఘం సభ్యులు జి, రామచంద్రారెడ్డి, పిల్లంగ్రోల శ్రీలక్ష్మి తదితరలు ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బోయిభీమన్న సతీమణి, రచయిత్రి బోయిహైమావతిని ఘనంగా సత్కరించారు. ఆమె చిత్రపటాన్ని భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక, సంస్కృతి సమితి సంచాలకులు ఆర్.మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రీకరించి బహుకరించారు. మంత్రి రోజాను ఈ సభలో సన్మానించారు. మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రీకరించిన బోయి భీమన్న చిత్రపటాన్ని అందించారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధిపతి విస్తలి శంకరరావు, ఏపీ సాహిత్య అకాడమీ పూర్వపు సంచాలకులు కత్తిమండ ప్రతాప్‌కు బోయిభీమన్న స్మారక నగదు పురస్కారాలు రూ. రెండు లక్షలు చొప్పున అందించారు.

## పవన్ బాగోతమంతా ప్రజలకు తెలుసు: మంత్రి రోజా



**విజయవాడ.సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు పవన్ కల్యాణ్ స్థాయి, ఆయన బతుకు బాగోతమంతా తెలుసునని రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా వ్యాఖ్యానించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ రాజకీయ వ్యవహర సరళిపై టిడిపిలో అంతర్మథనం ప్రారంభమైందన్నారు. జనసేన పార్టీపై పలు ఆశలు పెట్టుకున్న పలువురు అభిమానులు, కార్యకర్తలు తమ నేత వైఖరితో అయోమయంలో పడ్డారన్నారు. బతుకులు గురించి మాట్లాడే పవన్ తన స్థాయి ఎంటీ, ఎలా ఎందరిని మోసగించింది, ఎన్ని నీచపు పనులు చేసింది తెలుసుకోవాలన్నారు. ఎవ్వరిని పడితే వాళ్ళను పిచ్చివాళ్లని వ్యాఖ్యానిస్తున్న పవన్ ప్యాకేజీ పిచ్చితో ఇష్టం వచ్చినట్లు స్పృహ లేకుండా మాట్లాడుతున్నాడన్నారు, సిఎం జగన్‌ను నీ బతుకెంత అని అడిగిన పవన్‌కు సిగ్గుండాలన్నారు. ఆయన దత్తతండ్రిలాగా వెన్నుపోటుతో జగన్ రాజకీయాల్లోకి రాలేదని, సిఎం కాలేదన్నారు. 13 ఏళ్లపైబడిన రాజకీయజీవితం జగన్‌దన్నారు. రెండు సార్లు ఎంపీ, రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యార న్నారు. ఒకసారి ప్రతిపక్షనేతగా, 151 మంది ఎమ్మెల్యేల బలంతో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. పవన్ కల్యాణ్ బతుకు ఎంత అని ప్రశ్నించారు. 2009 నుంచి రాజకీయాల్లో ఉన్న పవన్ కనీసం వార్డు మెంబర్‌గాకూడా గెలవలేకపోయారన్నారు. ఇతర పార్టీల జెండాలుమోసే కూలీ పవన్ అని ధ్వజమెత్తారు. నీస్థాయికి మించి మాట్లాడితే ఊరుకోమన్నారు.

గతంలో పవన్ ఇలాగే మాట్లాడితే ఎలాంటి గతి పట్టిందో ప్రత్యేకంగా గుర్తుచేయ నవసరం లేదన్నారు. నారా లోకేష్ భార్య బ్రహ్మణి తన మామ అవినీతిని తెలుసుకోవాలన్నారు. ఆమె మాట్లాడు తున్న తీరును బట్టి చూస్తే తమ మామ దేశానికి ప్రధాని అనుకుంటున్నట్లు ఉందన్నారు. తన తాత గారి ఆఖరి క్షణాల్లో మాటలు వింటే చంద్రబాబు గురించి తెలుస్తుందన్నారు.

## ప్రజలకు గవర్నర్ వినాయకచవితి శుభాకాంక్షలు



**విజయవాడ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారన్నారు. యువత పెద్దసంఖ్యలో ఉత్సాహకంగా వినాయకున్ని ఆరాధించడం ప్రత్యేకమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. భక్తులు తమ ఆకాంక్షలకు అనుగుణంగా చేసే ప్రయత్నాలను సఫలం చేసుకునే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌వివరించారు. ఈ పర్వదినాన ప్రజలు తమ భవిష్యత్ కార్యక్రమాల విజయవంతాన్ని ఆకాంక్షిస్తూ గణేశుడికి ప్రార్థనలు చేయడం ఆచారంగా వస్తుందని గవర్నర్ జస్టిస్ నజీర్ తెలిపారు.

## 'ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం'



**విశాఖపట్నం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణార్థం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా మేయర్ గొలగాని హరివెంటకుమారి నేతృత్వంలో వైజాగ్ ఆర్కే బీచ్‌లో ఆదివారం టీం ఎకో నిర్వహించిన ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా బీజ్ క్లీనింగ్ కార్యక్రమంలో వందలాది పర్యావరణ పరిరక్షణ ప్రకృతి ప్రేమికులు మద్యన అత్యంత ఘనంగా ప్రారంభమయింది. ప్రముఖ ఇండియన్ వెయిట్ లిఫ్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వచ్ఛ విశాఖ గ్రాండ్ అంబాసిడర్ కరణం మల్లేశ్వరి జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ డా.ఎం మల్లికార్జున జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఫ్లీట్ ఆపరేషన్స ఆఫీసర్ కె ప్రకాష్‌గోపాలన్ ఈస్టర్న్ ఫ్లీట్ నావల్ కమాండింగ్ కెప్టెన్ రిషిరాజ్ కోహ్లీ కమాండింగ్ ఆఫీసర్ ఊఎన్ఎస్ జలశ్వ, కమాండర్ వై.ప్రసాద్ కమాండింగ్ ఆఫీసర్ ఐఎన్ఎస్ కుత్తర్ మాజీ విసి బాలమోహన్ దాస్ వాకర్స్ ఇంటర్నేసనల్ ఛైర్‌పర్సన్ చింతలపాటి వంశీకృష్ణవర్మ, మాస్టర్ ఇ కె జనకులం, శ్రీహరి సేవా బృందం కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్‌రాజు తదితర నగర ప్రముఖులు జివిఎంసి వాలంటీర్స్ పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఈబీచ్‌క్లీనింగ్ కార్యమ్రంలో పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు, వృద్ధుల కోసం జియోట్యాగ్ కౌంటర్లు

### తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం నుండి మొదలవుతున్న దేవుని బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా జియోట్యాగ్ వేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి తెలిపారు. తప్పనిసరిగా పోలీసు సిబ్బంది ఈ కౌంటర్లలో ఉండి జియోట్యాగ్ వేస్తారన్నారు. ఆదివారం జియోట్యాగ్ కౌంటర్లను ఎస్‌పి ప్రారంభించారు. భక్తుల భద్రతే ధ్యేయంగా సాలకట్ల బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐదువేలమంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు విధులు నిర్వహించేలా చూస్తున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో వివిధ గ్యాలరీలలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద తోపులాట జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్నారులకు జియోట్యాగింగ్, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ నిర్వహణ, విఐపిలు, భక్తుల భద్రత పోలీసుశాఖ ప్రధాన ధ్యేయమన్నారు. భక్తులతో గౌరవప్రదంగా నడచుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. నడకమార్గంలో వన్యప్రాణులు సంచారం ఉన్నందున హైఅలెర్ట్ జోన్‌ప్రాంతంలో మరింతమంది సిబ్బంది భద్రత విధుల్లో పాల్గొంటారన్నారు. గరుడసేవ రోజు తిరుమలకు ద్విచక్రవాహనాల అనుమతిని నిలిపివేయడం జరిగిందన్నారు. 24గంటలూ ఘాట్ రోడ్లపై వాహనాల రాకపోకలు అనుమతి ఉంటుందన్నారు.

## ధనుష్‌రెడ్డి లాంటి పట్టుదల క్రీడాకారులలో ఉండాలి: సుమతిరెడ్డి



ధనుష్‌రెడ్డిని సత్కరిస్తున్న విహెచ్‌పి సుమతిరెడ్డి

**పుంగనూరు,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** ఇటీవల కురుక్షేత్రలో జరిగిన అఖిల భారత కరాటే పోటీలలో కుమితే అండర్ 12 విభాగంలో దేశస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన ధనుష్‌రెడ్డి పట్టుదల అభినందనీయమని విశ్వహిందూ పరిషత్తు నాయకురాలు సుమతిరెడ్డి ప్రశంసించారు. తిరుపతి యూత్‌హాస్టల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ధనుష్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో అభినందన సభ నిర్వహించారు. రాష్ట్ర కరాటేసంఘ అధ్యక్షుడు ప్రతాప్, తిరుపతి సంఘ అధ్యక్షుడు నాయుడుల అధ్వర్యంలో జరిగిన ఈసభలోనే తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ ఫోన్ ద్వారా బాలుడిని అభినందించారు. ఈసందర్భంగా కోచ్ మాస్టర్ రెడ్డి మహేష్, విజేత ధనుష్ రెడ్డిలను జ్ఞాపికలు, ప్రసంసాపత్రాలతో సత్కరించారు. పిల్లలలో నైపుణ్యాలు రాబట్టగలిగే గొప్పదనం కోచ్‌లు, మాష్టర్‌లదే అన్నారు. పిల్లలకు మానసిక, శారీరక ధృడత్వాలను పెంపుదల చేస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు.

## చంద్రబాబును పరామర్శిద్దామనుకున్నా, కుదరలేదు: రజనీకాంత్



**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్న తన ఆత్మీయ మిత్రుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును పరామర్శిద్దామనుకున్నానని సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పష్టం చేసారు. వ్యక్తిగత పనుల కారణంగా ఆయన కలుసుకోవడం కుదరలేదన్నారు. చంద్రబాబు ప్రపంచం గర్వనించదగ్గ ప్రజానాయకుడన్నారు. రజనీకాంత్ చెన్నయి విమానాశ్రయంలో కొయంబత్తూరు నుంచి వస్తుండగా మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ములాఖత్ అంశంపై రజనీకాంత్‌ను మీడియా ప్రశ్నించిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేసారు. రాజకీయ మేధావి చంద్రబాబు తనకు సన్నిహిత మిత్రుడన్నారు. ఆయనను అన్యాయంగానే తప్పుడు కేసులతో రిమాండ్‌కు పంపారన్నారు. చంద్రబాబు చేసిన మంచి పనులే ఆయనను రిమాండ్ నుంచి బయటకు తీసుకుని వస్తాయన్నారు.

## పురాతన ఆలయాలకు మహర్దశ



బాలాలయ స్థాపన పూజల్లో ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

### ఐదు ఆలయాలకు బాలాలయాలు

### ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధంగా ఉన్న పురాతన ఆలయాలకు మహర్థశ కల్పించుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఈ నేపథ్యంలలో ఆదివారం ఐదు ఆలయాలకు కుంభాభిషేకాలు నిర్వహించుటకు బాలాలయాలను స్థాపించారు. భక్తి శ్రద్ధలతో పూజా కార్యాక్రమాలు, హోమాలు నిర్వహిం చారు. అనుబంధంగా ఉన్న దుర్గా మల్లేశ్వరాలయం, మార్కండేయ స్వామి, కాశీ విశ్వనాథస్వామి, సుబ్రమణ్యంస్వామి, విఘ్నేశ్వరుడు, దుర్గమ్మ ఆలయాలకు శాస్త్రోక్తంగా బాలాలయ పూజలు నిర్వహించారు. పురాతనమైన ఆలయాలకు పూర్వ వైభవం కల్పిస్తామన్నారు. ఈ ఆలయాలను ఆధునీకరించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయాలను పూర్వి వైభవం కల్పించుటకు కృషి చేస్తున్నామని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని పలు గ్రామాల్లోనూ, కైలాసగిరి పర్వత పంక్తుల్లోనూ దేవాలయాలు ఉన్నాయన్నారు. కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన పలు ఆలయాలకు సంబంధించి ఇక్కడకు వచ్చే తమిళనాడు, కర్నాటక భక్తులకు అవగాహన ఉందన్నారు.

**వేయి లింగాల కోనకు మహర్దశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన వెలసిన సహస్రలింగేశ్వరుని ఆలయం మహిమాన్వితంగా ఉందన్నారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో పూజలు జరిపించుకునే తమిళనాడు భక్తులు తప్పని సరిగా సహస్రలింగేశ్వరుని దర్శించుకుంటున్నారన్నారు. ఈ ప్రాధాననయతను గుర్తించి ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. కొండపై గల గోపురాన్ని ఆధునీకరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తీర్థం దిగువన వెలసిన మార్కండేయుని ఆలయం వద్ద ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ఇందుకు బాలాల యాన్ని ఏర్పాటు చేసామన్నారు. దుర్గమ్మ కొండ వద్ద వెలసిన దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం అతి పురాతనమైనది. కానీ పట్టించుకునే దిక్కులేక శిధిలావస్థకు చేరుకుందని ఈ దుస్థితిని గుర్తించి మరమ్మత్తులు చేసి భక్తుల దర్శనానికి అనుకూలంగా చేసామన్నారు. ఈటిసి కేంద్రం వద్ద శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు ఆలయాన్ని నిర్మించుకొని పూజలు జరిపే వారన్నారు. ఈ ఆలయాన్ని కాశీవిశ్వేశ్వరస్వామి అంటారన్నారు. కానీ రాజుల పరిపాలన పోవటంతో ఈ ఆలయాన్ని పట్టించుకునే దిక్కులేదన్నారు. ఈ ఆలయాన్ని బాగు చేయటానికి చరనయలు తీసుకున్నామన్నారు. కాగా కైలాసగిరుల్లో వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయ జీర్ణోద్ధారణ కు బాలాలయం ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలతో ఆలయ ఆవరణలో బాలాలయాలు ఏర్పాటు చేసి స్వామి వార్లను పటాల్లో ఆవాహన చేసామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఒ లోకేష్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, దక్షిణామూర్తి అర్చకులు రాంనగర్ గురుకుల్, శ్రీనివాసులు గురుకుల్, వేదపండితులు సంగమయ్యశాస్త్రి, శ్రీనివాస శర్మ, విష్ణుభట్ల శర్మ, పరిచారకులు గోవింద్‌శర్మ, తిరుమల శర్మ, రాజేష్‌శర్మ, మారుతి శర్మ, చందూశర్మ, ఆలయాధికారులు సుదర్శనం రెడ్డి, పట్టణ ప్రముఖులు చింతామణి పాండు, పసల కుమారస్వామి, పసల భార్గవ్, బాలాగౌడ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతిశివాజి పాలన గుర్తుకు వస్తోంది బిజెపి కన్వీనర్ మదన్



పుంగనూరులో సంబరాలు నిర్వహిస్తున్న బిజెపి కన్వీనర్ మదన్‌మోహన్

**పుంగనూరు,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** అఖండభారతావనిని అజేయంగా పరిపాలించి ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఛత్రపతి శివాజీను ప్రధాని మోదీ గుర్తుకు తెస్తున్నారని బిజెపి కన్వీనర్ గన్నామదన్‌మోహన్ అన్నారు. మోడీ 73వ జన్మదినం సంబరాలను ఆయన అధ్వర్యంలో జరిగాయి. పట్టణంలోని గోకుల్ సర్కిల్‌లో కేక్‌ను కట్‌చేశారు. కోనేరు వద్ద గల శ్రీకాశీవిశ్వేశ్వరాలయంతో పాటూ పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపరిపాలన భారతదేశానికే స్వంతమని, నేడు ప్రపంచంలో పలు దేశాలు భారత ధర్మనిరతిని అనుసరిస్తున్నాయన్నారు. భారతదేశంలో జన్మించి ఇతర దేశాల మతాలను అనుకరించే ప్రయత్నంచేసే వారు దేశద్రోహులన్నారు. మాజీ ఎమ్మెల్యే బగ్గిడిగోపాల్ మాట్లాడుతూ మోడీ మన దేశాన్ని సాంకేతిక రంగంతో పాటూ శస్త్రరంగంలో కూడా ఉన్నతిలో ఉంచారన్న విషయాన్ని గుర్తుచేశారు. నాలుగేళ్ళుగా సరిహద్దుల్లో పాక్‌కుట్రలు సద్దుమణిగాయని, కాశ్మీర్‌లో అల్లర్లు తగ్గాయన్నారు.

నోట్లరద్దుతో మనపై కుట్రలకు పాల్పడుతున్న నకిలీనోట్ల దేశాల గుట్టు రట్టయిందన్నారు. మోదీ ఒక్కరే భారతదేశాన్ని ముందుకు నడిపించే నాయకుడున్నారు. ఏబివిపి సీనియర్ నాయకుడు జిఆర్. విజయశంకర్, టివిఎస్ షోరూం అధినేత వెంకటప్రసాద్‌బాబు, పట్టణాధ్యక్షుడు మఠం బాబు, నానబాలకుమార్, నర్సింహులు తదితరులు ప్రసంగించారు.



శ్రీకాళహస్తి ఆలయంలో నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా పూజలు చేసి వస్తున్న బిజెపి నేతలు

## శ్రీకాళహస్తిలో ప్రధాని జన్మదిన వేడుకలు

### కోలా సారధ్యంలో సంబరాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినవేడుకల సంబరాలను రాష్ట్ర బిజెపి కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో వాడవాడల్లో సామాజిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ నవభారత నిర్మాత, హిందూ సామ్రాట్, భారత కీర్తిప్రతిష్టలను ప్రపంచ చిత్రపటంలో ఆవిష్కరింపజేసిన నాయకుని జన్మదిన వేడుకలను నిర్వహించటం తమఅదృష్టమన్నారు. ఉదయం ప్రధాని పేరుతో దక్షిణకైలాసంగా ప్రఖ్యాతిగాంచిన జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నరేంద్రమోదీ పేరుతో పూజలు, అభిషేకాలు జరిపించారు.
**విశ్వకర్మ ఆలయం వద్ద:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన విశ్వకర్మ జయంతి సారధ్యంలో నిర్వహిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుల వృత్తులవారిని సత్కరించారు. ఈ సందర్భంగా కోలా ఆనందకుమార్ మాట్లాడుతూ భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలతో పాటు విద్యార్థులు, రైతుల సంక్షేమానికి పథకాలను అమలు చేసిన ప్రజాసేవకుడుఅ న్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు బి.డి.బాలాజి జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి గోపాల్, మహిళామోర్చా జిల్లాకార్యవర్గ సభ్యులు ఉమాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలగకాయపై గణనాథుడు



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్, కళాకారుడు అల్లి చంద్రశేఖర్ వెలగకాయపై లిఃంచిన గణనాథుడి చిత్రలేఖనం సందర్శకులను అబ్బురపర్చింది. ఈనెల 18వ తేదీ వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని వెలగకాయపై చంద్రశేఖర్ వాటర్ కలర్స్‌తో హృద్యంగా వినాయకుడి చిత్రాన్ని ఆవిష్కరించారు.

## ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కెసిఆర్ నిరంకుశ పాలనపై పోరు

### తెలంగాణ విముక్తిలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర

### పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంత్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** తెలంగాణలో ఇపుడు కెసిఆర్ నిరంకుశ పాలన కొనసాగుతోందని రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు తెలంగాణ ప్రజలు మరోసారి పోరాటం చేయాలని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం తెలంగాణ కాంగ్రెస్ సారథ్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక అశోక స్థూపం వద్ద విలీనదినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నైజాంతో బ్రిటీష్ పాలకులతో పోరాడిన నేల తెలంగాణ మాత్రమే అని 1857 తొలి స్వాతంత్ర్య సమరం ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. తుర్రేబాజ్‌ఖాన్ నాయకత్వంలో కోఠి లోని బ్రిటీష్ రెసిడెన్సీపై జూలై 17న దాడిచేశారని దీనితో ఇరు వర్గాలవైపు ప్రాణ నష్టం సంభవించిందని జూలై 22న తుర్రేబాజ్‌ఖాన్ అరెస్టు చేసి జీవితఖైదుగా విధించారని విహెచ్ చరిత్ర చెప్పారు. 1859న జనవరి 18న ఆయన జైలునుంచి తప్పించుకొని పోయి జనవరి 24న తూప్రాన్‌లో ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని అక్కడి నుంచి ఆయన శవం రోడ్డుపై ఈడ్చుతూ కోఠి రెసిడెన్సీ వద్ద వేలాడదీశారని ఆ కారణంగా అశోక అమరవీరుల స్థూపం చరిత్రను తరతరాలుగా గుర్తు చేసుకొనేలా స్వాతంత్ర సమరయోధుడు బి బాబురావు నిర్మించారని ఆయన తెలిపారు. నైజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కీలక పోరాటం చేశారని ఇపుడు మాట్లాడే బిజెపి సంఘ్ పరివారం ఎక్కడ లేరని విహెచ్ ఎద్దేవా చేశారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై అప్పటి నైజాం ఆంక్షలు విధించినా వారు పోరాటం నిలుపలేదని హనుమంత్‌రావ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమలాకర్‌రవు, ఎ.శ్యామ్ మోహన్, పి.రాజ్‌కుమార్, టి,చంద్రశేఖర్, ఓంప్రకాష్, ముసాఖాసిం, అశోక్‌రెడ్డి, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత కృషి

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

### ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆదివారం మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర సెప్టెంబరు 17న తేదిన ప్రత్యేక ఉందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత బ్రిటీష్ పరిపాలనకు రాజులు ఏలుబడిలో ఉన్న సంస్థానాలకు భారత యూనియన్‌లో కలిపే ప్రక్రియను నాటి భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగా మన హైదరాబాద్ సంస్థాన 17న సెప్టెంబరు 1948 భారతదేశంలో అంతర్భాగం అయిందన్నారు. తెలంగాణ సాధన తరువాత హైదరాబాద్ విశ్వనగరంగా ప్రసిద్ధి పొందేందుకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ విషయంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు మన నగరవాసుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పరిసరా స్థాయిలో గ్రీనరీ అవార్డు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, ఈఎన్‌సి జియాఉద్దిన్, ప్రాజెక్టు సిఈ దేవానంద్, సిసిపి రాజేంద్రనాయక్, అదనపు కమిషనర్ శంకరయ్య, యాదగిరిరావు, కృష్ణ, విజయలక్ష్మి, ఉపేందర్‌రెడ్డి, సరోజ, గీతామాధురి, సెక్రటరీ లక్ష్మి, ఎస్‌ఈ కోటేశ్వరరావు, అదనపు ఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, ఎసిసి సుదర్శన్, ఎంటామలజిస్టు రాంబాబు, జాయింట్ కమిషనర్ ఉమా ప్రకాష్, డిప్యూటీ కమిషనర్లు అర్చన, శ్రీనివాస్‌రెడ్డి, పద్మప్రియ, ఎస్టేట్ అధికారి భాషాలు పాల్గొన్నారు. అంతకుముందు మేయర్, కమిషనర్ ఈవిడిఎం ప్రకాష్‌రెడ్డి పోలీసు వందనాన్ని స్వీకరించారు.
**అభివృద్ధిలో హెచ్ఎండిఎది గణనీయమైన చరిత్ర : సెక్రటరీ చంద్రయ్య:** జాతీయ సమైక్యత దినోత్సవాలను హెచ్ఎండిఎ, హెచ్‌జిసిఎల్‌లలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎండిఎ ఆవరణలో సెక్రటరీ పి.చంద్రయ్య, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఆవరణలో చీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌లు జాతీయ పతకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో హెచ్ఎండిఏది కీలక పాత్ర అన్నారు. కార్యక్రమంలో అధికారులు బి.ప్రభాకర్, విద్యాదర్, శ్రీనివాస్, విజయలక్ష్మి, ప్రసూనాంబ, పరంజ్యోతి, సత్తయ్య, వెంకటేష్, సత్యనారాయణ, విశ్వప్రసాద్‌లు పాల్గొన్నారు. జలమండలిలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎండిదానకిషోర్ త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు శ్రీధర్‌బాబు, రవికుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిఎంసి ఆధ్వర్యంలో 3978మంది యువతతో మెగా రికార్డ్ సెల్ఫీ క్యాంప్

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువత



**గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో ఆదివారం నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 3978మంది యువతతో మెగా సెల్ఫీ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా విస్తృత కార్యక్రమాలు చేపడుతు న్నా యని, నగరాన్ని కూడా స్వచ్ఛ ఆరోగ్య నగరంగా మార్చుకోవడంలో నగర ప్రజల భాగస్వామ్యంతో అధికారు లు, పాలకవర్గం విశేష కృషి చేస్తుందన్నారు. స్వచ్ఛవాయు సర్వేక్షణ్ లో 3వ ర్యాంక్‌తో గుర్తింపు లభించిందన్నారు. స్వచ్ఛ గుంటూరులో రానున్న కాలంలో నగరంలోని విద్యార్థులు, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గతంలో చత్తీస్‌ఘడ్ నిట్‌లో 2200 మంది విద్యార్థులదే ఇప్పటివరకు రికార్డు అని అన్నారు. గత రెండు రోజులుగానగరంలోని విద్యాసంస్థల్లో ఇండియన్ స్వచ్ఛత లీగ్‌లో 13వేల మందికి పైగా రిజిష్టర్ చేయడంతో దేశంలో తొలి స్థానంలో గుంటూరు నగరం నిలిచిందని, స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో 3వ ర్యాంక్ తర్వాత మరోసారి గుంటూరు నగరం జాతీయస్థాయి గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. స్వచ్ఛ గుంటూరు కోసం ప్రజలు కూడా తమ పరిసరాల పరిశుభ్రతతో పాటుగా, వ్యర్థాలను రోడ్లమీద, కాల్వల్లో వేయకుండా పారిశుద్య కార్మికులకే ఇవ్వాలని, నగరపాలక సంస్థ తరుపున కూడా మెరుగైన పారిశుద్యం కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు. ఎమ్మెల్యే గిరిధర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రధాని మోడీ ప్రారంభించిన స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా నగరాలు స్వచ్ఛ, ఆరోగ్య నగరాలుగా మారుతున్నాయన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి జాతీయస్థాయి గుర్తింపు రావడంలో ప్రజల భాగస్వామ్యం, అధికారులు, పాలకవర్గం కార్మికుల కృషి విలువైందన్నారు. రానున్న తరాలకు క్లీన్, హెల్తీ గుంటూరుని అందించడం లో ప్రతిఒక్కరూ భాద్యత వహించాలన్నారు. వైసీపీ నాయకురాలు నూరిఫాతిమా మాట్లాడుతూ నగర పరిశు భ్రత ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చుపుతుందని ప్రజలు ముందుగా వారి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ సెల్ఫీలో పెద్దఎత్తున పాల్గొన్న యువత రానున్న కాలంలో స్వచ్ఛ గుంటూరులో భాగస్వాములు కావాలని కోరారు. అధికారులు, పాలకవర్గం, కార్మికులు నగర సుందరీకరణ, అభివృద్ధికి చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మేయర్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజిల, అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, నగరపాలక సంస్థఅధికారులు, సచివాలయ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమెరికాలోని ఐక్యరాజ్య సమితి సదస్సులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలో ఐక్యరాజ్య సమితి నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆ సమితి ఆహ్వానం మేరకు దేశవ్యాప్తంగా పలువురు విద్యార్దులు అక్కడికి వెళ్ళారు. వారిలో మన రాష్ట్రానికి చెందిన 10మందితో కూడిన ఏపీకి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులున్నారు. సీఎం జగన్ ప్రత్యేక చొరవతో విద్యార్దులు ఈ బృందాన్ని అమెరికా అధికారులు వరల్డ్‌బ్యాంక్, యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట, కొలంబియా విశ్వవిద్యాలయం, వాషింగ్టన్ డీసీలో వైట్‌హౌస్‌ను సందర్శించాల్సి ందిగా ఆహ్వానించారు. ఏపీ సమాచార, పౌరసంబంధాలశాఖ విడుదల చేసిన ప్రకటనను అనుసరించి ఇప్పటికి వరకు తమ గ్రామాలకు పరిమితమైన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఈ చిన్నారులు న్యూయార్క్ నగరంలోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే చారిత్రాత్మక, కార్యాచరణ పథం ఎస్‌డిజి(సస్టెయినబుల్ డెవలప్‌మెంట్‌గోల్) సదస్సులో భాగమయ్యే సువర్ణావకాశాని న మొట్టమొదటి సారిగా అందుకున్నారు. ఈ సమ్మిట్‌లో ఏపీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులు ఎస్‌డిజి గురించి అభిప్రాయ వ్యక్తికరణతో పాటు తమ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మనబడి, నాడు, నేడు జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక. జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన వంటి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతున్న విదా ్యసంస్కరణలను కుడా ఈ సదస్సులో ప్రదర్శిస్తారు. సీఎం జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాసంస్కరణల అమల్లో భాగంగా ప్రభుత్వపాఠవాలలు విద్యార్దులకు అందిస్తున్న ద్విభాషా పాఠ్యపుస్తకాలు, టాబ్లెట్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఆంగ్ల విద్య, పాఠ్యాంశ సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యారంగాన్ని ఎలా మార్చేసిందో పిల్లలు వివరిస్తారు. ఈ మొత్తం ప్రాజెక్టుల్లో అత్యంత అద్భుతమైన భాగం ఏమిటంటే, ఈ పిల్లలు నిరాడంబరమైన కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వాళ్ళు, వారి తల్లిదం డ్రులు రోజువారి కూలీలు, మరి కొందరు ఆటో డ్రైవర్లుగా, మెకానిక్‌లుగా, సెక్యూరిటీగార్డులుగా, లారీ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. పేదరికం ఎవ్వరికి నాణ్యమైన విద్యను దూరం చేయకూడదని విశ్వసించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దూరదృష్టి వల్లే ఈ పేద కుటుంబాలకు చెందిన విద్యార్దులు అమెరికాలో జరుగుతున్న అత్యున్నత సదస్సులో పాల్గొంటున్నారు.



ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ ప్రభుత్వపాఠశాలల విద్యార్థులు

## ఏడుపు ఆపడం లేదని కన్నకూతురును కడతేర్చిన తండ్రి!

### పోలీసుల అదుపులో నిందితుడు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఏడుపు ఆపడం లేదని తాగిన మత్తులో విచక్షణ కోల్పోయిన కన్నతండ్రి తన కూతురు రెండేళ్ల చిన్నారిని హత్య చేసిన ఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఈ నెల 14న జరిగింది. వివరాలను సంగారెడ్డి డిఎస్‌పి రమేష్‌కుమార్ ఆదివారం పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం.. నర్సాపూర్ మండలం ఎర్రకుంట తండాకు చెందిన మదావత్ సురేష్ (25) భార్య వనిత, రెండేళ్ల కూతురు నందినితో కలిసి బతుకు దెరువు కోసం సంగారెడ్డికి చేరుకున్నాడన్నారు. మద్యానికి బానిసైన సురేష్ పని చేయకుండా జులాయిగా తిరుగుతుండగా భార్య వనిత మిర్చిబండి వద్ద పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటోందన్నారు. ఈ నెల 14న భార్య వద్ద 100 రూపాయలు తీసుకుని మద్యం కొనుగోలు చేసుకుని తన రెండేళ్ల కూతురు నందిని తీసుకుని ఇంటికి చేరుకున్నాడు. తర్వాత మద్యం సేవించాడన్నారు. అయితే రాత్రి కూతురు ఏడుస్తుం డటంతో తాగిన మత్తులో ఉన్న తండ్రి కూతురుపై దాడిచేసి హత్య చేశాడన్నారు. రాత్రికి ఇంటికి వచ్చిన వనిత విషయాన్ని గుర్తించి పాపను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. భార్య వనిత ఫిర్యాదు మేరకు ఈ నెల 16న నిందితుడు సురేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా పాపను చంపేసినట్లు అంగీకరించాడన్నారు. ఆదివారం నిందితుడిని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి వివరించారు.

## హైదరాబాద్ స్టేట్ విలీనమైనా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనా

# కాంగ్రెస్ వల్లే సాధ్యం

### తెలంగాణ విలీన దినోత్సవంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** హైదరాబాద్ స్టేట్ విలీనమైనా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనా కాంగ్రెస్ వల్లే సాధ్యమైందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం స్టేట్ ప్రజల ఆకాంక్ష మేరకు జవహర్‌లాల్ నెహ్రూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఈ సంస్థానంను విలీనం కోసం ఆపరేషన్ పోలో జరిపారని చరిత్రను గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కారణంగానే నైజాం స్టేట్ ఇండియాలో విలీనమైందని 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కూడా కాంగ్రెస్ వల్లే జరిగిందని అన్నారు. తెలంగాణ కోసం త్యాగం చేసిన వారికి ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన చెందారు. అమరవీరుల త్యాగం కాంగ్రెస్ సాహసంతో తెలంగాణ వస్తే అది కెసిఆర్ కుటుంబం చేతిలో బంధి అయిందని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా వున్న కాంగ్రెస్ నేడు ఆరు లక్షల కోట్లకు అప్పు అయిందని ఆవేదన చెందారు. అవినీతి పెరిగిందని అప్పుల కుప్పగా రాష్ట్రం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా చేస్తామని చెప్పి కెసిఆర్ఎవరికి బయపడి చేయడం లేదో ప్రజలు గుర్తించాలని అన్నారు. కెసిఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలు అయింది తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను పునర్జీవం చేసుకోవాల్సి న అవసరం ఉంది. కొద్దిరోజుల్లోనే తెలంగాణలో ఎన్నికలు రాబోతున్నాయి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి సోనియమ్మకు బహుమానంగా ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటి నుంచి అవిశ్రాంతంగా పోరాడాలి ఎన్నికల విజయం సాధించే వరకు మన పోరాటం ఆగకూడదు అమరవీరుల ఆశయాలు సాధించి తీరుతాం అని మహేష్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, రాజయ్య, కోదండరెడ్డి, నిరంజన్, కుమార్ రావు, కల్వసుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణేశ ప్రతిష్ఠాపన..

# నేటి నుంచి 10 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** నగరంలో పురాతనమైనది, పెద్దదిగా పిలువ బడుతున్న ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ ప్రతిష్టపన, పూజాధికాలు సోమవారం ఉదయం లాంఛనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఈ విగ్రహం నిమజ్జనం అయ్యే వరకు అంటే ఈ నెల 28వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి రాత్రి పూజాధికాలు పూర్తయ్యే వరకు పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు.

**ఆంక్షల వివరాలు ఇలా..**

1. ఖైరతాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను నిరాంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు.
2. టెలిఫోన్ భవన్ నుంచి రాజ్‌ధూత్ మార్గం గుండా ఖైరతాబాద్ గణేష్ విగ్రహం వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
3. మింట్ కాంపౌండ్ నుంచి ఐ మాక్స్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
4. నెక్లెస్ రోటరి నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
5. ఖైరతాబాద్ పోస్టాఫీస్ నుంచి ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ఓల్డ్ సైఫాబాద్ పోలీసు స్టేషన్ వైపు మళ్లిస్తారు.

కాగా ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం పూజాధికాలు జరిగే వీలుం డడంతో భక్తుల సందడి నేపథ్యంలో ఖైరతాబాద్ జం క్షన్, షాదాన్ కాలేజి, నిరంకారి చౌరస్తా, ఓల్డ్ సైఫాబాద్ పిఎస్, మింట్ కాంపౌండ్, నెక్లెస్ రోటరీ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు వుండే వీలుందని పోలీసులు హెచ్చరి ంచారు.
మరోవైపు ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద పూజాధికాల కోసం వచ్చే సందర్శకుల వాహనాల కోసం ఐ మాక్స్ థియేటర్, ఎన్టీఆర్ గార్డెన్ ప్రాంతాలలో పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సొంత వాహనాలలో ఖైరతాబాద్ బడా గణేష్‌ను సందర్శించేందుకు వచ్చేవారు నెక్లెస్ రోటరీ మార్గం నుంచి రావాలని పోలీసులు కోరారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు చెబుతున్నారు.



## గోవిందుని దర్శనానికి 'కోవింద్'

### తిరుమలలో మాజీ రాష్ట్రపతికి స్వాగతం

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** భారత మాజీరాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. ఆదివారం సాయంత్రం కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. పద్మావతి విశ్రాంతి భవనంలో ఆయనకు గదిని కేటాయించారు. రాత్రికి ఇక్కడే బసచేసి సోమవారం ఉదయం స్వామివారి సేవలో పాల్గొననున్నారు. దర్శనం చేసుకుని తిరుగుప్రయాణం కానున్నారు. ఇటీవల కేంద్రప్రభుత్వం 'వన్ ఇండియా, ఒకేసారి ఎన్నికలు' పేరుతో ఏర్పాటైన కమిటీలో కోవింద్ కూడా ఉండటం, దేవదేవుని దర్శనానికి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, విజయవంతం చేస్తాం

### రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధరెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామికి మొదలవుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, విజయవం తంగా నిర్వహించేలా పోలీసుశాఖ అన్నిచర్యలు తీసుకుందని, భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా చూస్తామని రాష్ట్ర డిజిపి కె. రాజేంద్రనాధరెడ్డి తెలిపారు. తొమ్మిదిరోజులపాటు 4వేలమందితో బందోబస్తు విధులు నిర్వహించేలా చూస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వీక్షణకు భక్తులకు అసౌకర్యం లేకుండా ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు సాఫీగా ఉండేలా ఏర్పాట్లు జరిగిందన్నారు. భక్తులు టిటిడి, పోలీసుశాఖతో సహకరిం చాలని, చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా జియోట్యాగింగ్ చేసేలా ఆదేశాలి చ్చామన్నారు. సిసి కెమెరాల నిఘాలో పోలీసులు పనిచేస్తారని, మాఢవీధుల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశాలివ్వడంజరిగిందన్నారు. తిరుమల పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి డిజిపి రాజేంద్రనాథరెడ్డి విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సన్నిధిలోనికి చేరుకుని స్వామివా రిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. డ్రైవ్లవర్స్‌లో రూపొందించిన స్వామివారి చిత్రపటం బహూకరించారు.



## దుర్మార్గపు ప్రభుత్వం నుండి రాష్ట్రాన్ని కాపాడమని వేడుకున్నా

### సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేశ్‌నాయుడు

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నడుస్తున్న దుర్మార్గపు ప్రభుత్వం నుండి రాష్ట్రప్రజలను కాపాడాలని, టిడిపి అధినేత, ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడుపై అక్రమంగా పెట్టిన కేసులు కొట్టివేయాలని దేవదేవుడు వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు అఃలభారత సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేశ్‌నాయుడు తెలిపారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం లోనే మంచి జరుగుతుందని, అభివృద్ధి అంటే ఆయనే అని అన్నారు. కుట్రతో, కక్షపూరితంగా చంద్రబాబును జైల్లో పెట్టిన వైసిపి నాయకులు వారి పునాదులు కదిలేరోజు దగ్గరలోనే ఉందన్నారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై స్వామివారికి విన్నవించుకుని ,మంచి చేయమని వేడుకునేందుకు కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నానన్నారు.

## చంద్రబాబు ఆయురారోగ్యాల కోసం తిరుపతిలో మృత్యుంజయ హోమం




**తిరుపతి,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుపై సిఎం జగన్మోహన్‌రెడ్డి ,వైసిపి ప్రభుత్వం కక్షతో అక్రమంగా కేసు నమోదు చేసి జైలుకు పంపిందని, చంద్రబాబు ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని దేవుని ప్రార్థిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు మృత్యుంజయ హోమం నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి, రిమాండ్‌లో పెట్టినప్పటి నుండి నిరసనగా టిడిపిశ్రేణులు చేపట్టిన రిలేనిరాహారదీక్షలో భాగంగా ఆదివారం ఉదయం తిరు పతిలోని పాతమున్సిపల్ కార్యాలయం వద్ద మృత్యుంజయ హోమం చేశారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని, అవినీతి వైసిపి పాలనకు వచ్చే ఎన్ని కల్లో ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. టిడిపి రాష్ట్ర, జిల్లాపార్టీనాయకులు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.పుష్పావతి యాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, దంపూరి భాస్కర్, పులిగోరుమురళి, ఊకా విజయకుమార్, వట్టికుంట చిన్నబాబు, మహేష్‌యాదవ్, కుమారమ్మ, ఆర్‌పి శ్రీనివాసులు పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు ఈ హోమం జరిపించి, వేంకటేశ్వరస్వామి దీవెనలతో, కరుణాకటాక్షాలతో త్వరగా విముక్తికావాలనికోరారు. ఈహోమంలో జనసేన పార్టీ నాయకులు కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సుభాషిణి పాల్గొని సంఘీభావం తెలిపారు.

# శ్రీలంకపై భారత్ ఘన విజయం

**ఆసియాకప్ విజేతగా టీమిండియా**

**ఆరువికెట్లు తీసి మహ్మద్ సిరాజ్ దూకుడు**



**కొలంబో:** ఆసియాకప్ ట్రోఫీని భారత్ అత్యంత సులువుగాచేజిక్కించుకుంది. పది వికెట్ల తేడాతో 51 పరుగుల లక్ష్యాన్ని కేవలం 6.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సొంతంచేసకుంది.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆనిర్ణయం ఎంత తప్పో మ్యాచ్‌ప్రారంభం అయిన కొద్దిసేపటికే టీమ్‌కనఉ అర్థం అయింది. భారత బౌలర్లను ఎదుర్కొనడంలో శ్రీలంక బ్యాటర్లు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పరుగులుచేయడం సంగతి పక్కనపెడితే వికెట్లు కాపాడుకోడానికే తాపత్రయపడ్డారు. తొలి ఓవర్‌లో బుమ్రా, కుశాల్‌పెరీరాను పెవిలియన్‌చేర్చాడు. కుశాల్ పెరీరా, సదీరా సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ, దసున్‌శనక, పతిరన పరుగులేమీ లేకుండానే ఔట్ అయ్యారు. మిగిలిన వారిలో పాథుమ్ నిస్సంక రెండు, ధనంజయ డిసిల్వా నాలుగు, దునిత్ వెల్లలాగే ఎనిమిది పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. చివరిలో దుషాన్ హేమంత 13 పరుగులుతో కొంత స్కోరును మెరుగు పరిచాడు. ఇక అప్పటినుంచి హైదరాబాద్‌ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజహ మియా హవా ప్రారంభం అయింది. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసాడు. బంతి పడటమే ఆలశ్యం వికెట్ వస్తుందా అనేంతగా సిరాజ్ బౌలింగ్‌కొనసాగింది. దీనితో మియా బౌలింగ్‌కు శ్రీలంక బ్యాటర్లు వణికిపోయారు. 12 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఏమాత్రం కోలుకోలేకపోయింది. హార్థిక్ పాండ్యా కూడా మూడు వికెట్లు తీయడంలో 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు శుభ్‌మన్‌గిల్ 19 బంతుల్లో ఆరుఫోర్లతో 26 పరుగులుచేస్తే ఇషాన్‌కిషన్ 18 బంతుల్లో మూడు ఫోర్లతో 18 పరుగులుచేసి వికెట్ కోల్పోకుండా భారత్‌కు విజయం తెచ్చారు. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో భారత్‌కు రెండో టైటిల్. 2018 లోనూ హిట్‌మాన్ కెప్టెన్సీలో టీమిండియా బంగ్లాదేశ్‌పై ఆసియాకప్ సాధించింది. భారత్ నుంచి అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదుచేసిననాలుగో బౌలర్ సిరాజ్. ఆతడికంటే ముందు స్టువర్ట్‌బిన్నీ 6/4, అనిల్‌కుంబ్లే 6/12, బుమ్రా 6/19 ఉన్నారు. వన్డే ఫైనల్‌మ్యాచ్‌లో అత్యంత తక్కువస్కోరు నమోదుచేసిన జట్టుగా శ్రీలంక చెత్తరికార్డుసాధించింది. గతంలో షార్జావేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లోనే భారత్ 54 పరుగులకే ఆలౌఇట్‌కాగా ఇపుడా రికార్డును శ్రీలంక తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో శ్రీలంకకు ఇది రెండో అత్యల్ప స్కోరు. ఇపుడు భారత్‌పై 59 పరుగులకు ఆలౌట్ అయిన లంక 2012లో దక్షిణాఫ్రికాపై 43 పరుగులకే కుప్పకూలింది. ఇక భారత్‌మీద త్రివేండ్రంలో జరిగిన మ్యాచ్‌లో 73 పరుగులేచేసింది. ఇక వన్డే కెరీర్‌లోనే మంచి రికార్డుసాధించిన సిరాజ్ ఆసియా కప్‌లో కూడా రెండో బెస్ట్‌ప్రదర్శన ఇచ్చాడు. శ్రీలంక మాజీ బౌలర్ అజంత మెండిస్ 13 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే తర్వాత సిరాజ్ 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసి రెండోస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం పది వికెట్లు భారత్ టీమ్ పేసర్లే కూలగొట్టడం విశేషం.

ఆట



## శ్రీలంకపై చెలరేగిన హైదరాబాదీ పేసర్

### ఆరు వికెట్లు కూల్చి భారత్ విజయంలో కీలకం

**కొలంబో:** ఆసియాకప్ టోర్నీలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ పేసర్ మహ్మద్‌సిరాజ్ సంచలన రికార్డుసాధించాడు. క్రికెట్ లెజెండ్ రికార్డును సమంచేసాడు. ఆసియా భారత్ జట్లమధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లతో శ్రీలంక జట్టు పతనం శాసించాడు. ఆతర్వాత ఓవర్‌లో కూడా మరో రెండు వికెట్లుతీసినసిరాజ్ శ్రీలంక బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరిచేసాడు. ఒకవిధంగా చెప్పాలంటే శ్రీలంక బ్యాటర్లు సిరాజ్ ఫాస్ట్ బౌలింగ్‌కు వణికిపోయారనే చెప్పాలి. ఆ తర్వాత హార్థిక్ పాండ్యా మూడు వికెట్లతెఒ చెలరేగాడు. బుమ్రాకు ఒక వికెట్ లభించింది. ఫలితంగా శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు కుప్పకూలింది. ఈమ్యాచ్‌లో ఏడు ఓవర్లు వేసిన సిరాజ్ 21 పరుగులు ఇచ్చి ఆరువికెట్లు సాధించాడు. ఐదు వికెట్లను సాధించేందుకు కేవలం 16 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. ఈక్రమంలో శ్రీలంక లెజెండ్ చమిందా వాస్ రికార్డును సమంచేసాడు. చమింద వాస్ 2003లో కేవలం 16 బంతుల్లోనేఐదు వికెట్లను సాధించాడు. ఇప్పటివరకూ వన్డేల్లో అత్యంత వేగంగా ఐదు వికెట్లుతీసిన బౌలర్‌గా వాస్ నిలిచాడు. ఇపుడు ఆరికార్డును సిరాజ్‌సమంచేసాడు. తొలి ఓవర్‌లో వికెట్ తీయలేకపోయిన సిరాజ్ రెండో ఓవర్‌లో నాలుగు వికెట్లుతీసాడు. మూడో ఓవర్‌లో మరో వికెట్‌సాధించాడు. ఆ విధంగా పది బంతుల వ్యవధిలోనే ఐదు వికెట్లు సాధించి కొత్తరికార్డు సృష్టించాడు.

# వన్డే వరల్డ్‌కప్ ఫేవరేట్ టీమిండియానే!




**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌టోర్నీలో శ్రీలంకపై భారత్ అలవోకగా విజయం సాధించడంతో ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌కు ఏకైక ఫేవరేట్ జట్టుగా భారత్ మారిపోయింది. ఫ్యాన్స్ అంచనాలు కూడా భారీగానే పెరిగిపోయాయి. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్ ఇలా అన్ని విభాగాల్లోను సూపర్‌స్ట్రాంగ్‌గా మారిన భారత్ జట్టుపై క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు బిసిసిఐ కూడా ఎంతో ధీమాతో ఉంది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19 వరకూ ప్రారంభం అయ్యే ఈ మెగా ఈవెంట్‌లో హేమా హమీలు బరిలో ఉన్నారు. అయితే ఈసారి ఫేవరేట్ మాత్రం టీమిండియాయయే అన్న ధీమా వచ్చేసింది. ఆసియాకప్ టోర్నీ విజయం తర్వాత టీమిండియా వన్డే వరల్డ్‌కప్‌లో ఓన్లీ ఫేవరేట్‌గా మారిపోయింది. ముందెన్నడూ లేనివిధంగా టీమిండియా బౌలింగ్‌లో అత్యంత శక్తివంతంగా కనిపిస్తోంది. బుమ్రా రాకపతో మన పేస్‌దళం బలంగా మారింది. సిరాజ్ బుమ్రాలు ప్రధాన పేసర్లుగా మారారు. హార్థిక్ పాండ్య రూపంలో మరో పేసర్ జట్టుకు ఉండనే ఉన్నాడు. ఇక షమీ, శార్దూల్‌ఠాకూర్‌లు ఛాన్స్‌ఇస్తే చెలరేగిపోతారు. మొన్నటివరకూ పాకిస్థాన్, ఇందగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా బౌలింగ్ బలంగా ఉద్దనుకుంటే ఆసియాకప్‌తో మన పేసర్లప్రదర్శనతో ఇపుడు వీరికి టీమిండియా గట్టిపోటీ ఇస్తుందనిపిస్తోంది. ఈజట్లకంటే మనటీమ్ మరింత ముందంజలో ఉన్నట్లు పేస్ దళం తీరు కనిపించింది. స్పిన్ పరంగాచూస్తే కుల్దీప్ యాదవ్, జడేజా, అక్షర్‌పటేల్‌లరూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. అయితే ఈవిభాగంలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి కూడా మంచి స్పిన్నర్లు ఉన్నారు. ఇక బ్యాటింగ్‌పరంగా టీమిండియాకు తిరుగులేదు. టాప్ మూడు అయిన రోహిత్, గిల్, కోహ్లీలు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. బలహీనం అనుకనఉన్న మిడిలార్డర్‌కూడా ఇపుడు బలంగా మారింది. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌ల రాకతో మిడిలార్డర్ బలం అయింది. హార్థిక్ పాండ్యా ఎలాగూ ఉన్నాడు. లోయర్ ఆర్డర్ ఇంకాస్త మెరుగ్గా ఆడాలి. జడేజా బ్యాట్‌తోకూడా ఫామ్‌లోకి వస్తే టీమిండియాకు తిరుగే ఉండదు. ప్రపంచకప్‌లో ఆడే జట్లపరంగాచూస్తే భారత్‌తోపాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు సెమీస్‌రేసులో కనిపిస్తున్నాయి. అయితే ఆస్ట్రేలియాను గాయాల సమస్య వేధిస్తోంది. ఇంగ్లండ్ స్పిన్ ఎలా ఉంటుందన్నదానిపైనే ప్రపంచ కప్‌లో ఆజట్టు ఆశలుంటాయి. న్యూజిలాండ్‌ను కూడా తక్కువ అంచనావేయడానికి వీల్లేదు. ఐసిసిట్రోఫీల్లో సింహాల్లా చెలరేగిపోయారు. పాకిస్తాన్ ఫేవరేట్‌గా కనిపించినా ఆసియాకప్ తర్వాత సెమీస్ చేరే అవకాశం ఉందా అనిపిస్తుంది. దక్షిణాఫ్రికాపరంగాచూస్తే అంచనాలు పెద్దగా లేవు. ఇకశ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్‌లు ఒకటో రెండో సంచలనాలుచేసేలా ఉన్నా సెమీస్ ఛాన్స్ తక్కువే.

# ఎల్ఐసి నుంచి 'న్యూ జీవన్ శాంతి'



**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త కొత్త పాలసీలను తీసుకొస్తూ ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది. పదవీ విరమణ తర్వాత కూడా ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ఈ మధ్య కొత్తగా 'ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి' అనే పాలసీని తీసుకొచ్చింది. ఇది పెన్షన్ అందించే స్కీమ్. దీనిలో చేరిన వారు ప్రతి నెలా పెన్షన్ పొందవచ్చు. ఒక్కసారి పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టి పెన్షన్ రూపంలో తిరిగి ఆ డబ్బులు తీసు కోవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేయిడ్ ప్లాన్. పాలసీ కొనుగోలు చేసే సమయంలోనే మీకు ఎంత పెన్షన్ లభిస్తుందో తెలిసిపోతుంది. పాలసీ తీసుకునే అమౌంట్‌ను బట్టి పెన్షన్ డిసైడ్ అవుతుంది. ఈపాలసీలో రెండు యాన్యుటీ ఆప్షన్లు ఉంటాయి. అవి డిఫర్డ్ యాన్యుటీ ఫర్ సింగ్ లైఫ్, డిఫర్డ్ యాన్యుటీ ఫర్ జాయింట్ లైఫ్. వీటిలో ఏదో ఒకదాన్ని సెలెక్ట్ చేసుకోవాలి. ఒక్క సారి ఆప్షన్ ఎంచు కుంటే తర్వాత దీన్ని మార్చుకోవ డం కుదరదు. పాలసీ కొనుగోలు చేసిన వెంటనే పెన్షన్ రావాలనుకుంటే ఇమ్మీడియేట్ యాన్యుటీ ప్లాన్ తీసుకోవాలి. ఒకవేళ కొంతకాలం తర్వాత పెన్షన్ రావాల నుకుంటే డిలేయిడ్ యాన్యుటీ ప్లాన్ ఎంచుకోవ చ్చు. 30యేళ్లకు పైన వయసు కలిగిన వారు ఈ ప్లాన్ కొను గోలు చేయవచ్చు. గరి ష్టంగా 79యేళ్ల వయసు కలిగిన వారు కూడా చేర వచ్చు. పాలసీ కనీస కొనుగోలు ధర రూ.1.5లక్షలు. గరిష్ట పరిమితిలేదు. పెన్షన్ చెల్లింపును 12యేళ్ల వయసు వాయిదా వేసుకోవచ్చు. ఆ తర్వాత పెన్షన్ చెల్లిస్తారు. ఉదాహరణకు మీ వయసు 30 యేళ్ల అను కుంటే రూ.10 లక్షల మొత్తానికి జీవన్ శాంతి పాలపసీ కొనుగోలు చేస్తే 5 సంవత్సరాల తర్వా త పెన్షన్ రావాలనుకుంటే మీకు 35యేళ్లు వచ్చి న తర్వాత ప్రతి యేడాది రూ.86 వేలకుపైగా పెన్షన్ పొందవచ్చు. అదే 12యేళ్ల తర్వాత పెన్షన్ కావాలనుకుంటే మీకు 42యేళ్లు వచ్చాక ప్రతి యేటా రూ.1.32 లక్షలకుపైగా పెన్షన్ లభిస్తుంది. అదే 45యేళ్లు ఉన్నప్పుడు 10లక్షల రూపాయలతో ప్లాన్ కొనుగోలు చేసిన 12 యేళ్ల తర్వాత పెన్షన్ రావాలనుకుంటే అప్పు డు మీకు 1.42 లక్షల రూపాయలకు పైగా వస్తాయి.




# టెస్లాకు భారత్ ఆటో స్పేర్స్

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** చాలా కాలంగా అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజ తయారీదారు ఇండియా లోకి అడుగు పెట్టాలని చూస్తోం ది. అయితే 100 శాతం దిగుమతి సుంకం పెద్ద అవరోధంగా ఉందని మస్క్ వెల్లడించారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ టెస్లా ఈ యేడాది భారతీయ ఆటో విడిభాగాల తయారీ కంపెనీల నుంచి 1.7-1.9 బిలియన్ డాలర్ల విలువైన భాగాలను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోం దని వాణిజ్య, ఆహార సరఫరా శాఖ మంత్రి పీయూష్‌గోయల్ తెలిపారు. గత యేడాది టెస్లా ఇండియా నుం చి సుమారు ఒక బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను దిగు మతి చేసుకుంది. ఆటోమోటివ్ కాంపోనెంట్




మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఏసిఎంఎ) వార్షిక సమావేశంలో పీయూష్ గోయల్ ప్రసంగిస్తూ టెస్లా దిగుమతులు గతయేడాది తో పోలిస్తే రెట్టింపు కానున్నాయని వెల్లడిం చారు. ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్తు అని నమ్ముతున్నానని పీయూష్ గోయల్ అన్నా రు. దేశ జిడిపిలో స్థానిక ఆటో విడిభాగాల పరిశ్రమ 2.3శాతం వాటాను కలిగి ఉందని వెల్లడించారు. 2025 నాటికి ఆటో కాంపో నెంట్స్‌లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. టెస్లా దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకుం టోంది. కానీ ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహ నాల దిగుమతులపై 100శాతం పన్నును భార త ప్రభుత్వంవిధిస్తోంది. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టే ముందు దీనిని తగ్గించాలని డిమాం డ్ చేస్తోంది. అయితే ఎలక్ట్రిక్ వాహనా లపై దిగు మతి సుంకాన్ని తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే ఇటీవల జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్య టన సందర్భంగా టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ కలిశారు. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని సమావేశం అనంతరం ఎలాన్ మస్క్ ఇచ్చిన ప్రకటనలో తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14